PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ◆

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 138 | విజయవాడ, గురువారం 21 డిసెంబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Thursday 21 December 2023 | Rs

మోడీ నిరంకుశత్వం, ఎంపిల సస్పెన్షన్‌పై

22న రాష్ట్రవ్యాప్త నిరసనలు

- సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, లిబరేషన్, విసికె, ఆమ్ ఆద్మీ పార్టీల పిలుపు

2

పతంజలిశాస్త్రికి సాహిత్య అకాడమీ పురస్కారం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రముఖ రచయిత తల్లావజ్ఝల పతంజలిశాస్త్రికి ప్రతిష్టాత్మకమైన సాహిత్య అకాడమీ పురస్కారం దక్కింది. తెలుగులో ఆయన రాసిన 'రామేశ్వరం కాకులు మరికొన్ని కథలు' (షార్ట్ స్టోరీస్) గానూ ఈ పురస్కారం లభించింది. 2023 సంవత్సరానికి గాను బుధవారం సాహిత్య అకాడమీ అవార్డులను ప్రకటించింది. మొత్తం 24 భాషల్లో అవార్డులు ప్రకటించగా... ఇందులో 9 కవిత్వం, 6 నవలలు, 5 షార్ట్ స్టోరీస్, 3 వ్యాసాలు, ఒక సాహిత్య అధ్యాయనానికి పురస్కారాలు ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 12 ఢిల్లీలోని కోపర్నికస్ మార్గ్‌లోని కమాని ఆడిటోరియంలో ఈ పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. విజేతలకు రూ.లక్ష నగదు, తామ్ర పత్రం అందించనున్నారు.

'క్రిమినల్' బిల్లులకు

లోక్‌సభ ఆమోదం

- మరో ఇద్దరు ఎంపిల సస్పెన్షన్
- ప్రతిపక్షాల ఆగ్రహం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

బ్రిటిష్ హయాం నుంచి అమల్లో ఉన్న భారత శిక్షాస్మృతి (ఐపిసి), నేర శిక్షాస్మృతి (సిఆర్‌పిసి), సాక్ష్యాధారాల చట్టం (ఎవిడెన్స్ యాక్ట్) స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చేందుకు ఉద్దేశించిన మూడు బిల్లులకు లోక్‌సభ గురువారం ఆమోదం తెలిపింది. ప్రతిపక్షాలకు చెందిన సభ్యులను రికార్డు స్థాయిలో సస్పెండ్ చేసి, బిజెపి దానికి జీహూజూరు అనే పార్టీల సభ్యులు మాత్రమే సభలో ఉన్న నేపథ్యంలో అత్యంత కీలకమైన ఈ బిల్లులపై తూతూమంత్రంగా చర్చ జరిపారు. అనంతరం మూజువాణీ ఓటుతో ఆమోదించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చర్చకు సమాధానం ఇచ్చారు. ఈ మూడు చట్టాల స్థానంలో భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బిఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యధార (బిఎస్) చట్టాలు తీసుకొచ్చేందుకు అదే పేర్లతో మూడు కొత్త బిల్లులను ఆమోదించారు. ఈ ఏడాది ఆగస్టులో జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వీటిని కేంద్రం వెనక్కు తీసుకుంది. ఆ తరువాత వీటిలో మార్పులు చేసి.. 'భారతీయ న్యాయ (రెండో) సంహిత', 'భారతీయ నాగరిక్ సురక్షా (రెండో) సంహిత', 'భారతీయ సాక్ష్య (రెండో)' బిల్లులను మళ్లీ ప్రవేశపెట్టారు. ఈ మూడు బిల్లులను లోక్‌సభ ఆమోదించడంతో వాటిని రాజ్యసభకు పంపనున్నారు.

టెలి కమ్యూనికేషన్ బిల్లు ఆమోదం

లోక్‌సభలో టెలి కమ్యూనికేషన్ బిల్లు ఆమోదం పొందింది. ఆన్‌లైన్ కమ్యూనికేషన్ సేవలను బిల్లు పరిధిలోకి చేర్చారా లేదా అని కనీసం ముగ్గురు ఎంపిలు అడిగినప్పటికీ సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేయలేదు. బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించారు. అలాగే రాజ్యసభలో సిజిఎస్‌టి రెండో సవరణ బిల్లు ఆమోదం పొందింది.

మరో ఇద్దరు సస్పెన్షన్

పార్లమెంట్‌లో భద్రత వైఫల్య ఘటనపై చర్చించాలని, కేంద్ర హోంమంత్రి సమాధానం చెప్పాలని డిమాండ్ వేస్తూ ఆందోళన చేసిన మరో ఇద్దరు ఎంపిలను సస్పెండ్ చేశారు. బుధవారం సిపిఎం ఎంపి ఎఎం ఆరీఫ్, కేరళ కాంగ్రెస్ ఎంపి థామస్ చజికదన్‌లను స్పీకర్ ఓం బిర్లా సస్పెండ్ చేశారు. తాజా సస్పెన్షన్ తో ఈ సెషన్‌లో సస్పెండ్ అయిన వారి సంఖ్య 143కి చేరింది.

సభ్యుల సస్పెన్షన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మూజువాణీ ఓటుతో లోక్‌సభ ఆమోదించింది. అనంతరం స్పీకర్ ఓం బిర్లా తన నిర్ణయాన్ని ప్రకటించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే సస్పెండ్ ఎలా చేస్తారంటూ ప్రతిపక్ష సభ్యులు నిరసనలు తెలుపుతున్నారు. సస్పెండ్‌ను నిరసిస్తూ ఎంపిలు ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేబూని నినాదాలు హోరెత్తించారు.

మరింత చర్చ అవసరం : బిజెపి మహిళా ఎంపిలు

మహిళలు, చిన్న పిల్లలపై నేరాలకు సంబంధించిన వివిధ అంశాలపై స్పష్టత కోసం క్రిమినల్ బిల్లులపై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని బిజెపి మహిళా ఎంపిలు కోరారు. దీనిపై మాట్లాడేందుకు తమకు ఇంకాస్త సమయం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. 'ఉదయం నుంచి ఇక్కడే కూర్చున్నాం, చర్చ చివరిలో మాకు మాట్లాడానికి అవకాశం ఇచ్చారు' అని రాజస్థాన్‌లోని దౌసా నియోజవర్గం బిజెపి ఎంపి జస్కర్ మీనా అన్నారు. 'సత్యపాల్ సింగ్, రవి శంకర్ ప్రసాద్ మాదిరిగా మేం విపులంగా మాట్లాడలేమా..' అని ప్రశ్నించారు. తమకు తగినంత సమయం ఇవ్వాలని ఆమె కోరారు. 'మహిళా సభ్యులకు 15వ నంబర్‌లో అవకాశం ఇచ్చారు. రెండు లేదా మూడు నంబర్‌లో మాకు అవకాశం ఇవ్వాలి' అని కోరారు. బిజెపి ఎంపీలు సంగీత కుమారి సింగ్ దేవ్, సునీతా దుగ్గల్ కూడా మూడు బిల్లులపై మాట్లాడానికి తమకు మరింత సమయం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

వైసిపి విముక్త రాష్ట్రమే లక్ష్యం

యువగళం సభలో టిడిపి, జనసేన అధినేతలు

- పొత్తు చారిత్రక అవసరం : చంద్రబాబు
- అంగీకరించాలని అమిత్‌షాను కోరా : పవన్ కల్యాణ్
- యుద్ధం మొదలైంది : లోకేష్
- అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
- భారీగా తరలివచ్చిన రెండు పార్టీల శ్రేణులు

ప్రజాశక్తి-యంత్రాంగం

వైసిపి విముక్త రాష్ట్రమే తమ లక్ష్యమని తెలుగుదేశం, జనసేన పార్టీల అధినేతలు చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్ ప్రకటించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్ నిర్వహించిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా బుధవారం విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లి వద్ద జరిగిన యువగళం-నవశకం బహిరంగ సభ నుండి వారు ఎన్నికల శంఖారావం పూరించారు. పొత్తుపై రాష్ట్ర ప్రజలకు స్పష్టతనిచ్చారు. టిడిపి, జనసేన పొత్తును చారిత్రక అవసరంగా చంద్రబాబునాయుడు అభివర్ణించగా, రాష్ట్ర భవిష్యత్ కోసమే పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. 'బిజెపితో అలయెన్స్‌లో ఉండికూడా టిడిపితో కలిసి పోటీ చేయడానికి ముందుకొచ్చా. రాష్ట్ర పరిస్థితిని బిజెపి నాయకులకు వివరించా. పొత్తు లేకపోతే రాష్ట్రం అంధకారంలో పడుతుందని చెప్పా. పొత్తుకు అంగీకరించాలని అమిత్‌షాను కోరా' అని ఆయన చెప్పారు. పెద్ద సంఖ్యలో టిడిపి - జనసేన కార్యకర్తలు ఈ సభకు తరలివచ్చారు. వీరినుద్దేశించి మాట్లాడిన చంద్రబాబు పాదయాత్రలపై దండయాత్రలు చేసిన సంఘటనలు గతంలో ఎన్నడూ లేవని అన్నారు. లోకేష్ నిర్వహించిన పాదయాత్రకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులను పెట్టిందని, తప్పుడు కేసులు పెట్టిందని, కార్యకర్తలను జైళ్లకు పంపిందని చెప్పారు. ప్రజల్లో ఉండే బాధలు, ఆక్రోశం, ఆగ్రహం ప్రజాగళం పాదయాత్రలో వ్యక్తమయ్యాయని అన్నారు. వైసిపి నేతల కబ్జాల్లో ఉత్తరాంధ్ర

మిగతా 2లో

సాత్విక్ జోడీకి ఖేల్‌రత్న..

- హుసాముద్దీన్‌కు అర్జున

న్యూఢిల్లీ : 2023 ఏడాదికి గాను కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ జాతీయ క్రీడా అవార్డులు ప్రకటించింది. భారత బ్యాడ్మింటన్ స్టార్ జోడి సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టికి రెండో అత్యున్నత క్రీడా పురస్కారం మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్నను అందుకోనున్నారు. టీమిండియా పేసర్ మహ్మద్ షమి, హైదరాబాద్ స్టార్ బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్‌తోపాటు 26మంది అర్జున అవార్డుకు ఎంపికయ్యారు. ద్రోణాచార్య అవార్డు రెగ్యులర్ కేటగిరీలో ఐదుగురు ఎంపికయ్యారు. ఈ అవార్డులను 09 జనవరి 2024న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా రాష్ట్రపతి భవన్‌లో అందుకోనున్నారు.

జాతీయ క్రీడా అవార్డుల వివరాలు 8

అర్హతే ప్రామాణికం

- జగనన్న విదేశీ విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకంలో సిఎం
- రూ.42.60 కోట్లు విడుదల



జగనన్న విదేశీ విద్యాదీవెన నమూనా చెక్కును విడుదల చేస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకాలలో అర్హతనే ప్రామాణికంగా తీసుకున్నామని, సిఫార్సులు, రాజకీయ జోక్యం, అవినీతి, లంచాలు లేవని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న విదేశీ విద్యాదీవెన, సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహక మొత్తాలను బటన్ నొక్కడం ద్వారా అర్హులైన విద్యార్థుల బ్యాంకు ఖాతాలకు జమచేశారు. విదేశాల్లో చదువుతున్న 390 మంది విద్యార్థులకు రూ.41.50 కోట్లను, సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీలో ఉత్తీర్ణత సాధించిన 95 మందిలో మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 11 మందికి ప్రోత్సాహంగా మొత్తం రూ.42.60 కోట్లను జమచేశారు. అనంతరం సిఎం మాట్లాడుతూ 21 ఫ్యాకల్టీలలో టాప్ 50 కళాశాలల్లో ఎవరికి సీటు వచ్చినా రూ.1.25 కోట్ల వరకూ గరిష్టంగా పరిమితిపెట్టినట్టు చెప్పారు. పోటీ ప్రపంచంలో ఎదగాలనే ఇవన్నీ చేస్తున్నామని తెలిపారు. మంచి యూనివర్శిటీల్లో సీటు వచ్చిన విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేయకుండా చదివిస్తున్నామని పేర్కొన్నారు. జగనన్న తోడు ఉంటాడనే భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 51 మందికి కొత్తగా అడ్మిషన్లు వచ్చాయని, వారి ఫీజుల కోసం రూ.9.50 కోట్లు ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకూ 408 మంది చదువుతున్నారని, ఈ సీజన్లో ఫీజులు చెల్లించాల్సిన 390 మందిని కలుపుకుని మొత్తం రూ.107 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అన్ని రకాలుగా తోడు ఉంటుందనే నమ్మకం, భరోసా కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుండి లబ్దిపొందిన వారు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిగా నిలిచేలా చేస్తున్నామని చెప్పారు. అట్టడుగు వర్గాలు బాగుపడాలని మనసారా కోరుకుంటున్నానన్నారు. ఈ పథకం కింద లబ్ధిపొందుతున్న మొత్తం విద్యార్థుల్లో ఆర్థికంగా వెనుకబడినవారు 45 శాతం ఉంటే, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాలకు చెందిన వారు 55 శాతం ఉన్నారని తెలిపారు. ఐఎఎస్, ఐపిఎస్ రాస్తూ ప్రిలిమ్స్ పాసైన వారికి లక్ష, మెయిన్స్‌కు వెళితే ఇంకో రూ.50 వేలు అదనంగా వచ్చే ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఎన్నిసార్లు రాసినా ఈ ప్రోత్సాహకం అందేలా చూస్తున్నామని తెలిపారు. ఈ విషయంలో గత ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేయకుండా చేతులు దులుపుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల కలెక్టర్లు ఆన్‌లైన్ పద్ధతిలో పాల్గొన్నారు. టాప్ యూనివర్శిటీల్లో సీటు పొందిన వారికి నేరుగా ప్రోత్సాహకం అందజేశారు.

యథాతథ స్థితి

విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలు తరలింపుపై హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

ఉత్తరాంధ్ర అభివృద్ధి, పర్యవేక్షణ పేరుతో విశాఖకు ప్రభుత్వ కార్యాలయాలు తరలింపు జిఓను సవాల్ చేసిన కేసులో హైకోర్టు యథాతథ పరిస్థితిని కొనసాగించాలని ప్రభుత్వానికి బుధవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ కార్యాలయాలను విశాఖకు తరలించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను త్రిసభ్య ధర్మాసనం ముందుంచుతున్నట్లు జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు మధ్యంతర ఆదేశాలు జారీ చేశారు. క్యాంపు కార్యాలయాల పేరుతో ప్రభుత్వ కార్యాలయాలను విశాఖకు తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొంటూ దాఖలైన వ్యాజ్యాలను త్రిసభ్య ధర్మాసనం ముందు ఉంచాలని ఆదేశించారు. దీనిపై త్రిసభ్య ధర్మాసనం నిర్ణయం వెల్లడించేంత వరకు కార్యాలయాల తరలింపు విషయంలో యథాతథ స్థితిని కొనసాగించాలని ఆదేశించారు. ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదులు కల్పించుకుని, ఈ వ్యవహారంపై కోర్టు ముందుంచేందుకు సమయం ఇవ్వాలని అభ్యర్థించారు. అందుకు న్యాయమూర్తి అనుమతినిచ్చారు.

రాష్ట్ర ప్రభుత్వం నవంబరు 22న జారీ చేసిన జిఓ 2283ను రద్దు చేయాలని కోరుతూ.. రాజధాని రైతు పరిరక్షణ సమితి కార్యదర్శి ధనేకుల రామారావు, అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య సొసైటీ ఉపాధ్యక్షులు కల్లం రాజశేఖర్‌రెడ్డి వేర్వేరుగా వేసిన వ్యాజ్యాలను ధర్మాసనం విచారణ జరిపింది.

ప్రజాస్వామ్యం అపహాస్యం

- పార్లమెంట్‌లో మోడీ సర్కారు నిరంకుశత్వంపై నోరెత్తని వైసిపి, టిడిపి
- స్టీల్‌ప్లాంట్‌లోకి బడా కార్పొరేట్లు జొరబడకుండా పోరాటం : వి శ్రీనివాసరావు

3

సమ్మెలోకి ఎస్ఎస్ఎ ఉద్యోగులు

కలెక్టరేట్లు, డిఇఒ కార్యాలయాల వద్ద ధర్నాలు

కాకినాడలో ఎస్ఎస్ఎ శిబిరం వద్ద మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి- యంత్రాంగం

సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగులు బుధవారం నుంచి సమ్మెలోకి వెళ్లారు. ఎంఇఒ కార్యాలయ సిఆర్‌పిలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, మండలస్థాయి అకౌంటెంట్లు, మెసెంజర్స్, సహిత విద్యా రిసోర్స్ పర్సన్లు, భవిత ఆయాలు, ఫిజియోథెరపిస్టులు, ఆర్ట్, క్రాఫ్ట్, టీచర్లు, కెజిబివి ఉపాధ్యాయులు, పిఇటిలు, ఎఎన్ఎంలు, నైట్ వాచ్‌మెన్లు, ఉర్దూ, అరబిక్ టీచర్లు విధులను బహిష్కరించి సమగ్ర శిక్షా కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (జెఎసి) ఆధ్వర్యాన సమ్మెకు దిగారు. సమగ్ర శిక్షా ప్రాజెక్టులోని అన్ని విభాగాల ఉద్యోగులనూ క్రమబద్ధీకరించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత, హెచ్ఆర్ఎ, డిఎతో మినిమం టైమ్ స్కేల్ రూ.26 వేలు చెల్లించాలని, ఇపిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని, పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలని, రూ.10 లక్షలు గ్రాట్యూటీ ఇవ్వాలని తదితర 16 డిమాండ్లతో సమ్మెలోకి వెళ్లారు. డిఇఒ కార్యాలయాలు, కలెక్టరేట్లు వద్ద, మండల కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహించి, సమ్మె శిబిరాలకు చేరుకున్నారు. అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వారి సమ్మెకు యుటిఎఫ్, ఎపిటిఎఫ్, ఎస్‌టియు, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు.

కాకినాడలో సమ్మె శిబిరాన్ని పిడిఎఫ్ ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు సందర్శించి మాట్లాడారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద సమ్మె శిబిరంలో ఆర్‌పిల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.గురువులు పాల్గొని ప్రసంగించారు. పిఆర్‌సి అమలు చేయకపోవడం, నెలల తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద సమగ్ర శిక్షా ఉద్యోగులు ధర్నా చేశారు. అనకాపల్లి, నెల్లూరులో డిఇఒ

మిగతా 7లో

కర్నూలు జిల్లా పత్తికొండలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని అడ్డుకుని సమస్యలు వివరిస్తున్న అంగన్‌వాడీలు

25 నుంచి సమ్మె ఉధృతం

- అంగన్‌వాడీ సంఘాల హెచ్చరిక
- రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన అంగన్‌వాడీల ఆందోళనలు
- వంటా-వార్పు, భిక్షాటన చేస్తూ నిరసనలు

2

రాయలసీమ 'లిఫ్ట్' పనులు ఆపండి

- కెఆర్ఎంబికి తెలంగాణ లేఖ

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్‌జిటి) నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మిస్తోందని, దీనిని వెంటనే ఆపాలని కోరుతూ కృష్ణా బోర్డు చైర్మన్‌కు తెలంగాణ సాగునీటి పారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ సి.మురళీధర్ బుధవారం లేఖ రాశారు. ఈ మేరకు ఎన్‌జిటి ఉత్తర్వులను కూడా ఈ లేఖకు జత చేశారు. గత రెండేళ్లుగా ఈ పనులు జరుగుతున్నాయని, రాత్రి పూట వీటిని చేపడుతున్నారని పేర్కొన్నారు. గతంలో ఈ విషయం బోర్డు దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోకపోవడం సరికాదన్నారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు సిడబ్ల్యుసి, కేంద్ర జలశక్తి శాఖ అనుమతి లేదని ఈ లేఖలో పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె

• రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగిన అంగన్వాడీల ఆందోళనలు • వంటా-వార్పు, భిక్షాటనతో నిరసనలు



విజయవాడ ధర్నా చౌక్‌లో మహిళాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన ఆందోళన చేస్తున్న దృశ్యం

అనకాపల్లి జిల్లా కోటవురట్లలో అంగన్వాడీల పోరాటానికి మద్దతు తెలుపుతున్న ఐద్వా జాతీయ కోశాధికారి పుణ్యవతి

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు వివిధ రూపాల్లో ఆందోళన కొనసాగించారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం తొమ్మిదో రోజుకు చేరింది. వంటా-వార్పు, భిక్షాటన చేస్తూ తమ నిరసనను తెలిపారు. నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని ర్యాలీలు చేశారు. సమస్యలను పరిష్కరించే వరకూ సమ్మెను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గ స్థాయి సమీక్షకు వచ్చిన ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, కర్నూలు కలెక్టర్‌ను అడ్డుకుని నిరసన తెలిపారు. తమ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. మంత్రి ఎలాంటి సమాధానమూ చెప్పకుండా పోలీసుల సహకారంతో కారెక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు. కోసిగి, గూడూరులో ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు, చాగలమర్రి, కొలిమిగుండ్ల, కొత్తపల్లి, నందికొట్కూరు, మిడుతూరు, పగిడ్యాల మండల కేంద్రాల్లో భిక్షాటన చేశారు. రుద్రవరంలో ఉరితాళ్లు బిగించుకుని నిరసన తెలిపారు. గుంటూరు కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల సమ్మెకు ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మద్దతు తెలిపి ప్రసంగించారు. అంగన్వాడీల ప్రధాన డిమాండ్లైన వేతనాల పెంపు, గ్రాట్యుటీపై సానుకూలంగా స్పందించాలని ప్రభుత్వాన్ని కోరారు. వట్టిచెరుకూరు, తాడికొండ, కొల్లిపరలో భిక్షాటన, తుళ్లూరులో మానవహారంతో నిరసన తెలిపారు. ప్రత్తిపాడులో వంటావార్పు చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో వంటావార్పు, వినుకొండలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు. అంగన్వాడీలపై సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. సత్తెనపల్లిలో అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలగొట్టిన వారిపై మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద భిక్షాటన, పద్మనాభం మండల కేంద్రంలో వంటావార్పు చేశారు. అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా భిక్షాటన చేపట్టి నిరసన తెలిపారు. కోటవురట్లలో అంగన్వాడీలకు ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్.పుణ్యవతి మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్వాడీలతో పెట్టుకున్న ప్రభుత్వాలు అంతమొందిపోతాయని హెచ్చరించారు. అల్లూరి జిల్లా రంపచోడవరంలో ఒంటికాలిపై నిరసన తెలిపారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన శిబిరంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబిరాణి పాల్గొని మాట్లాడారు. వీరి సమ్మెకు కర్ణాటక బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు రత్నకుమార్ మద్దతు తెలిపారు. కోనసీమ జిల్లా అమలాపురం, రామచంద్రపురంలో భిక్షాటనతో నిరసన తెలిపారు. ఏలేశ్వరంలో వంటావార్పు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో సినీ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ చిత్రపటాన్ని దహనం చేశారు. బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం సచివాలయం వద్ద అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా గ్రామంలోని తల్లులు తమ పిల్లలతో ఆందోళనలో పాల్గొన్నారు. ఏలూరు కలెక్టరేట్ నిరసనలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.రవీంద్రనాథ్ పాల్గొని మాట్లాడారు. జీలుగుమిల్లిలో పచ్చగడ్డి తింటూ అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఏలూరు నగరంలోని పలు వార్డుల్లో అంగన్వాడీ కేంద్రాల తాళాలను పగలగొట్టడానికి వచ్చిన సచివాలయ ఉద్యోగులను అంగన్వాడీలు అడ్డుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లోనూ అంగన్వాడీలు భిక్షాటనతో నిరసన తెలిపారు. గజపతినగరం, కొత్తవలస రామభద్రపురంలో వంటా వార్పు చేశారు. విజయనగరం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి భిక్షాటన నిర్వహించారు.

అనంతపురం కలెక్టరేట్ వద్ద మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. బొమ్మనహాల్, డి.హిరేహాల్, పుట్లూరులో భిక్షాటన చేశారు. ఆత్మకూరులో చెవిలో పూలుపెట్టుకుని ఒంటికాలిపై నిలబడి నిరసన తెలిపారు. నార్పల అంగన్వాడీలకు మద్దతుగా చిన్నారుల తల్లిదండ్రులు తహశీల్దార్ హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేసి సమస్యలను పరిష్కరించాలని కోరారు. శ్రీ సత్యసాయి జిల్లాలో భిక్షాటన చేశారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల, పొందూరు, శ్రీకాకుళం, టెక్కలి, ఆమదాలవలసలో భిక్షాటన నిర్వహించారు. రణస్థలంలో నోరు, చెవులు మూసుకుని నిరసన తెలిపారు. కొత్తూరు, కోటబొమ్మాళిలో వంటావార్పు, పలాసలో మానవహారం నిర్వహించారు. టెక్కలిలో నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నందిగాం మండలం మణిగాంకు చెందిన అంగన్వాడీ సహాయకురాలు అస్వస్థతకు గురికావడంతో టెక్కలిలోని జిల్లా కేంద్రాస్పత్రికి తరలించారు. ఇచ్ఛాపురం పట్టణంలోని గొల్లవీధి అంగన్వాడీ కేంద్రాన్ని తెరిపించెందుకు వెళ్లిన మున్సిపల్ కమిషనర్ రమేష్, సచివాలయ సిబ్బందిని అంగన్వాడీ కార్యకర్తలు అడ్డు కున్నారు. పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ లో అంగన్వాడీ కేంద్రం తాళాలు పగులకొట్టేందుకు అధికారులు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. కృష్ణాజిల్లా గన్నవరంలో భిక్షాటనతో నిరసన చేశారు. మచిలీపట్నంలోని కలెక్టరేట్ వద్ద వంటా వార్పు చేసి తమ నిరసనను తెలిపారు. కంకిపాడులో భిక్షాటన చేశారు. విజయవాడ ధర్నా చౌక్‌లో చెవిలో పూలు పెట్టు కుని నిరసన తెలిపారు. ప్రకాశం జిల్లాలో భిక్షాటన, బాపట్లలో చెవిలో పూలతో నిరసన తెలియజేశారు. కొల్లూరు, పంగులూరులో సమ్మె శిబిరం వద్దే వంటావార్పు నిర్వహించారు. తిరుపతిలో అంగన్వాడీలకు హిజ్రాలు మద్దతు తెలిపారు. పుత్తూరు, పిచ్చా టూరుల్లో భిక్షాటన చేశారు. బిఎన్ కండ్రిగలో కళ్లకు గంతలు కట్టు కుని నిరసన తెలిపారు. వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల్లోని ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట బైఠాయిం చి నిరసన తెలియజేశారు. ఎక్కడికక్కడ భిక్షాటన చేస్తూ తమన నిరసనను తెలిపారు. కొన్ని చోట్ల సాష్టాంగ నమస్కారాలు పెడు తూ నిరసన తెలిపారు. నెల్లూరు జిల్లా కోవూరులో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. పలుచోట్ల అంగన్వాడీ కేంద్రాలను అధికారులు తెరిచేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు.

పల్నాడు జిల్లా వినుకొండలో సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న అంగన్వాడీలు

నేడు మీడియా ముందుకు జిఓఎం

అంగన్వాడీల డిమాండ్లపై మంత్రివర్గ ఉపసంఘం నేడు (గురువారం)మీడియా ముందుకు రానుంది. సాయంత్రం నాలుగు గంటలకు రాష్ట్ర సచివాలయంలోని పబ్లిసిటీసెల్‌లో మంత్రివర్గ ఉపసంఘ సభ్యులు మీడియాప్రతినిధులతో మాట్లాడతారని సమాచారం వచ్చింది.

25 నుంచి సమ్మె ఉధృతం

• అంగన్వాడీ సంఘాల హెచ్చరిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

సమస్యలు పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరి స్తోందని, ఈ నేపథ్యంలో ఈ నెల 25వ తేదీ నుండి సమ్మె ఉధృ తం చేస్తామని అంగన్వాడీ సంఘాలు ప్రకటించాయి. బుధవారం ఉదయం అలంకార్ సెంటర్లో నిరసన శిబిరం వద్ద ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఎఐటి యుసి), ఎపి ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో కె సుబ్బరావమ్మ, ఎన్‌సిహెచ్ సుప్రజ, ప్రేమ, హెల్డా, విఆర్ జ్యోతి, పి భారతి పాల్గొన్నారు. 12వ తేదీ నుండి అంగన్ వాడీలు సమ్మెలో ఉన్నా ప్రభుత్వంలో చలనం లేదని పేర్కొన్నారు. అంగన్వాడీ సెంటర్ల తాళాలు పగులకొట్టిన వారిపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని కోరింది.

జెఎసి మద్దతు

సమ్మెలో ఉన్న అంగన్వాడీలకు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ జెఎసి మద్దతు ప్రకటించింది. ఉద్యోగుల మధ్య చిచ్చుపెట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరించడాన్ని ఖండించింది. ఈ మేరకు నాయకులు ఎవి నాగేశ్వరరావు, ఇ విజయకుమార్‌రాజు, డి దయామణి బుధవారం ప్రకటన విడుదల చేశారు.

సమ్మెకు సంపూర్ణ మద్దతు

• మహిళా సంఘాల ఐక్యవేదిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని మహిళా సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం రెచ్చగొట్టే ధోరణితో బలవంతంగా తాళాలను పగులగొట్టి అంగన్వాడీ కేంద్రాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియను ఆపకపోతే ఈ ప్రభుత్వానికి ప్రతిఘటన తప్పదని హెచ్చరించింది. విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో అంగన్వాడీల సమ్మెకు సంఘీభావంగా మహిళా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన మహిళా సంఘాలు నిరసన వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అంగన్వాడీలకు వేతనాలను పెంచుతానని ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని అడిగితే ప్రభుత్వం స్పందించకపోవడం తగదన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ సంఘాలతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ, పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ సుంకర పద్మశ్రీ, మహిళా సమాఖ్య నాయకులు దుర్గాభవాని, మహిళా కాంగ్రెస్ నాయకులు పూర్ణిమ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు శ్రీదేవి, సరోజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-యర్రగొండపాలెం (ప్రకాశం జిల్లా)

అప్పుల బాధ తాళలేక రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలో బుధవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గంగుపల్లి గ్రామానికి చెందిన అబ్బు రామయ్య (64)కు తనకున్న రెండున్నర ఎకరాల పొలంలో మిరప పంట సాగు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంట మొత్తం దెబ్బతింది. దీనికితోడు గత రెండేళ్లుగా అతివృష్టి, అనావృష్టి కారణంగా పంట దిగుబడి రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. పంట సాగు నిమిత్తం సుమారు రూ.10 లక్షల వరకు అప్పులు చేశారు. అప్పులు తీర్చేమార్గంలేక తీవ్ర మనస్తాపంతో తాను సాగుచేస్తున్న పొలంలోనే పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. రామయ్యకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఇసుక కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

ప్రజాశక్తి-అమరావతి

ఇసుక కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. బుధవారం ఇరువైపులా వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్టు జస్టిస్ టి మల్లికార్జునరావు ప్రకటించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఇసుక ఉచిత విధానం అమలు ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం చేకూరిందంటూ చంద్రబాబుపై సిఐడి కేసు నమోదు చేసింది. దీనిని రద్దు చేయాలని, ఈలోగా తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వులో పెట్టింది.

ముందస్తు బెయిల్ పిటిషన్‌పై ముగిసిన వాదనలు

మద్యం కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ మాజీ ఐఎఎస్ అధికారి శ్రీనివాస్ శ్రీనరేష్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును తర్వాత వెలువరిస్తామని న్యాయమూర్తి జస్టిస్ మల్లికార్జునరావు వెల్లడించారు. రాష్ట్రంలోని రెండు బ్రేవరీస్, మూడు డిస్టిలరీలకు లబ్ధిచేకూర్చే విధంగా నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చారని రాష్ట్ర బ్రేవరీస్ ఎమ్‌డి డి వాసుదేవరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిఐడి నమోదు చేసిన కేసును కొట్టేయాలని పిటిషనరు వాదించారు.

మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకే 'ఆడుదాం ఆంధ్రా'

• సిఎం వైఎస్ జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గ్రామస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు మట్టిలోని మాణిక్యాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకే 'ఆడుదాం ఆంధ్రా' పేరుతో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రతిభావంతులను వెతికి పట్టుకోగలిగితే పివి సింధు, జ్యోతి సురేఖ, రాయుడు, శ్రీకాంత్, సాకేత్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులను చూడగలుగుతామన్నారు. తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ఏర్పాట్లపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఈ నెల 26న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నామని, ఇందుకోసం అన్ని రకాలుగా సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. సిఎస్, సిఎంఒ కార్యాలయ అధికారులు, అన్ని విభాగాల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. 15 వేల సచివాలయాలను ఒక కార్యక్రమంలో భాగం చేయడంతోపాటు సచివాలయ స్థాయి క్రీడలను ప్రోత్సహించే విధంగా అడుగులు వేస్తున్నామని సిఎం వెల్లడించారు. ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ మీద శ్రద్ధ పెడుతు న్నామన్నారు. ఆడుదాం ఆంధ్రాలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖోలను ప్రమోట్ చేయాలన్నారు. క్రీడల నిర్వహణ కోసం ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీ మైదానాలు, యూనివర్సిటీ గ్రౌండ్స్, మున్సిపల్ స్టేడియాలు, జిల్లా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు అన్నింటినీ క్రోడీకరించి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను సిఎం ఆదేశించారు. ఈ నెల 26 కన్నా ముందే సచివాలయం పరిధిలో డిస్‌ప్లే చేయాలని, వలంటీర్లు కూడా అవేర్‌నెస్ చేసేలా చూడాలన్నారు. 15 సంవత్స రాలు పైబడిన వారిని, ప్రధానంగా బాలికలను ఎక్కువగా ప్రోత్సహించా లన్నారు. ఆడుదాం ఆంధ్రా కోసం 1.23 కోట్లు రిజిస్ట్రేషన్స్ జరిగాయని, 34.19 లక్షల మంది క్రీడాకారులు పాల్గొం టున్నారని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు.

నియోజకవర్గ స్థాయిలో ప్రొఫెషనల్స్

నియోజకవర్గస్థాయి నుంచి ప్రొఫెషనల్స్‌కు చేయూత నిచ్చే కార్యక్రమం మొదలవుతుందని, క్రికెట్‌కు సంబంధించి చెన్నై సూపర్‌కింగ్స్, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ టాలెంట్ హంట్‌లో భాగస్వాములవుతా మన్నారు. బ్యాడ్మింటన్‌కు సంబంధించి సింధు, శ్రీకాంత్ కూడా టాలెంట్ హంట్‌లో భాగస్వాములవుతారని సిఎం వెల్లడించారు. వాలీబాల్‌కు సంబంధించి ప్రో కబడ్డీ ఆర్గనైజర్స్ ముందుకు వచ్చారని, నైపుణ్యం ఉన్నవాళ్లను ఎంపిక చేస్తారన్నారు. ఖోఖోకు సంబంధించి ఎపి స్టేట్ అసోసియేషన్ సర్వీసెస్ తీసుకుం టున్నామన్నారు. వీటిని ప్రమోట్ చేసేందుకు 21 మంది రాష్ట్ర స్థాయి అంబాసిడర్లు, 345 మంది జిల్లా స్థాయిలో ప్రతిభావంతులు ముందుకు వచ్చి అంబాసిడర్లుగా ఈ కార్యక్రమంలో భాగస్వాములవు తారన్నారు. ప్రతిస్థాయిలో ప్రైజ్‌మనీ ఉంటుందన్నారు. ఆరోగ్య సురక్షలో డయాబెటిస్, బిపి కేసులు బయటపడ్డాయన్నారు.

ముఖ్యమంత్రి జగన్, మంత్రి రోజా, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థతో క్రీడా ప్రముఖులు

క్షమాగుణం కలిగి వుండాలనేది క్రీస్తు మార్గం

• సెమీ క్రిస్మస్ వేడుకల్లో సిఎం జగన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మనుషులందరి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, అవధులు లేని త్యాగం, శత్రువుల పట్ల క్షమాగుణం కలిగి వుండటం కష్టమే అయినా ప్రతి ఒక్కరూ ఈ గుణాలన్నింటినీ అలవర్చుకోవాలని, అదే క్రీస్తు మార్గమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం విజయవాడలోని ఇందిరా గాంధీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించింది. మైనార్టీశాఖ ముఖ్యకార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గాన్ని అనుసరించాలని కోరారు. ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి క్యాండిల్ లైటింగ్ సర్వీస్‌ను నిర్వహించారు. రెవరండ్ రాజారావు బైబిల్ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో హోంశాఖ మంత్రి తానేటి వనిత, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, నాయకులు జూపూడి ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సిఎం జగన్ అవార్డులతో సత్కరించారు.

మోడీ నిరంకుశత్వం, ఎంపిల సస్పెన్షన్‌పై 22న రాష్ట్రవ్యాప్త నిరసనలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మోడీ ప్రభుత్వం పార్లమెంటు నుండి 141 మంది ఎంపిలను సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తూ ఇండియా వేదిక పిలుపు మేరకు ఈ నెల 22న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, లిబరేషన్, విసికె, ఆమ్ ఆద్మీ పార్టీలు పిలుపునిచ్చాయి. ఈ మేరకు బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, సిపిఐఎంఎల్ లిబరేషన్ నాయకులు ఎన్ మూర్తి, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌జె విద్యాసాగర్, ఆమ్‌ఆద్మీ నాయకులు ఆర్ మణినాయుడు ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశారు. దేశ పార్లమెంటు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 141 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేసి మోడీ ప్రభుత్వం రికార్డు సృష్టించిందని తెలిపారు. బిజెపి ఎంపి ఇచ్చిన సిఫార్సు లేఖ ఆధారంగా డిసెంబరు 13న లోక్‌సభ గ్యాలరీలోకి అగంతకులు సందర్శకులుగా ప్రవేశించారని తెలిపారు. పొగబాంబు వదిలి అలజడి రేపారని పేర్కొన్నారు. ఈ దుర్ఘటనపై, పార్లమెంటులో భద్రతా వైఫల్యాలపై కేంద్ర హోంశాఖ మంత్రి ప్రకటన చేయాలని ఎంపిలు డిమాండ్ చేయడమే నేరంగా పరిగణించిన మోడీ సర్కార్ ఉభయ సభల నుండి ఎంపిలను గెంటివేసిందని తెలిపారు. ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వ నిరంకుశ విధానాలకు పరాకాష్ట అని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మోడీ నిరంకుశ విధానాలను ఖండిస్తూ 22న దేశ వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని ఇండియా వేదిక పిలుపునిచ్చిందని పేర్కొన్నారు. ఈ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు కోరారు.

ఇంధన పొదుపుపై అవగాహన తప్పనిసరి

• జెన్‌కో ఎమ్‌డి చక్రధర్‌బాబు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఇంధన వనరులు పరిమితంగా వున్నందున ప్రతిఒక్కరూ ఇంధన పొదుపు పట్ల అవగాహన పెంచుకోవాలని జెన్‌కో ఎమ్‌డి చక్రధర్‌బాబు సూచించారు. విజయవాడలో ఈ నెల 14 నుంచి 20 వరకు జరిగిన ఇంధన పొదుపు వారోత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా చక్రధర్‌బాబుతోపాటు ఎపి ట్రాన్స్‌కో విజిలెన్స్ జెఎమ్‌డి బి మల్లారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు విద్యుత్ కీలకమైందన్నారు. విద్యుత్ రంగాన్ని బలోపేతం చేసేందుకు, భవిష్యత్తు తరాలకు మెరుగైన ఇంధన భద్రతను అందించేందుకు ఇంధన సంరక్షణ అనేది చాలా ముఖ్యమని తెలిపారు. ప్రతిఒక్కరూ ఇంధనాన్ని పొదుపుగా వాడేలా జీవనశైలిని మార్చుకోవాలన్నారు. ఇది విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు దోహదం చేస్తుందన్నారు. విద్యార్థులు రాష్ట్రంలో ఇంధన పొదుపు ఉద్యమానికి నాయకత్వం వహించాలని కోరారు. ఇళ్లలో స్టార్ రేటింగ్ వున్న విద్యుత్ గృహోపకరణాలను వాడాలని సూచించారు. ఇంధన పొదుపులో విశేష ప్రతిభ కనబరిచిన పలు సంస్థలకు అవార్డులు అందజేశారు. అలాగే ఇంధన పొదుపుపై ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలను అందజేశారు.

వైసిపి విముక్త రాష్ట్రమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

నలిగిపోతోందని అన్నారు. తమ పాలనలో ఆర్థిక రాజధానిగా ఉన్న విశాఖ ఇప్పుడు గంజాయికి రాజధానిగా మారిందని చెప్పారు. రుషికొండను బోడిగుండును చేశారని, సిఎం నివాసం కోసం 500 కోట్ల రూపాయలు ఖర్చు చేసే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. తాము అధికారంలో ఉండిఉంటే 2020 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసేవాళ్లమని, ఇప్పుడు ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి అని అన్నారు. తాము అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల భృతి ఇస్తామని, 20 లక్షల మందికి ఉపాధి కల్పిస్తామని, అన్నదాత కార్యక్రమం ద్వారా ప్రతిరైతుకు ఆర్థిక సాయం చేస్తామని అన్నారు. అమరావతి, తిరుపతిల్లో సభలు నిర్వహించి టిడిపి, జనసేనల ఉమ్మడి మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని చెప్పారు. మహిళలకు రక్షణ ఉండాలంటే రాష్ట్రం వైసిపి విము క్తంగా మారాలన్నారు. ఒక్క ఓటు ఆ పార్టీకి పడినా రాష్ట్రానికి శాపంగా మారుతుందని చెప్పారు. ఎన్నికల కురుక్షేత్రంలోవైసిపి ఓడిపోవడం ఖాయమని చెప్పారు.

ఎమ్మెల్యేలను కాదు...జగన్‌ను మార్చాలి: పవన్ కల్యాణ్

ఇటీవల జగన్ 80 మంది ఎమ్మెల్యేలను మారుస్తారని వార్తలు వస్తున్నాయని, 'మార్చాలింది ఎమ్మెల్యేలను కాదు.. జగన్'ను అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. 5కోట్ల మంది ప్రజల భవిష్యత్‌కు కోసం అండగా నిలబడాలనే ఉద్దేశంతోనే టిడిపితో పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. జగన్ అంటే తనకు వ్యక్తిగతంగా వ్యతిరేకత లేదని, కానీ ప్రశ్నించిన వారిపై కేసులు బనాయించి ఇబ్బంది పెట్టే పరిస్థితిలో ఆయన ఉన్నారని అన్నారు. జగన్‌కు ప్రజాస్వామ్యం అనే పదానికి విలువ తెలీదని, ఏదైనా మాట్లాడితే దాడులు చేయించడం, నీచంగా తిట్టించడం మాత్రమే తెలుసని అన్నారు. రాష్ట్రంలో 30వేల మంది ఆడపడచులు అదృశ్యమైతే ప్రభుత్వం పట్టించుకోలేదని చెప్పారు. తాను వారాహి యాత్ర ప్రారంభిస్తే దాడులు, విమర్శలు చేశారని, విశాఖలో కూడా ఎయిర్‌పోర్టు నుంచి పార్టీ కార్యక్రమాలకు వస్తే రానీయకుండా చేశారని అన్నారు. తనలాంటి వాడికే ఇలాంటి ఇబ్బందులు వస్తే సగటు మనిషి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. భవిష్యతులో ఇంకోసారి వైసిపి వస్తే రాష్ట్రంలో ప్రజలు ఉండలేరని, పెట్టుబడులు రావని అన్నారు. యువత భవిష్యత్తును, పెట్టుబడులు, మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకొని వైసిపి ప్రభుత్వం మారాలని అన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండాలనే ఉద్దేశంతోనే టిడిపితో పొత్తు పెట్టుకున్నట్టు వివరించారు. ఇదే విషయాన్ని బిజెపి నేతలకు కూడా వివరించినట్లు తెలిపారు. ఈపొత్తు సాధ్యమైనంత ఎక్కువ కాలం, రాష్ట్రం నిలదొక్కుకునే వరకు కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు..

యుద్ధం మొదలైంది : లోకేష్

నవశకం యుద్ధం మొదలైందని, తాడేపల్లి కోట తలుపులు బద్దలు కొట్టేంతవరకు ఇది ఆగదని టిడిపి ప్రధాన కార్యదర్శి లోకేష్ అన్నారు. జగన్ అహంకారం, ప్రజల ఆత్మగౌరవానికి మధ్య యుద్ధం జరుగుతోందనిచెప్పారు. యువగళం సభ ముగింపు కాదు... ఆరంభం అని అన్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపారని చెప్పారు. బాబు విజనరీ అని, జగన్ ప్రిజనరీ అని చెప్పారు. జగన్‌ను అరెస్ట్ చేసి ఉంటే రోజుకో స్కామ్ వెలుగులోకి వచ్చేదన్నారు. మూడు నెలల్లో ఎన్నికలు జరుగుతాయని, ప్రజాస్వామ్యం పవర్ ఏమిటో తెలపాలని చెప్పారు. రాజధానిని చంపి జగన్ రాక్షసానందం పొందారని, గాడి తప్పిన రాష్ట్రాన్ని సరైన బాటలో పెడతామని అన్నా రు. ఈ సభలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చె నాయుడు, నేతలు బాలకృష్ణ, రామ్మోహన్ నాయుడు, జనసేన నేత నాదెండ్ల మనోహర్ ప్రసంగించారు.

మందుల ధరలు తగ్గించాల్సిందే..

• రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ రిప్స్ ఆందోళన

విజయవాడలో ధర్నా చేస్తున్న మెడికల్ రిప్స్

ప్రజాశక్తి-యంత్రాంగం

మందుల ధరలు తగ్గించాలని, నాసిరకం మందులను అరికట్టాలని, మందుల రంగంలో ప్రభుత్వ కంపెనీలను బలోపేతం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆధ్వర్యాన మెడికల్ రిప్రజెంటేటివ్స్ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపట్టారు. ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ (ఎఫ్ఎంఆర్ఎఐ) దేశవ్యాప్త సమ్మె పిలుపులో భాగంగా మెడికల్ రిప్స్ సమ్మెలో పాల్గొన్నారు. హైలీ స్కిల్డ్ ఎంప్లాయీస్‌గా తమను గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, ఔషధ రంగంలో ప్రభుత్వ కంపెనీలను బలోపేతం చేయాలని, పని పద్ధతులు రూపొందించాలని, జియో ట్యాగింగ్ వంటి పద్ధతులను రద్దు చేయాలని నినదించారు.

గుంటూరు కలెక్టరేట్ ఎదుట మెడికల్ రిప్రజెంటేటివ్స్ చేపట్టిన సమ్మెకు ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు మద్దతు తెలిపారు. ప్రజలందరూ ఉపయోగించే మందులు, వైద్య పరికరాలపై జిఎస్‌టిని పూర్తిగా ఎత్తివేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరసనలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి మాట్లాడుతూ అత్యవసర మందులను ప్రభుత్వ ఆస్పత్రిలో పేదవారికి ఉచితంగా ఇవ్వాలన్నారు. మందులు, మందుల తయారీ పరికరాలపై జిఎస్‌టి ఎత్తేయాలని డిమాండ్ చేశారు. తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు చేశారు. కాకినాడలో యూనియన్ రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి సి.వెంకట్రావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.వి.కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యానికి అవసరమైన నిధులను బడ్జెట్లలో కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి శిరీష్ కుమార్, ఏలూరులో చేపట్టిన ర్యాలీలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వివిఎన్.ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. తిరుపతి పాత మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఆందోళనలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్మిక చట్టాల మార్పును వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. కర్నూలు జిల్లా పరిషత్ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీ చేపట్టి, కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఆ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టివిఎస్ కోటేశ్వరరావు పాల్గొన్నారు. నెల్లూరులో నిరసన ప్రదర్శన చేపట్టారు. విజయనగరం కలెక్టరేట్ ఎదుట ధర్నా, శ్రీకాకుళంలో ర్యాలీ, కడపలో ఆందోళన,. ప్రకాశం జిల్లా ఒంగోలులో ర్యాలీ చేపట్టి, కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు.

ప్రజాస్వామ్యం అపహాస్యం

- ఎంపిల సస్పెన్షన్‌ను నిరసనగా 22న 'ఇండియా' నిరసనలు
- పార్లమెంట్‌లో మోడీ సర్కారు నిరంకుశత్వంపై నోరెత్తని వైసిపి, టిడిపి
- స్టీల్‌ప్లాంట్‌లోకి బడా కార్పొరేట్లు జొరబడకుండా పోరాటం : వి శ్రీనివాసరావు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా 141 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపిలను సస్పెండ్ చేసి మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఈ చర్యకు నిరసనగా 22వ తేదిన దేశ వ్యాప్తంగా నల్లజెండాలు, బెలూన్లతో ఇండియా వేదికలోని పార్టీలు నిరసనలు, ఆందోళనలు చేయనున్నాయని తెలిపారు. ఆయన విశాఖలోని ఎన్‌పిఆర్ భవన్‌లో పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడుతో కలిసి బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. పార్లమెంటులో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతున్నా వైసిపి, టిడిపిలు నోరెత్తడం లేదని, వైసిపి పూర్తిగా బిజెపితో అంటకాగుతోందని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్నామని చెప్తున్న టిడిపి... దేశ చట్టసభలో మోడీ నిరంకుశత్వంపై మాట్లాడకపోవడంపై ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలూ పార్లమెంట్‌లో బిజెపికి మద్దతునివ్వడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ఆ పార్టీలు వైఖరి మార్చుకుని 22న ఇండియా వేదిక ఆధ్వర్యాన జరిగే ఆందోళనల్లో ఆ పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు.

స్టీల్‌ప్లాంట్‌కు స్టేక్ హోల్డర్‌లు కార్మికులే

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కార్మికులే మొదటి స్టేక్ హోల్డర్‌లని శ్రీనివాసరావు అన్నారు. వారిని విస్మరించి అదానీ, జిందాల్, టాటాలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు, సంప్రదింపులు ఏమిటని ప్రశ్నించారు. వైసిపి, టిడిపికి చెందిన 25 ఎంపిలు పార్లమెంట్‌లో గళం వినిపించాలని కోరారు. సెయిల్ కంపెనీ ద్వారా మూడో బ్లాస్ట్ ఫర్నేస్‌ను నడిపించాలని, ఎన్‌ఎండిసి ద్వారా బొగ్గు, ఐరన్ ఓర్ అందేలా కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయాలపై రెండు రోజుల్లో రాష్ట్రంలోని ప్రధాన పార్టీలు ప్రకటన చెయ్యాలని కోరారు. జిందాల్, టాటా, అదానీ వంటి బడా కార్పొరేట్ కంపెనీలు ప్లాంట్‌లోకి జొరబడితే కర్మాగారం నిశనమవుతుందని ఆందోళన చెందారు. స్టీల్‌ప్లాంట్‌కు నష్టం రాకుండా కలిసొచ్చే అన్ని పార్టీలతో కలిసి సిపిఎం పోరాడుతుందన్నారు.

పోలవరం నిర్వాసితులకు పునరావాస నిధులేవీ?

రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు కోసమే నిధులను కేంద్రాన్ని అడగడం సముచితం కాదని వి. శ్రీనివాసరావు అన్నారు. నిర్వాసితుల పునరావాసం కోసం సుమారు రూ.33 వేల కోట్ల వరకూ రావాల్సి ఉండగా, కేవలం రూ.4 వేల కోట్లే వచ్చాయని, మిగతా నిధుల కోసం కూడా కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేయాలని కోరారు. రాష్ట్రంలో పంటలు పోయిన ఆవేదనలో రైతులు, బాధిత ప్రజలు అల్లాడుతుంటే నష్ట అంచనాల నివేదికలు తయారు చేయాల్సిన సచివాలయ, రెవెన్యూ ఉద్యోగులను అంగన్‌వాడీల ఉద్యమంపైకి ఎగదోస్తున్న జగన్ ప్రభుత్వ చర్యలను తప్పుబట్టారు. అక్కచెల్లెమ్మలంటూ 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా జగన్ నమ్మక ద్రోహం చేశారని విమర్శించారు. అంగన్‌వాడీ సెంటర్ల తాళాలను అర్ధరాత్రి సమయంలో సచివాలయ, రెవెన్యూ ఉద్యోగులతో పగలగొట్టించడం సిగ్గుచేటన్నారు. అనకాపల్లి జిల్లాలోని తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ఏళ్ల తరబడి మూసెయ్యడంతో అప్పుల బాధ తాళలేక ఒక కార్మికుడు తనకు చావే శరణ్యమంటూ, ఆత్మహత్యకు అనుమతివ్వాలంటూ రెండు రోజుల క్రితం హైకోర్టునాశ్రయించడం బాధాకరమని పేర్కొన్నారు. సిఎం జగన్ ఈ ఫ్యాక్టరీని తెరిపించడానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. పాయకరావుపేట, తునిలో వస్తున్న బల్క్‌డ్రగ్ ఫ్యాక్టరీలు కాలుష్యం వెదజల్లేవేనని, ప్రజలు, రాజకీయ పార్టీలు వీటిని వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. మొండితనానికి పోకుండా ప్రభుత్వం వీటిని ఆపాలని డిమాండ్ చేశారు. సీలేరు ప్రాంతంలో హైడల్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే గిరిజనులను బలివ్వడం తప్ప, మరొకటి జరగదని వ్యాఖ్యానించారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ అనుమతుల్లేవన్నారు. అయినా, ఇక్కడ అటవీ శాఖ అధికారులు సర్వేకు ప్రయివేట్ వాళ్లకు సహకరిస్తున్నారని, తక్షణం మానుకోవాలని డిమాండ్ చేశారు.

మిడుతూరు 44వ జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు, టిడిపి నాయకులు

పొలాలకు సాగునీరివ్వాలని రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి-పెద్దవడుగూరు (అనంతపురం)

పొలాలకు సాగునీరివ్వాలని డిమాండ్ చేస్తూ అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం మిడుతూరు 44వ జాతీయ రహదారిపై రైతులు బుధవారం పెద్ద ఎత్తున రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఎండిపోయిన మిరప మొక్కలను చేతబట్టుకుని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి, తాడిపత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జెసి.అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆందోళన చేశారు. దాదాపు గంటపాటు రాస్తారోకో చేపట్టి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. ధర్నానుద్దేశించి జెసి.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ.. ఇసుక దోపిడీని కప్పిపుచ్చేందుకు తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎంపిఆర్ ప్రాజెక్టు నుంచి సాగునీటిని పొలాలకు ఇవ్వకుండా వృథాగా వదిలేసి రైతుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. వైసిపి నేతలు పెన్నా నదిలో సాగించిన ఇసుక దోపిడీ వల్ల ఏర్పడిన గుంతలు కన్పించకుండా ఉండేందుకు నీటిని అనవసరంగా వదిలేశారని ఆరోపించారు. అలా చేయడం వల్ల ప్రస్తుతం రైతులకు సాగునీరు లేకుండా పోయిందని తెలిపారు. ఓ వైపు వర్షాల్లేక, మరో వైపు కాలువల ద్వారా సాగు నీరు రాక రైతులు పూర్తిగా నష్టపోయారన్నారు. దీనికంతటికి ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఇసుక దోపిడీనే కారణం ఆరోపించారు. పంటలకు సాగునీరిచ్చేంత వరకు రాస్తారోకో విరమించేది లేదంటూ రోడ్డుపైనే బైఠాయించారు. పోలీసులు అక్కడికి చేరుకుని రాస్తారోకో విరమించాలని కోరినా వినలేదు. అనంతరం ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌ను ఫోన్‌లో సంప్రదించారు. రైతులకు సాగునీటిని అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లలో కొందరు వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలుగా కూడా వ్యవహరిస్తున్నారు. వీరికి ప్రభుత్వం జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతులు కల్పించింది. ఈ మేరకు మున్సిపల్ కమిషనరు అండ్ డైరెక్టర్ పి కోటేశ్వరరావు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కార్పొరేషన్ బిల్ కలెక్టర్లు ఇకపై జూనియర్ అసిస్టెంట్ కేడర్‌లో పనిచేయనున్నారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా
విజయవాడ మెయిన్ బ్రాంచ్, విజయవాడ -520002
సవరణ
తేది.07.12.2023న ఈ దినపత్రిక యందు ప్రచురించబడిన వేలం ద్వారా వాహనం అమ్మకం ప్రకటనలో వేలం తేది.22.12.2023, బుధవారం అని తప్పుగా ప్రచురించబడినది. దానిని తేది.22.12.2023, శుక్రవారంగా చదువుకోగలరు మరియు వ.నెం.1 ఋణగ్రహీత యొక్క వాహనం PIAGGIO PVT VEHICLES PVT LTD, APE CITY / Diesel, AUTO RICKSHAW అని తప్పుగా ప్రచురించబడినది. దానిని PIAGGIO PVT VEHICLES PVT LTD, APE CITY / Electric, AUTO RICKSHAW గా చదువుకోగలరు మరియు బిడ్ పెంపుదల రూ.10,000/- అని తప్పుగా ప్రచురించబడినది. దానిని రూ.2,000/-గా చదువుకోగలరు.. ఇతర వివరములలో ఏ మార్పులేదు.
సం/- అధీకృత అధికారి

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175
బహిరంగ ప్రకటన
యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 26.12.2023, 10.00 AM వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.
Loan Nos : VIJAYAWADA (VIJ) - 2014856, 2036433, 2034673, 2048164, 2038353, 2049993, 2051283
For more details, please contact : Mr. PRAVEEN NAIK - 9346463522
(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

UNIMONI FINANCIAL SERVICES LIMITED
RO: N.G. 12 & 13 Ground Floor, North Block, Manipal Centre, Dickenson Road, Bangalore - 560 042. CIN No.U85110KA1995PLC018175
బహిరంగ ప్రకటన
యూనిమని ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌చే తనఖా పెట్టినబంగారు ఆభరణాలవేలం 26.12.2023, 10.00 AM వద్ద No. 3-6-2-/1, Ground Floor Grandpas Royal Mansion, Liberty Jn., Himayatnagar, Hyderabad - 500029. ఎద్ద జరుగుతుందనిఇందుమూలంగా ప్రజలకు తెలియచేయబడుతోంది. వేలం వేయబడేబంగారు ఆభరణాలు తమ బకాయిలుచెల్లించడంలో విఫలమైన వివిధ కస్టమర్ల ఋణ ఖాతాలకు చెందినవి. మా వేలంపాట నోటీసులు ఈ ఋణగ్రహీతలకు కూడా జారీచేయబడ్డాయి. వివిధ కస్టమర్ల వేలం వేయబడేబంగారు ఆభరణాలకు చెందిన గడువు తీరిన ఋణ ఖాతా బ్రాంచ్ పేరుతోక్రింద ఇవ్వబడింది.
Loan Nos: KHAMMAM (KHM) - 2033079, 2033896, 2033470, 2031405, 2032032, 2012037, 2033550, 2032473, 2031450, 2034336, 2033258, 2041129, 2031948, 2031964, 2031981, 2033045, 2030922, 2033219, 2032167, 1977661, 1993470, 2033744, 2033467, 2039379, 2038106, 2012022, 2045668, 2048798, 2035863, 2035151, 2045221, 2006967.
For more details, please contact : Mr. PRAVEEN NAIK - 9346463522
(Reserves the right to alter the number of accounts to be auctioned &/ postpone / cancel the auction without any prior notice.)

మళ్లీ అంకెల గారడీయే

- శాఖల ప్రతిపాదనలు సిద్ధం
- ఆర్థికశాఖ భేటీలు నేటికి వాయిదా

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వార్షిక బడ్జెట్ కసరత్తు మళ్లీ పాతపాటే తరహాలో సాగుతోంది. ఓట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్ అయినప్పటికీ వాస్తవికతకు దూరంగా కసరత్తు సాగుతున్నట్లు సమాచారం. వివిధ శాఖల నుండి ఆర్థికశాఖకు అందిన ప్రతిపాదనలు ఇదే విధంగా ఉన్నట్లు తెలిసింది. వాస్తవంగా ఎంత నిధులు కావాలి, ఏయే రంగాలకు ఎంత కేటాయింపులు అవసరం అన్నది పెద్దగా పట్టించుకోకుండానే అనేక శాఖలు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నాయి. ఇవే ప్రతిపాదనలపై ఆర్థికశాఖ కూడా కసరత్తు ఆరంభిస్తున్నట్లు సమాచారం.

2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటికే ఆర్థికశాఖ కసరత్తు ప్రారంభించింది. గత బడ్జెట్‌ల తరహాలోనే ఇప్పుడు కూడా బడ్జెట్ కసరత్తు ఎలా ఉండాలి, ఎంత నిధులు అవసరమవుతాయన్న కోణాల్లో మార్గదర్శకాలు కూడా జారీచేసింది. గత బడ్జెట్‌లో కేటాయింపులు, వ్యయం, సమకూరిన ఆదాయం వంటి అంశాల ఆధారంగానే బడ్జెట్‌లో నిధులు కోరాలని పేర్కొంది. అయితే వివిధ శాఖల నుండి అందుతున్న ప్రతిపాదనల్లో కొత్తదనం ఉండడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. గత ఏడాది ఎంత బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయో అందుకు అదనంగా కొంత మొత్తాన్ని జోడించి ప్రతిపాదనలు పంపిస్తున్నట్లు తెలుస్తోంది. మొత్తం వార్షిక బడ్జెట్‌లో సాధారణంగా ఉండే 13 నుంచి 14 శాతం అదనపు పెరుగుదలనే శాఖలు కూడా అనుసరిస్తున్నట్లు తెలిసింది. ఒక శాఖకు గత బడ్జెట్‌లో వెయ్యి కోట్లు కేటాయింపులు జరిగితే... ఈ సారి 1400 కోట్ల వరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఇక ఆ శాఖల్లోని అంతర్గత పథకాలు, కార్యక్రమాలకు కూడా ఇదే అదనపు పెరుగుదలను వర్తింపచేస్తున్నట్లు సమాచారం.

ఖర్చును పట్టించుకోని వైనం

గత ఏడాది ఎంత కేటాయించారు, అందులో ఎంత ఖర్చు చేశారన్నది గణించిన తరువాతే కొత్త ప్రతిపాదనలు పెట్టాలన్న ప్రాథమిక సూత్రాన్ని కూడా అనేక శాఖలు పట్టించుకోవడం లేదు. కేవలం గతేడాది కేటాయింపులకు అదనంగా మాత్రమే ప్రతిపాదనలు సమర్పిస్తున్నట్లు తెలిసింది. దీనిపై ఆర్థికశాఖ అధికారులే పెదవి విరుస్తున్నారు.

IKF Home Finance
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్లాట్ నెం.30/ఏ, సర్వేనెం.83/1, మై హోమ్ ట్విట్జా, 11వఅంతస్తు, డైమండ్ హిల్స్, లుంబిని అవెన్యూ 400/20/132కెవి జిఐఎస్ సబ్‌స్టేషన్ ప్రక్కన, ఎపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జ్ సిటి, రాయిదుర్గ్, హైదరాబాద్-081. ఫోన్: 040-23412083. www.ikfhomefinance.com
డిమాండ్ నోటీసు
SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద
దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారుల మీ స్థిరాస్తులను తాకట్టుపెట్టుట ద్వారా ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుంఇ రుణాలు పొందియున్నారు మరియు వాటిని తిరిగిచెల్లించుటలో డిఫాల్టిచెందారు. మీ డిఫాల్టి కారణంగా మీ రుణాలు ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ చేత నాన్ పెర్ఫామింగ్ అసెట్స్‌గా వర్గీకరించబడినవి మరియు అందుకుగాను మీరు సదరు రుణాలను పొందుట కొరకు సెక్యూరిటీస్‌కు సంబందించి దిగువ సెక్యూర్డ్ ఇంటరెస్ట్ క్రియేట్‌చేయుట ద్వారా మీచే నిర్వహించిన పత్రాల ప్రకారం మీ నుండి అన్ని హక్కులు, టైటిల్, వడ్డీ, ప్రయోజన బాకీలు వాటిని తిరిగి చెల్లించుట కొరకు నిర్వహించబడినవి. బకాయిమొత్తాలను రాబట్టుకు సదరు అసైన్‌మెంట్ అనుసరించి, ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్ మరియు ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ మరియు నోటీసును జారీచేసింది. అందులో ఉన్న సమాచారం ఏమంటే మీపై అల్టిమేట్ సర్వీస్ రూపేనా సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3(1)తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ ప్రకారం ఇందు ప్రచురించబడుచున్నది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీస్, బకాయి మొత్తాలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయించేయాల్సిన మొత్తాల వివరాలు దిగువ ఇవ్వబడినవి:
రుణగ్రహీత పేరు: శ్రీమతి సరోజ సత్యవరపు భర్త శ్రీ.సత్యనారాయణ సత్యవరపు, సహ-రుణగ్రహీత: శ్రీ.సత్యనారాయణ సత్యవరపు తండ్రి గోపాలక్రిష్ణ సత్యవరపు, ఇద్దరి నివాసం: డోర్ నెం.12-300, టైలరింగ్ స్ట్రీట్, వెంకటరావు హోటల్ ప్రక్కన, గుడివాడ, క్రిష్ణ జిల్లా-521301. మరియు ఇక్కడ: డోర్ నెం.16-321, సత్యనారాయణపురం, గుడివాడ, క్రిష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్-521301.
రుణ మొత్తం: రూ.20,00,000/- (రూపాయలు ఇరవై లక్షలు మాత్రమే) రుణ ఖాతా నెం: LNVJY00321-220003135
షెడ్యూలు-ఏ:: స్థిరాస్తుల యొక్క వివరణ
1వ ఐటం: గుడివాడ గ్రామం, గుడివాడ ఏరియాలిమిట్స్‌లోపు, గుడివాడ సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు అధికార పరిధిలోపు, క్రిష్ణ జిల్లా వద్దగల సైట్‌యొక్క అసెస్‌మెంట్ నెం.1068017759, డోర్ నెం.16-36, 16-37, ఆర్.ఎస్.నెం.175లోని 510చ.గ.ల విస్తీర్ణపు యూనిట్ స్థలంగల ఆస్తి, స్థలం మరియు బిల్డింగ్ మొత్తం భాగం, సరిహద్దులు: తూర్పు: అడుసుమిల్లి వెంకట నారాయణ చౌదరికు చెందిన ఆస్తి, దక్షిణం: ఇన్నమూరి కోటేశ్వర రావుకు చెందిన ఆస్తి, పడమర: మున్సిపల్ బజార్, ఉత్తరం: మున్సిపల్ బజార్.
పై సరిహద్దులలోపు సైట్ యొక్క 17.00చ.గ.లు లేదా 14.21చ.మీ.ల ఈ 1/30వ విడదీయలేని ఉమ్మడి వాటాతో 510 చ.గ.లు.
2వ ఐటం: షెడ్యూల్-ఏ పై పేర్కొన్న డోర్ నెం.16-37-1లో చూపినట్లుగా పూర్తి సైట్‌లో నిర్మించిన "సాయి క్రిష్ణ రెసిడెన్సీ" లోనిమొదటి అంతస్తులోగల ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్1. సరిహద్దులు: తూర్పు: ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్6, దక్షిణం: ఒపెన్ టు స్కై, పడమర: ఒపెన్ టు స్కై, ఉత్తరం: ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్2.
ఈ సరిహద్దులలోపు "సాయి క్రిష్ణ రెసిడెన్సీ" లో మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం.ఎఫ్ఎఫ్1 యొక్క పార్కింగ్ ఏరియా మరియు 183చ.అ.ల ఉమ్మడి ఏరియా, 610.46చ.గ.ల ప్లింత్ ఏరియా అన్ని పరికరాలు, తలుపులు, కిటికీలు మొదలైనవి, అటాచ్డ్ లాట్రిన్ బాత్‌రూమ్‌లు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ డిపాజిట్ మరియు డ్రైనేజీ కనెక్షన్‌లో ఉమ్మడి హక్కులు, లిఫ్ట్,నీరు, ఉమ్మడి మెట్లు, ఉమ్మడి సౌకర్యాలు మరియు అన్ని సౌకర్యాలతో
నాన్ పర్ఫార్మింగ్ అసెట్ (ఎన్‌పిఏ) తేది: 05-12-2023 | డిమాండ్ నోటీసు తేది: 15-12-2023
బాకీపడిన మొత్తం: 12.12.2023 నాటికి చెల్లించాల్సిన బకాయిలు రూ.20,83,106/- (రూపాయలు ఇరవైలక్షల ఎనభైమూడు వేల ఒకవంద ఆరు మాత్రమే)
రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు/హామీదారులను ఇందుమూలంగా కోరునది ఏమనగా, ఈ నోటీసు యొక్క 60 రోజుల్లోగా పూర్తిగా పైన పేర్కొన్నట్లు తదుపరి వడ్డీతో డిమాండ్ చేసిన పై పేర్కొన్న మొత్తాలను చెల్లించగలరు, విఫలం చెందినచో, క్రింది సంతకందారు పై పేర్కొన్న సెక్యూరిటీస్‌ను స్వాధీనం చేసుకొనుటకు చట్టం క్రింద చర్యలను తీసుకొందురు. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం, ముందస్తు అనుమతి లేనిదే మీరు పై పేర్కొన్న సెక్యూరిటీస్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా బదిలీచేయుట నుండి నిషేధింపబడినారని దయచేసి గమనించగలరు.
తేది: 20-12-2023, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

సత్యమేవ జయతే
భారత ప్రభుత్వం
కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్ (C-PACE)
IICA బిల్డింగ్, 7వ అంతస్తు, ప్లాట్ పి-6,7,8, సెక్టార్-5, ఐఎంటి మనేసర్, గుర్గావ్, హర్యానా -122050.
ఇమెయిల్: roc.cpace@mca.gov.in
ఫారమ్ నెం.ఎస్‌టికె-6
బహిరంగ ప్రకటన
(కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248లోని సబ్-సెక్షన్ (2) మరియు సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీల రూల్ 7 (కంపెనీల రిజిస్టర్ నుండి కంపెనీల పేర్ల తొలగింపు) రూల్స్, 2016ను అనుసరించి)
పబ్లిక్ నోటీసు నెం.ROC/C-PACE/STK-2/248(2)/591 తేది: 11.12.2023
రిఫరెన్స్:
(1) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248 కింద విజయవాడ స్టేట్‌లో కంపెనీల 3 (మూడు) పేర్లను సమ్మె చేయడం లేదా తొలగించడం విషయంలో:

క్ర.సం.	వర్క్ ఐటం	CIN	కంపెనీ పేరు
1)	AA6120949	U74999AP2014PTC095066	పెట్‌బజార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
2)	AA6219943	U85110AP1997PTCO27388	కాకాని హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్
3)	AA6132385	U74999AP2018PTC108022	మెల్డోక్ హెల్త్‌కేర్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్

(2) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 248(2) కింద కంపెనీల రిజిస్ట్రార్ తమ పేరు(ల)ను కంపెనీల రిజిస్టర్ నుండి తీసివేయడానికి పైన పేర్కొన్న కంపెనీల నుండి దరఖాస్తులను స్వీకరించారని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. వారు విలీనం చేసిన ఒకసంవత్సరంలోపు వ్యాపారాన్ని ప్రారంభించడంలో విఫలమయ్యారు లేదా కంపెనీ(లు) ఆర్థిక సంవత్సరాలకు ముందు రెండు సంవత్సరాల పాటు ఎటువంటి వ్యాపారం లేదా కార్యకలాపాలను కొనసాగించడం లేదు మరియు ఏదీ చేయలేదు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 455 ప్రకారం డార్మెంట్ కంపెనీ స్థితిని పొందడం కోసం దరఖాస్తు(లు) లేదా మెమోరాండమ్‌కు కంపెనీ(లు) డార్మెంట్ కంపెనీ/సభ్యుల హోదాను పొందడం కోసం వారు సబ్‌స్క్రిప్షన్‌ను చెల్లించలేదు. కంపెనీని విలీనం చేసే సమయంలో చెల్లించడానికి చేపట్టబడింది మరియు సెక్షన్ 10ఏ/లోని సబ్‌సెక్షన్ (1) కింద దాని విలీనం చేసిన నూట ఎనభై రోజులలోపు ఈ ప్రభావానికి సంబంధించిన డిక్లరేషన్ దాఖలు చేయబడలేదు/ ఏ వ్యాపారం లేదా కార్యకలాపాలను కొనసాగించలేదు, సెక్షన్ 12లోని సబ్-సెక్షన్ (9) ప్రకారం భౌతిక ధృవీకరణ తర్వాత వెల్లడైంది, కానీ దీని/వారు తమ రిజిస్ట్రేషన్‌ను కంపెనీలుగా కొనసాగించడానికి ఇష్టపడరు మరియు కంపెనీల రిజిస్టర్ నుండి దాని/వారి పేర్లను తీసివేయమని/స్ట్రైక్ చేయాలని అభ్యర్థించారు.
(3) తదనుగుణంగా, కంపెనీల రిజిస్ట్రార్ పైన పేర్కొన్న కంపెనీల పేర్లను కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించాలని లేదా కొట్టివేయాలని ప్రతిపాదించారు.
(4) ప్రతిపాదిత తొలగింపు లేదా కంపెనీల పేరును కంపెనీల రిజిస్టర్ నుండి తొలగించడాన్ని వ్యతిరేకించే ఎవరైనా వ్యక్తి ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి ముప్పై రోజులలోపు పైన పేర్కొన్న కార్యాలయ చిరునామాకు అతని లేదా ఆమె అభ్యంతరాన్ని పంపవచ్చు.
(హరిహర సాహూ)
రిజిస్ట్రార్
సెంటర్ ఫర్ ప్రాసెసింగ్ యాక్సిలరేటెడ్ కార్పొరేట్ ఎగ్జిట్
cbc 07123/11/0254/2324

ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది వేతనాలు వెంటనే చెల్లించాలి

- లేనిపక్షంలో 26న భవిష్యత్ కార్యాచరణ : జెఎసి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలను వెంటనే చెల్లించాలని ఎపి నేషనల్ హెల్త్ మిషన్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎపిఎన్‌హెచ్‌ఎంజెఎసి) ప్రకటించింది. డిసెంబరు 20వ తేదీ వచ్చినా ఇంతవరకు వేతనాలు ఇవ్వలేదని పేర్కొంది. వారిపై ప్రభుత్వ వైఖరి ఏమిటో అర్థం కావడం లేదని, దీంతో వారందరూ ఆందోళనలో ఉన్నారని పేర్కొంది. సిఎం జగన్ ప్రతిపక్షంలో ఉండగా చేపట్టిన పాదయాత్ర, అనంతరం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని వారు తెలిపారు. ఇచ్చిన హామీని నాలుగున్నరేళ్లు గడిచినా అమలు చేయకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. గతంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు మినిమం టైం స్కేల్ కోసం చేపట్టిన పోరాటం అనంతరం జెఎసి నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపి పలు హామీలు ఇచ్చిందని, వాటినీ అమలు చేయలేదని జెఎసి నాయకులు పేర్కొన్నారు. ఇప్పటికే ఒప్పంద, పొరుగుసేవల సిబ్బంది తమ డిమాండ్లు నెరవేర్చాలని సమ్మెలోకి వెళ్లారని, వారందరికీ జెఎసి తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సిఎం జోక్యం చేసుకుని వెంటనే సమస్యను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈ నెల 26న విజయవాడలో జరిగే జెఎసి రాష్ట్ర సమావేశంలో కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.

ఆర్‌టిసి బస్సు బోల్తా

- ఇద్దరు మృతి

ప్రజాశక్తి- మండవల్లి/కైకలూరు(ఏలూరు జిల్లా)

ఆర్‌టిసి బస్సు అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి ఆ పక్కనే ఉన్న పంట కాలువలో బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఏలూరు జిల్లా మండవల్లి మండలం కాకతీయ నగర్ వద్ద బుధవారం జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి పోలీసులు, బస్సు ప్రయాణికుల కథనం ప్రకారం... ఏలూరు డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు సుమారు 65 మంది ప్రయాణికులతో ఏలూరు నుంచి నరసాపురానికి ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌గా బయలుదేరింది. కైకలూరు శివారులో మండవల్లి మండలం కాకతీయనగర్ వద్ద ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేస్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ క్రమంలో బస్సు అదుపు తప్పి పక్కనే ఉన్న పంట కాలువలో బోల్తా పడింది. ఈ సంఘటనలో కాకతీయ నగర్‌కు చెందిన మోటార్ సైకిలిస్ట్ కేతా అర్జున్‌రావు (60) అక్కడికక్కడే మృతి చెందారు. బస్సు చక్రాల కింద నలిగి ఆయన దేహం నుజ్జునుజ్జయింది. ఈ ఘటనతో బస్సులో ఉన్న ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. బిగ్గరగా కేకలువేస్తూ వణికిపోయారు. బస్సులో ఉన్న మండవల్లి మండలం భైరవపట్నం గ్రామానికి చెందిన చింతాడ శ్రీదేవి (50) ఊపిరాడక మృతి చెందారు. మరో ఆరుగురికి గాయాలయ్యాయి. ప్రయాణికులు ప్రాణభయంతో బస్సు అద్దాలను పగలగొట్టుకుని బయటకు వచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సాయంతో బస్సును బయటకు తీశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

అదనంగా 1600 మెగావాట్ల ఉత్పత్తి

- విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



ఈ ఏడాది అదనంగా 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. ఇంధనశాఖ అధికారులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందించడంలో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే రాష్ట్రం ముందుందని తెలిపారు. పగటిపూట తొమ్మిది గంటల విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. పీక్‌లోడ్ అవసరాల కోసం పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల ద్వారా అదనపు విద్యుత్ ఉత్పత్తికి కృషి చేస్తున్నామని తెలిపారు. దీని ద్వారా ఇతర రాష్ట్రాలకు విద్యుత్ అందించే పరిస్థితి వస్తుందని వివరించారు. వ్యవసాయానికి పగటిపూట నాణ్యమైన విద్యుత్ కోసం 200 మెగావాట్ల విద్యుత్‌ను యూనిట్ రూ.2.49 ధరతో తీసుకునేందుకు సెకితో ఒప్పందం చేసుకున్నామని తెలిపారు. అలాగే విద్యుత్ కనెక్షన్ కోసం వస్తున్న దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే క్లియర్ చేయాలని తెలిపారు. డిస్కమ్‌ల పరిధిలో పంపిణీ నష్టాలు తగ్గించే చర్యలు తీసుకోవా లన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలతో ఎదురవుతున్న సమస్యను పరిష్కరించేందుకు సబ్‌స్టేషన్ల స్థాయిలో ఏర్పాటు చేసిన కమిటీలతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో జెన్‌కో ఎమ్‌డి, ట్రాన్స్‌కో జెఎండి చక్రధర్‌బాబు, డిస్కమ్ సిఎండిలు పృధ్వీతేజ్, సంతోష్‌రావు, పద్మాజనార్ధన్‌రెడ్డి, ఇంధనశాఖ సంయుక్త కార్యదర్శి బిఎవి కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌టిటిపిఎస్ 8వ యూనిట్లో విద్యుత్ ఉత్పత్తి

ఇబ్రహీంపట్నంలో డాక్టర్ నార్ల తాతారావు థర్మల్ విద్యుత్ కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఎనిమిదో యూనిట్లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేశారు. దీంతో ఎపి జెన్‌కో ఉత్పత్తి సామర్థ్యం 8789 మెగావాట్లకు పెరిగింది. రాష్ట్ర డిమాండులో 55 నుండి 60 శాతంఉత్పత్తి చేసేస్థాయికి జెన్‌కో చేరింది.

AXIS BANK LIMITED
5-2-183/184, మోడీ స్క్వేర్, 3వ అంతస్తు, ఆర్.పి.రోడ్, సికింద్రాబాద్ శాఖ.
స్వాధీనతా ప్రకటన రూల్8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)
ఏదైతే, క్రింది సంతకందారు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, రిటైల్ అసెట్ సెంటర్, 5-2-183/184, 3వ అంతస్తు, ఆర్.పి.రోడ్, సికింద్రాబాద్ శాఖ, యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, దిగువ రుణగ్రహీతలను సదరు రుణఖాతాకు ఎదురుగా పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా డిమాండ్ నోటీసులును జారీచేశారు.

క్ర. సం.	దరఖాస్తుదారు/సహ-దరఖాస్తుదారు/హామీదారులు పేరు/ఖాతా నం.	బకాయి రూ.లలో	ఆఫర్‌చేసిన ఈక్విటేబుల్ తాకట్టుపెట్టిన ఆస్తి
1	1. 1. శ్రీ రాజనాల చంద్ర శేఖర్ (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ రాజనాల ఆంజనేయులు, నివాసం: ఫ్లాట్ నం.288/289, ఫ్లాట్ నం.జి-4, అల్లాడ సువర్ణ లీలా ఎంక్లేవ్, సర్దార్ పటేల్ నగర్, వేంకటేశ్వర స్వామి టెంపుల్ వెనుక, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500085. మరియు: శ్రీ రాజనాల చంద్ర శేఖర్ (దరఖాస్తుదారు), మెసర్స్ సమృద్ధి కార్పొరేట్ సర్వీసెస్ యొక్క యజమాని, కేరాఫ్ ఫ్లాట్ నం.29, 30&31, షాపు నం.107, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ నగర్, కెబిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072. 2. శ్రీమతి రాజనాల కృష్ణ తులసి (సహ-రుణగ్రహీత), భర్త శ్రీ రాజనాల చంద్రశేఖర్, నివాసం: ఫ్లాట్ నం.288/289, ఫ్లాట్ నం.జి-4, అల్లాడ సువర్ణ లీలా ఎంక్లేవ్, సర్దార్ పటేల్ నగర్, వేంకటేశ్వర స్వామి టెంపుల్ వెనుక, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500085. ఆస్తి చిరునామా: శ్రీ రాజనాల చంద్ర శేఖర్ (దరఖాస్తుదారు), తండ్రి రాజనాల ఆంజనేయులు, నివాసం: ఫ్లాట్ నం.ఎఫ్3, 1వ అంతస్తు, దివ్య బాలాజీ టవర్స్, డోర్ నం.76-13-1ఎ/3ఎ, ఆర్.ఎస్.నం.48/24ఎ, భవానిపురం, విజయవాడ, కృష్ణా జిల్లా-520012. లోన్ నం.: ఎల్‌పిఆర్073304275151, 13(2) నోటీసు తేది: 12.04.2023, 13(4) నోటీసు తేది: 20.12.2023	19.12.2023 నాటికి బకాయి మొత్తాలు రూ.22,23,433/- (రూపాయలు ఇరువై రెండు లక్షల ఇరువై మూడు వేల నాలుగు వందల ముప్పై మూడు మాత్రమే) ఈ మొత్తాలు 19.12.2023 నాటికి వడ్డీతోకలిపి దానిపై ఆస్తుల అమ్మకం మరియు చెసిన సదరు వ్యయాలుతోకలిపి తదుపరి వడ్డీ, ఖర్చులు& ఇతర వ్యయాలతో పాటు 20.12.2023 నుండి దానిపై తదుపరి వడ్డీతోసహా.	ఎస్‌ఆర్‌ఓ- విజయవాడ సమక్షంలో పత్రం నం.2489/2013 గల రిజిస్టర్డు గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ ఆధారంగా శ్రీ రాజనాల చంద్ర శేఖర్, తండ్రి శ్రీ రాజనాల ఆంజనేయులు పేరున ఉన్న, కృష్ణా జిల్లా, విజయవాడ, భవానిపురం వద్దగల సర్వే నం.48/2ఎ మరియు 48/2బి లో ఆవరణ నం. 76-13-1ఎ/3ఎ పై 1008.0చ.గ.లు లేదా 842.82చ.మీ.ల విడదీయలేని ల్యాండ్ విస్తీర్ణంతోపాటు 660చ.అ.ల నిర్మాణ ఏరియా కలిగియున్న "దివ్య బాలాజీ టవర్స్" యొక్క మొదటి అంతస్తులో నివాసిత ఫ్లాట్ నం.03 యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఫ్లాట్ యొక్క సరిహద్దులు: ఉత్తరం: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఒపెన్ టు స్కై, తూర్పు: ఫ్లాట్ నం.2, పడమర: లిఫ్టు& ఫ్లాట్ నం.4.

అను వారిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొనబడిన పై పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది. రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు పై పేర్కొన్న తేదీన ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు పై వివరించిన ఆస్తులను స్వాధీనంచేసుకున్నారు.
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తులతో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తులతో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ కు పై నోటీసులో పేర్కొనబడిన రుణ మొత్తాలను తదుపరి వడ్డీ, దానిపై ఇతర వ్యయాలతోసహా తిరిగి చెల్లించుటకులోబడి ఉంటుంది. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, షార్ఫసీ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ 8 యొక్క నియమాలను రుణగ్రహీత శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.
తేది: 20.12.2023, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్
సిఐఎన్: U67100MH2007PLC174759
రిటైల్ సెంట్రల్ & రిజిష్టర్డు ఆఫీసు: ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలిన, ముంబయి-400098.
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") యొక్క రూల్ 9(1)తో చదువబడే రూల్ 8(5)&(6)ల ప్రకారం, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద హామీచూపిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
ఇవ్వబడిన కాలంలో స్పష్టంగా పేర్కొన్న వివిధ ట్రస్టుల ట్రస్టీగా దీని సమార్థ్యం మేరకు ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్‌కు సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క ఆర్థిక సదుపాయాలు అసైన్‌చేయబడినవి. సదరు అసైన్‌మెంట్ అనుసరించి, ఇఏఆర్‌సి అసైనర్‌లోకి అడుగుడినాది మరియు సెక్యూర్డ్ క్రెడిటర్‌గా దీని హక్కులను వినియోగిస్తుంది. ఇఏఆర్‌సి, సెక్యూర్డ్ క్రెడిటర్‌గా, దీని సామర్థ్యం మేరకు, షార్ఫసీ యాక్ట్ యొక్క 13(4) క్రింద మరియు దాని క్రింది రూల్స్ క్రింద దిగువ హామీ చూపిన సెక్యూర్డ్ అసెట్స్‌ను స్వాధీనంచేసుకొన్నది. ఇందుమూలంగా రుణగ్రహీతలు మరియు సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత మరియు హామీదారులకు 30 రోజుల ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన హామీచూపిన స్థిరాస్తులు సెక్యూర్డ్ క్రెడిటర్ పేరున తాకట్టుపెట్టబడినవి, సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి (ఎఓ) ద్వారా భౌతిక స్వాధీనంచేసుకొబడి, రుణగ్రహీత మరియు హామీదారు నుండి ఇఏఆర్‌సి ద్వారా స్వీకరించిన ఏవేని సొమ్ము కొరకు తీసివేసిన తదుపరి వడ్డీ మరియు ఇతర వ్యయాలు/ఖర్చులతోసహా ఇఏఆర్‌సికి అందు పేర్కొనబడిన దిగువ బాకీయున్న మొత్తాలను రికవరీచేయుట కొరకు "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అది అక్కడ అలాగే" ప్రాతిపదికన విక్రయించబడుతుంది. ప్రతి ఆస్తి కొరకు రిజర్వు ధర మరియు ధరావత్తు డిపాజిట్ ఇందు దిగువ పేర్కొనబడినవి.
వేలం కొరకు పెట్టిన సెక్యూర్డ్ అసెట్ వివరాలు:

క్ర. సం.	రుణ ఖాతా నం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు	ట్రస్ట్ పేరు	బ్యాంకు & బ్రాంచి పేరు, రుణఖాతా నంబరు & ఐఎఫ్ఎస్‌సి కోడ్	20.12.2023 నాటికి బకాయి వున్న మొత్తాలు రూ.లలో	రిజర్వు ధర (రూ.లలో)	ధరావత్తు (ఇఎండి) రూ.లలో	వేలం తేది & సమయం	స్వాధీనం విధానం
2	6600002157/PHFL	1. కిషన్ కాంత్ దత్ ("రుణగ్రహీత") 2. శ్రీమతి రాజ్య లక్ష్మి మధ్ధి ("సహ-రుణగ్రహీత"), 3. శ్రీ మని దుత్త ("సహ-రుణగ్రహీత"), 4. శ్రీ శివ రామవర ప్రసాద్ దత్త ("సహ-రుణగ్రహీత")	ఇఏఆర్‌సి ట్రస్ట్‌ఎస్‌సి 477	ICICI Bank Ltd Nariman Point 000405135291 ICIC0000004	Rs. 1,20,61,346.62	Rs. 65,00,000/-	Rs. 6,50,000/-	23.01.2024 At 2:0 0PM.	భౌతికం

తాకట్టుపెట్టిన ఆస్తి వివరణ: కృష్ణా జిల్లా, కనుమోలు ఎస్.ఆర్.ఒ.బాపులపాడు మండలం, పెరికేడు గ్రామ పంచాయతి, కనుమోలు గ్రామం, ఆర్.ఎస్.నం: 495/2,3, విస్తీర్ణం 542చ.గ.లుగల ప్లింత్ ఏరియాతో 1572.78చ.గ.ల ఆర్‌సిసి రూఫ్ బిల్డింగ్ డోర్ నం: 2-44. సరిహద్దులు: తూర్పు: మచిలిపట్నం కల్లూర్ రోడ్, దక్షిణం: ఉమ్మడి బాట, పడమర: బి-షెడ్యూలు ఆస్తి యొక్క 2వ ఐటెం. ఉత్తరం: ఉమ్మడి బాట.
వేలం ప్రక్రియకు చెందిన ముఖ్యమైన సమాచారం:

1	డ్రాఫ్టులన్నీ కూడా ముంబయి వద్ద చెల్లుబడునట్టుగా పై పేర్కొన్న ట్రస్ట్ పేరున తీయవలెను.	
2	ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది	వేలం తేదీకి ముందు 1 రోజున స్వీకరించబడును
3	బిడ్స్ సమర్పించుట కొరకు ప్రదేశం	1వ అంతస్తు, ఇడెల్‌వీస్ హౌస్, ఆఫ్ సిఎస్‌టి రోడ్, కలిన, ముంబయి-400098
4	వేలం ప్రదేశం (వేలం కొరకు వెబ్‌సైట్)	ఇ-వేలం (https://auction.edelweissarc.in)
5	ఫోన్ నం.లతో సంప్రదించాల్సిన వ్యక్తుల పేర్లు	18002666540
6	ఆస్తి పరిశీలించు తేది& సమయం	ముందస్తు అనుమతి ప్రకారం

అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& నిబంధనల కొరకు, దయచేసి ఇఏఆర్‌సి యొక్క వెబ్‌సైట్ అనగా., https://auction.edelweissarc.in లో ఇవ్వబడిన లింకును రెఫర్‌చేయండి.
ప్రదేశం: ముంబయి
తేది: 20.12.2023
సం/- అధీకృత అధికారి
ఇడెల్‌వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున
Edelweiss Asset Reconstruction

సంపాదకీయం

అప్రమత్తత అవసరం

జెఎన్.1 కోవిడ్ సబ్ వేరియంట్ దేశంలో విస్తరిస్తోందన్న వార్త కలకలం రేపుతోంది. అయితే, బుధవారం నాటికి ఈ వేరియంట్‌కి సంబంధించి దేశంలో 21 కేసులే ఉన్నాయని, వాటిలో 19 మంది, గోవా రాష్ట్రంలోను, మహారాష్ట్ర కేరళల్లో చెరొకరు చొప్పున బాధితులున్నట్లు కేంద్ర ఆరోగ్య మంత్రి స్పష్టం చేయడంతో జనం ఊపిరి పీల్చుకున్నారు. కాని, కోవిడ్-19 రెండవ దశ విజృంభణ నాటి పరిస్థితులను గుర్తు చేసుకుంటే ఆ మహమ్మారిని ఎదుర్కోవడానికి ప్రజలు, ప్రభుత్వాలూ కృషి చేయాల్సిన ఆవశ్యకత స్పష్టమవుతుంది. ఉదాశీనతకు పాల్పడకుండా పాలకులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. బుధవారం నాడు కోవిడ్ కొత్త కేసులు 614 నమోదైనాయని, గత మే 21 తరువాత ఇదే అత్యధిక సంఖ్యని కేంద్ర మంత్రి పేర్కొనడం అప్రమత్తత ఎంత అవసరమో విదితం చేస్తోంది. గడచిన రెండు వారాల్లో 16 మంది కోవిడ్ బాధితులు మరణించినా వారు ఇతర వ్యాధులతో బాధపడుతున్నవారేనని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ జెఎన్.1ను వేరియంట్ ఆఫ్ ఇంటరెస్ట్‌గా వర్గీకరించింది. ప్రస్తుతం ప్రజారోగ్య పరంగా ఈ వేరియంట్ వల్ల స్వల్ప ప్రభావమే ఉంటుందని మంగళవారంనాడు ప్రకటించింది. అయితే, ఉత్తరోత్తరా ఈ వేరియంట్ జన్యుపరమైన మ్యుటేషన్‌కు గురియై వేగంగా విస్తరించగలిగే శక్తిని పొందడం, వ్యాక్సిన్‌లకు లొంగకుండా పోయే పరిస్థితి కూడా ఏర్పడే ప్రమాదం ఉండవచ్చు కనుక ప్రపంచవ్యాప్తంగా దాని ప్రభావాన్ని పరిశీలిస్తుండాలి. ప్రస్తుత వ్యాక్సినత్లో జెఎన్.1 నుండి రక్షణ పొందవచ్చునని డబ్ల్యుటిఓ పేర్కొంది. కాబట్టి అనవసర భయాలకు పోకుండా జాగ్రత్తగా ఉండాల్సిందే.

కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడంలో దేశంలోనే ఆదర్శవంతమైన కృషి చేసిన ఘనమైన చరిత్ర కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వానికుంది. అయినా జెఎన్.1 గురించిన వార్తలు వచ్చిన వెంటనే ఏదో అయిపోతోందన్న చందంగా అక్కడి యుడిఎఫ్ కూటమి, బిజెపి దుష్ప్రచారానికి దిగడం, కార్పొరేట్ మీడియా వారికి వంత పాడడం దారుణం. కానీ కేరళ ఆరోగ్య మంత్రి వాస్తవ వివరాలు ప్రకటించడమేగాక సాక్షాత్తూ కేంద్ర ప్రభుత్వ నివేదికలే ఆ రాష్ట్రంలో కేవలం ఒక్క కేసు గుర్తించగా, బిజెపి పాలిత రాష్ట్రాల్లో 20 కేసులున్నట్లు పేర్కొనడంతో విమర్శకుల గొంతులో పచ్చి వెలక్కాయ పడింది. ఏమైనా వైరస్ వ్యాప్తి చెందకుండాను సోకినా సమర్థవంతమైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలి. క్రిస్మస్, నూతన సంవత్సరాది, ఆ తరువాత వచ్చే సంక్రాంతి వంటి సందర్భాల్లో ప్రజలు పెద్ద ఎత్తున గుమికూడవచ్చు. అటువంటి సందర్భాల్లోనే వైరస్ వ్యాప్తి జరిగిందని గతానుభవాలు చెబుతున్నాయి. కాబట్టి సంతోషాలను మానుకోనక్కరలేదు కానీ మాస్క్‌లు వాడడం, సామాజిక దూరాన్ని పాటించడం, వ్యక్తిగత పరిశుభ్రతతో మెలగడం ఎంతో అవసరం. అదే అందరికీ రక్ష! ప్రజల్లో ఆ చైతన్యాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, సంస్థలు పూనుకోవాలి.

దేశమంతటా మంగళవారంనాడు 772 పరీక్షలు మాత్రమే చేశారు. ఆ సంఖ్య భారీగా పెరగాలి. తగినన్ని ఆర్‌టిపిసిఆర్ కిట్లను సమకూర్చుకోవాలి. అవసరమైనన్ని టీకా డోసులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఉచితంగా సరఫరా చేయాలి. ఈలోగా వైరస్ విజృంభిస్తే అవసరానికి తగిన విధంగా ప్రభుత్వ ఆసుపత్రులలో ఐసియు, ఆక్సిజన్ బెడ్లు, ఇతర సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికపై రాష్ట్ర సర్కారు ఏర్పాటు చేయాలి. కరోనా రెండవ దశలో ప్రజలెదుర్కొన్న దుస్థితి పునరావృతం కారాదు. కేంద్ర ప్రభుత్వం నుండి టీకాలు, నిధులను సాధించడంతోపాటు రాష్ట్రంలో వైద్య మౌలిక సౌకర్యాల కల్పన, మందుల సరఫరా, డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బంది నియామకాల వంటివి చేపట్టవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. ఆ దిశగా కార్యాచరణకు సర్కారు సన్నద్ధం కావాలి. ప్రజలూ అప్రమత్తంగా ఉండాలి.

మహనీయుల మాట

భిన్నాభిప్రాయాలు లేకుండా సజీవమైన, శక్తివంతమైన ఉద్యమం వుండదని నా విశ్వాసం. సర్వ సంపూర్ణమైన ఏకాభిప్రాయం శ్మశానంలో మాత్రమే సాధ్యమౌతుంది.

- జోసెఫ్ స్టాలిన్

విశ్లేషణ

దయనీయ పరిస్థితులపై గ్రామీణ శ్రామికుల సమరశీల పోరాటాలు

సాగుదారుల కన్నా వ్యవసాయ కార్మికుల సంఖ్య పెరగడంతో కూలీ డబ్బులపై ఆధారపడడం మరింత ఎక్కువైంది. సాధారణంగా, వీరికి ప్రభుత్వాలు కనీస వేతనాలు ప్రకటించవు. ఒకవేళ ప్రకటించినా చాలా తక్కువగా వుంటాయి, అంతకంటే పెద్ద సమస్య ఏమిటంటే, వీరికి కనీస వేతనాలు అమలు చేసే వ్యవస్థ ఏదీ లేకపోవడం. ఫలితంగా, వ్యవసాయ కార్మికుల వాస్తవ వేతనాలు కాలక్రమంలో పెరగకుండా పోయాయి.

విక్రమ్ సింగ్

వ్యవసాయ కార్మికులు-గ్రామీణ శ్రామికవర్గమైన వీరు భారతదేశంలో అత్యంత అట్టడుగు వర్గం. కట్టుబానిసలైన వ్యవసాయ కార్మికులు తమ ఉక్కు సంకెళ్ళ నుండి బంధ విముక్తులైనా ఆకలి, పెరుగుతున్న నిరుద్యోగమనే సంకెళ్ళలో ఇంకా బందీలుగానే మిగిలారు. వీరిలో చాలామంది భూమి లేని నిరుపేదలే. వారికి కేవలం తమ శ్రమను అమ్ముకోవడం మినహా జీవనం సాగడానికి ఎలాంటి ఇతరత్రా మార్గాలు వుండవు.

2011 జనాభా లెక్కల ప్రకారం, మొత్తంగా పెద్ద, ఒక మోస్తరు సాగుదారుల సంఖ్య 11,86,69,264గా వుండగా, వ్యవసాయ కార్మికుల సంఖ్య 14,43,29,833గా వుంది. కొనసాగుతున్న వ్యవసాయ సంక్షోభం లక్షలాదిమంది చిన్న, ఒక మోస్తరు రైతులను సాగు వదిలే పరిస్థితులకు నెట్టివేసింది. ఆ రకంగా వారు భూమిలేని వ్యవసాయ కార్మికులుగా మారిపోయారు. కేవలం రైతులే కాదు, చిన్న తరహా చేతివృత్తుల వారు కూడా తమ ఉపాధిని కోల్పోతున్నారు. వ్యవసాయ కార్మికులుగా పనిచేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఆర్థిక సంక్షోభం ఫలితంగా పారిశ్రామికాభివృద్ధి మందకొడిగా మారి, వీరికి ప్రత్యామ్నాయ గ్రామీణ లేదా పట్టణ ఉపాధి చూపించడంలో విఫలమైంది. సాగుదారుల కన్నా వ్యవసాయ కార్మికుల సంఖ్య పెరగడంతో కూలీ డబ్బులపై ఆధారపడడం మరింత ఎక్కువైంది. సాధారణంగా, వీరికి ప్రభుత్వాలు కనీస వేతనాలు ప్రకటించవు. ఒకవేళ ప్రకటించినా చాలా తక్కువగా వుంటాయి, అంతకంటే పెద్ద సమస్య ఏమిటంటే, వీరికి కనీస వేతనాలు అమలు చేసే వ్యవస్థ ఏదీ లేకపోవడం. ఫలితంగా, వ్యవసాయ కార్మికుల వాస్తవ వేతనాలు కాలక్రమంలో పెరగకుండా పోయాయి.

మహిళా కార్మికుల వేతనాలు మరీ తక్కువ

మహిళా వ్యవసాయ కార్మికుల వేతనాలు మరీ తక్కువగా వున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో అటువంటి పరిస్థితే వుంది. వ్యవసాయ కార్మికులు ఏకపక్షంగా రోజువారీ కూలీలపై పని చేయాల్సి వస్తోంది. కొంత అడ్వాన్స్ తీసుకోవడంతో గంటల తరబడి పని చేస్తున్నారు. వారిని దోపిడి చేసే స్థాయి ఇలా వుంది మరి. అంతకన్నా ఘోరమైన, దారుణమైన విషయం ఏమిటంటే, మహారాష్ట్ర, కర్ణాటకల్లో చెరకు తోటల్లో పనిచేసే మహిళా కూలీలు నెలసరి వచ్చిన సమయంలో కూలీ పోకుండా వుండేందుకు హిస్టరాక్టమీ (గర్భసంచి తొలగించుకోవడం) చేయించుకుంటున్నట్లు అనేక పరిశోధనలు, మీడియా వార్తల్లో వెల్లడైంది!!

సంక్షేమ పథకాల కుదింపుకు కుతంత్రాలు

అరకొర ఆదాయాలు, పెద్దఎత్తున నిరుద్యోగం నెలకొన్న ఇటువంటి పరిస్థితుల్లో, వ్యవసాయ కూలీల జీవితాలు కేవలం సాంఘిక సంక్షేమ పథకాలు, ప్రభుత్వ రంగ సంస్థల సామాజిక సంక్షేమ చర్యలపై ప్రధానంగా ఆధారపడి వున్నాయి. అయితే, మొత్తంగా ఈ సామాజిక సంక్షేమ భావన అనేది ఇటు భారత పెట్టుబడిదారులకు, అటు విదేశీ పెట్టుబడిదారులకూ ఇరువురికీ ఆమోదయోగ్యంగా లేదు. ప్రస్తుతం, బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలతో సామాజిక సంక్షేమ ప్రభుత్వమనే భావనే బలహీనమై పోతోంది. కేరళ రాష్ట్ర ప్రభుత్వాన్ని మినహాయిస్తే, మిగిలిన చోట్ల ఆరోగ్య, విద్యా రంగాలతో సహా మొత్తంగా ప్రభుత్వ రంగం పెద్ద ఎత్తున ప్రైవేటీకరించ బడుతోంది. ఫలితంగా మన ప్రస్తుత, భవిష్యత్ కాలమంతా ప్రమాదంలో పడుతోంది. మోడీ ఆయన ప్రభుత్వం ఈ సంక్షేమ పథకాలను ఉచితాలు అంటూ వ్యాఖ్యానించడం ద్వారా కించపరుస్తున్నారు. పైగా ఆ సంక్షేమ పథకాలను, చర్యలను కుదిస్తామని, అంతం చేస్తామని సంకేతాలు పంపుతున్నారు.

విద్య, ఆరోగ్యం, విద్యుత్ రంగాల ప్రైవేటీకరణతో, ప్రజా పంపిణీ వ్యవస్థను, ఇతర సామాజిక సంక్షేమ పథకాలను బలహీనపరచడంతో వ్యవసాయ కూలీలు ఈ సేవలకు కూడా డబ్బు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. గతంలో అయితే ప్రభుత్వాలే ఈ సేవలను అందించేవి. ఇవి వారి జీవితాలపై అదనంగా పెను భారాన్ని మోపుతున్నాయి. అనివార్యమైన, మౌలిక అవసరాలుగా మారిపోయాయి. తక్కువ ఆదాయ పరిస్థితులు నెలకొనడంతో రుణాలు లేదా అప్పులు అనేవి వారికి ఏకైక ప్రత్యామ్నాయంగా మారిపోయాయి. తమ దుర్భర పరిస్థితులను ఎదుర్కొనాలంటే ఇది తప్పనిసరై పోయింది. దారిద్ర్యం కారణంగా ఆత్మహత్య చేసుకోవడమా లేక రుణాలు తీసుకుని, వాటిని తిరిగి చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడడమా వీటిల్లో ఏదోకదాన్ని ఎంచుకునే పరిస్థితి నెలకొంది. 2014లో వ్యవసాయ కూలీల ఆత్మహత్యల నమోదును చేపట్టారు. ఆ సమాచారాన్ని బహిరంగంగా విడుదల చేశారు. 2014లో 5650 మంది రైతులు, 6710 మంది వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు నమోదయ్యాయి. అంటే ఎంత ఒత్తిడితో కూడిన పరిస్థితులు నెలకొన్నాయో, అందులో వారెలా జీవిస్తున్నారో తెలుస్తోంది. గతేడాది ఎన్‌సిఆర్‌బి గణాంకాల రపకారం, 5563 మంది వ్యవసాయ కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2014 నుండి మొత్తమ్మీద 40,685 మంది రైతు కూలీలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎ) ఒక్కటే వ్యవసాయ, గ్రామీణ కూలీలకు ఏకైక ఆశాకిరణంగా వుంది.

గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత నిరుపేద, అణచివేతకు గురైన వర్గాలు మనుగడ సాగించడానికి ఇది బాగా సాయపడింది. వాస్తవాలన్నీ ఈ రీతిన వున్నప్పటికీ, ఈ పథకాన్ని సమూలంగా నిర్మూలించేందుకు గత 9 ఏళ్ళుగా మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం చర్యలు తీసుకుంటూనే వుంది. డిమాండ్ గల ఈ ఉపాధి పథకాన్ని మోడీ ప్రభుత్వం బలహీనపరిచింది. ఆ పథకానికి అరకొర నిధులు కేటాయిస్తూ, తక్కువ కూలీ రేట్లు అమలు చేస్తూ, సామాజిక ఆడిట్ వ్యవస్థను దెబ్బ తీస్తూ, ఈ పథకానికి సంబంధించిన కూలీలు, స్థానిక అధికారులను నిరుత్సాహపరుస్తూ అన్నింటికంటే ముఖ్యంగా ఇటీవల (ఆన్‌లైన్‌లో) హాజరు నమోదు, (కులాల వారీగా) నిధులు కేటాయింపు, వేతనాల చెల్లింపు వ్యవస్థల్లో మార్పులు చేసింది. ఎంజిఎన్ఆర్ఇజిఎకు వరుసగా కేంద్ర బడ్జెట్‌ల్లో అరకొర నిధులు కేటాయించడం ద్వారా మోడీ ప్రభుత్వం ఈ పథకంపై నిరంతరంగా దాడి చేస్తూనే వుంది. వాస్తవానికి, మొత్తం బడ్జెట్ ప్రకారం చూసినట్లైతే ఎంజిఎన్ఆర్ఇజిఎకు జరిపిన కేటాయింపులు తగ్గిపోయాయి. 2013-14 ఆర్థిక సంవత్సరానికి మొత్తంగా బడ్జెట్‌లో ఎంఎన్ఆర్ఇజిఎ పథకానికి 1.98శాతం నిధులు కేటాయించారు. అదే ప్రస్తుత 2022-23 సంవత్సరానికి చూసినట్లైతే ఇది 1.85శాతంగా మాత్రమే వుంది.

ఈ చట్టంలోని సెక్షన్ 27 కింద కొన్ని రాష్ట్రాలకు బిజెపి ప్రభుత్వం నిధులను అందచేయకుండా నిలిపివేసింది. అవినీతిపై పోరాడేందుకు చేసే కృషి లేకుండా పోయింది. పనుల పర్యవేక్షణకు డ్రోన్ కెమెరాలను వినియోగించడంతో అవినీతిని అరికట్టేందుకు సాంకేతికతను అధికంగా ఉపయోగించడం ఆరంభమై, సామాజిక తనిఖీలు లేదా ఆడిట్‌లు నిరుత్సాహానికి గురవుతున్నాయి. మౌలికంగా, అవినీతిపై పోరాడే రాజకీయ సంకల్పం కొరవడింది. మొత్తంగా 34 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కేవలం ఆరింట్లో మాత్రమే 50శాతానికి పైగా గ్రామ పంచాయితీల్లో మాత్రమే ఎంజిఎన్ఆర్ఇజిఎ కింద చేయాల్సిన సామాజిక ఆడిట్ పూర్తయింది. వంద శాతమూ గ్రామ పంచాయితీల్లో ఆడిట్ పూర్తి చేసిన ఏకైక రాష్ట్రం కేరళ మాత్రమే.

41 శాతం కుటుంబాలకు ఎలాంటి భూమి లేదు

భూమిలో తమకు దక్కాల్సిన చట్టబద్ధమైన వాటాను పొందేందుకు భూమిలేని నిరుపేదలైన వ్యవసాయ కూలీలు వేచి చూస్తూనే వున్నారు. ఎన్ఎస్ఎస్ఓ సర్వేల డేటాను చూసినట్లైతే, గ్రామీణ ప్రాంతాల్లో 41 శాతం కుటుంబాలకు 2018-19లో ఎలాంటి వ్యవసాయ భూమి లేదు. అలాగే జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) డేటాను చూస్తే, 2015-16లో 47 శాతం పైగా గ్రామీణ కుటుంబాలు ఎలాంటి వ్యవసాయ భూమిని కలిగి లేవు. 2011 నాటి సామాజిక ఆర్థిక, కుల గణన (ఎస్ఇసిసి) ప్రకారం 56 శాతం గ్రామీణ కుటుంబాలు భూమిలేని నిరుపేదలుగానే వున్నాయి. భూమిలేని నిరుపేదల సంఖ్య 2018-19లో ఆంధ్రప్రదేశ్ (54.4 శాతం), బీహార్ (49.3 శాతం), పంజాబ్ (46.3 శాతం), తెలంగాణ(42.5 శాతం)గా వుంది. ఇటీవల కాలంలో ముఖ్యంగా నయా ఉదారవాద సంస్కరణల అమలు తర్వాత, భూ సంస్కరణల విషయంలో పరిస్థితి తిరగబడింది. దేశవ్యాప్తంగా భూమిలేని (0.01 హెక్టార్ల భూమి కన్నా తక్కువ కలిగివున్న) కుటుంబాల సంఖ్య ప్రస్తుత 35 శాతం నుండి 49 శాతానికి పెరిగింది.

వ్యవసాయ కూలీలు ఎలాంటి వనరులు లేక ఆర్థికంగా దోపిడీకి గురవ్వడమే కాకుండా, గ్రామీణ సమాజంలో అట్టడుగు అంచున వున్నారు. ఈ వ్యవసాయ కూలీల్లో ఎక్కువమంది ఎస్‌సి, ఎస్‌టి కమ్యూనిటీలకు చెందినవారే. వీరు అనేక రకాలైన అత్యాచారాలకు గురవుతుంటారు. మనుస్మృతి చెప్పిన చాతుర్వర్ణాల ప్రాతిపదిక కలిగిన ఈ ఫ్యూడల్ సమాజంలో సామాజిక అణచివేతకు గురవుతూ వుంటారు. బిజెపి పాలనలో హిందుత్వ, మనువాద శక్తులు పెరిగిపోవడంతో వారిపై దాడులు, వివక్ష అనేక రెట్లు పెరిగిపోయింది. వారికి కల్పించే రాజ్యాంగపరమైన రక్షణలు, హామీలు అమలు కావడంలేదు, బలహీనపడిపోయాయి.

ఇలాంటి పరిస్థితుల్లో తమ హక్కుల కోసం గ్రామీణ శ్రామికవర్గం పోరాడాలని కృతనిశ్చయానికి వచ్చింది. ఇటీవల కాలంలో వేతనాలు, భూమి, గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు కోసం, అలాగే సామాజిక సంక్షేమ పథకాల అమలు కోసం, కులాల పేరుతో జరిగే అత్యాచారాలకు, దారుణాలకు వ్యతిరేకంగా స్వతంత్ర సమరశీల పోరాటాలు జరపడం మనం చూస్తున్నాం. చారిత్రక రైతాంగ పోరాటాల్లో వారు భాగస్వాములయ్యారు. మతోన్మాదం, కార్పొరేట్ బంధానికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు సాగించే వర్గ ఐక్యతలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

/ వ్యాసకర్త వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత సహాయ కార్యదర్శి./

అంతర్జాతీయం

చైనాపై సామ్రాజ్యవాద నిరంతర వక్రీకరణలు !

చైనా జిడిపి వృద్ధి రేటు 2024లో 4.8 నుంచి 4.4 శాతానికి తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు తాజాగా పేర్కొన్నది. అక్కడి ఆర్థిక వ్యవస్థ బాగు చేయలేనంత దుస్థితిలో లేదని అమెరికా లోని నార్త్ వెస్టన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నాన్సీ క్వియాన్ చెప్పారు. ఓయిసిడి దేశాలైన స్వీడెన్, స్పెయిన్, ఇటలీ వంటి వాటితో పోలిస్తే యువతీ యువకుల్లో నిరుద్యోగం పెరుగుదల చైనాలో తక్కువని ఆమె అన్నారు. ఇటీవలి దశాబ్దాలలో సాధించిన ప్రగతితో పోల్చిచూస్తే తాజాగా చిన్నబోయినట్లు కనిపించవచ్చు తప్ప మరింకేమీ కాదని చెప్పారు. చైనా వాణిజ్య మిగులు పెరిగితే విదేశాల్లో ప్రతిగా రక్షణాత్మక చర్యలు పెరిగే అవకాశం ఉందని బాకోని విశ్వవిద్యాలయానికి చెందిన డేనియల్ గ్రోస్ చెప్పాడు.

ఎం. కోటేశ్వరరావు

సంస్కరణల బాట పట్టిన నాటి (1978) నుంచీ చైనా పరిణామాల గురించి ప్రతికూలంగా స్పందించక పోతే ప్రపంచ మీడియాకు రోజు గడవదంటే అతిశయోక్తి కాదు. ఆ ప్రచారం వారికి ఒక సినిమాలో చెప్పినట్లు అదో తుత్తి (తృప్తి)నిస్తోంది. కరోనా నిరోధానికి విపరీత కట్టుబాట్లతో చైనా కుప్పకూలి పోయిందని చెప్పి కొందరు సంతోషించారు. నమ్మినవారిని వెర్రి వెంగళప్పలను చేశారు. ప్రపంచ వాణిజ్య సంస్థ నమోదు చేసిన సమాచారాన్ని విశ్లేషిస్తే ప్రపంచ వస్తువుల ఎగుమతుల విలువ 2022లో 25 లక్షల కోట్ల డాలర్లు. దానిలో కేవలం పదకొండు పెద్ద ఎగుమతి దేశాల వాటా 12.8లక్షల కోట్లు. మిగతా దేశాలన్నింటిదీ 12.1 లక్షల కోట్లే. కరోనా నుంచి పూర్తిగా బయటపడ్డామని, దేశాన్ని తిరిగి అభివృద్ధి పట్టాల మీదకు ఎక్కించామని మన కేంద్ర ప్రభుత్వం, బిజెపి ఎంతగా చెప్పుకున్నా తొలి పదకొండు దేశాల జాబితాలో లేదు. చివరికి పదో స్థానంలో ఉన్న హాంకాంగ్ (చైనా) ప్రాంత ఎగుమతులు 609.9 బి.డాలర్లు కాగా మనవి 453.5 బి.డాలర్లు మాత్రమే. ప్రథమ స్థానంలో ఉన్న చైనా 3.6 లక్షల కోట్ల డాలర్ల మేర ఎగుమతి చేసింది. అంటే 14.4 శాతం వాటా కలిగి ఉంది. తరువాత ఉన్న అమెరికా 8.4 శాతం కలిగి ఉంది. 2009 నుంచి చైనా తన ప్రథమ స్థానాన్ని కొనసాగిస్తూనే ఉంది. దాన్ని అధిగమించి తెల్లవారేసరికి మన దేశాన్ని ముందుకు తీసుకుపోతామని నరేంద్ర మోడీ అండ్‌కో చెబుతున్నారు మరి!

ఇటీవలి కాలంలో తమ విదేశీ వాణిజ్యం తిరిగి పట్టాలకు ఎక్కటం ప్రారంభమైందని చైనా ప్రకటించింది. ఆగస్టు నుంచి తిరోగమనంలో ఉన్నది గతేడాది నవంబరుతో పోలిస్తే ఈ ఏడాది 1.2శాతం పెరిగిందని అధికారులు ప్రకటించారు. అమెరికాకు గత పద్నాలుగు నెలలుగా తగ్గుముఖం పట్టిన ఎగుమతులు కూడా 9.6శాతం అధికంగా ఉన్నాయి. డిసెంబరు పద్నాలుగవ తేదీన ఎకానమిస్ట్ పత్రిక "తన ఎగుమతి విజయాన్ని చైనా తక్కువ చేసి చూపుతోందా " అంటూ ఒక విశ్లేషణను ప్రచురించింది. గడచిన రెండు దశాబ్దాలలో తన వాణిజ్య మిగులును సబ్సిడీలుగా ఇచ్చి ఎగుమతులతో ఇతర దేశాల్లో ఉపాధిని హరించిందని, ఇప్పుడు విద్యుత్ కార్లను వేగంగా ఉత్పత్తి చేసిన తన వాణిజ్య భాగస్వాములను ఆందోళనకు గురి చేస్తోందని కూడా దానిలో పేర్కొన్నారు. చైనా వాణిజ్య మిగులు ఇప్పుడు 312 బిలియన్ డాలర్లుగా ఉందని చైనా విదేశీ మారక ద్రవ్య యంత్రాంగం (సేఫ్) పేర్కొన్న అంకెలు నిజమేనా అన్న సందేహాన్ని వెలిబుచ్చారు. అమెరికా విదేశీ సంబంధాల మండలికి చెందిన బ్రాడ్ సెట్సర్, ఆర్థిక వ్యవహారాల వ్యాఖ్యాత మాథ్యూ కెలిన్ అభిప్రాయాలను దానిలో ఉటంకించారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థను చూసినపుడు చైనా మిగులు ఎక్కువగా ఉన్నప్పటికీ నాటకీయంగా తక్కువ చేసి చూపుతున్నారని, విదేశీ ఆస్తుల నుంచి వచ్చిన రాబడి, ఎగుమతులను తక్కువగా చూపుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రకటించిన మిగులు కంటే రెండువందల బిలియన్ డాలర్లు ఎక్కువగా ఉంటాయని సెట్సర్ చెప్పాడు. చైనా నుంచి లెక్కల్లో చూపకుండా విదేశాలకు తరలుతున్న పెట్టుబడులను దాచి పెట్టేందుకు చూస్తున్న కారణంగానే తక్కువ చేసి చూపుతున్నారని వారు ఆరోపించారు. తక్కువ-ఎక్కువ ఏది చెప్పినా ఇతరులకు నష్టం ఏమిటి ? గడచిన ఆరు నెలల్లో తొలిసారిగా చైనా ఎగుమతులు పెరిగినందున అక్కడి ఫ్యాక్టరీలకు ఎంతో ఉపశమనం కలిగించిందని రాయిటర్స్ పేర్కొన్నది. ధరలు తగ్గించిన కారణంగా ఎగుమతులు పెరిగాయని, ఇలా ఎంతకాలం కొనసాగిస్తారని కొందరు అనుమానాలు వెల్లడించారు. ఎక్కువగా ఎగుమతులు ఎలక్ట్రానిక్ యంత్రాలు, కార్లు ఉన్నాయని, ఐరోపా, రష్యాలో ఉన్న గిరాకీ కారణంగా ఎగుమతులు ఇంకా పెరగవచ్చని భావిస్తున్నారు.

చైనా జిడిపి వృద్ధి రేటు 2024లో 4.8 నుంచి 4.4 శాతానికి తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు తాజాగా పేర్కొన్నది. అక్కడి ఆర్థిక వ్యవస్థ బాగు చేయలేనంత దుస్థితిలో లేదని అమెరికా లోని నార్త్ వెస్టన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ నాన్సీ క్వియాన్ చెప్పారు. ఓయిసిడి దేశాలైన స్వీడెన్, స్పెయిన్, ఇటలీ వంటి వాటితో పోలిస్తే యువతీ యువకుల్లో నిరుద్యోగం పెరుగుదల చైనాలో తక్కువ అని ఆమె అన్నారు. ఇటీవలి దశాబ్దాలలో సాధించిన ప్రగతితో పోల్చిచూస్తే తాజాగా చిన్నబోయినట్లు కనిపించవచ్చు తప్ప మరింకేమీ కాదని చెప్పారు. చైనా వాణిజ్య మిగులు పెరిగితే విదేశాల్లో ప్రతిగా రక్షణాత్మక చర్యలు పెరిగే అవకాశం ఉందని బాకోని విశ్వవిద్యాలయానికి చెందిన డేనియల్ గ్రోస్ చెప్పాడు. చైనా అనుసరిస్తున్న విధానాల కారణంగానే అక్కడ రియలెస్టేట్ బుడగ ఎప్పటి నుంచో తయారవుతున్నదని, ఇప్పుడు పేలిందని కొందరు చెబుతున్నారు. దానిలో భాగంగానే ఎవర్‌గ్రాండే కంపెనీ చెల్లింపుల సంక్షోభంతో అమెరికాలో దివాలా రక్షణ కోరింది. దీన్ని చూసి ఇంకేముంది చైనా మొత్తం దివాలా తీయనుందని ఊదరగొట్టారు. ఒక నిర్మాణ కంపెనీ చేతులెత్తేస్తే దానిలో లాభాల కోసం పెట్టుబడులు పెట్టిన వారు దెబ్బతింటారు. దాని దగ్గర ఉన్న భూములు, అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు ఎక్కడకూ పోవు. ప్రభుత్వం లేదా మరొక సంస్థ వాటిని పూర్తి చేస్తుంది. దేశాన్ని ముందుకు తీసుకుపోయేందుకు చైనా నిపుణులు అనేక ప్రయోగాలు చేశారు. పట్టణీకరణ వేగంగా పెరుగుతున్న పూర్వరంగంలో నిర్మాణ రంగంలో భారీ పెట్టుబడులను చైనా ప్రోత్సహించింది. ఇప్పుడు తలెత్తిన సంక్షోభం నుంచి పాఠాలు నేర్చుకుంటున్నది. 2010లో అక్కడ ఇళ్లు కొనే వయస్సులో ఉన్న జనాభా 20 కోట్ల మంది ఉంటే అది 2020 నాటికి 22 కోట్లకు చేరి అప్పటి నుంచి తగ్గుతున్నది. ఎవర్ గ్రాండే సమస్యలు కూడా ప్రారంభం అప్పుడే. 2030 నాటికి పదిహేను కోట్లకు తగ్గి తరువాత 2040 నాటికి 16 కోట్లకు పెరుగుతుందన్నది ఒక అంచనా కాగా 12 కోట్లకు తగ్గవచ్చన్నది మరొక అభిప్రాయం. ఒక కుటుంబంలో ఇల్లు కొంటే అది తరువాత తరాలకూ ఉంటుంది, అందువలన గిరాకీ ఎప్పుడూ ఒకేమాదిరి ఉండదు.

చైనా ఆర్థిక వృద్ధి గురించి ప్రపంచ బ్యాంకు ప్రధాన ఆర్థికవేత్తగా పని చేసిన డేవిడ్ దావోకుయి లీ, చైనా ఆర్థికవేత్త జస్టిన్ ఇఫు లిన్ వంటి వారు చెప్పిన అంచనాలు తప్పాయి. వారు చెప్పిందేమిటి? 2025 వరకు ఎనిమిది, అప్పటి నుంచి 2050 వరకు ఆరుశాతం చొప్పున ఆర్థిక వృద్ధి ఉంటుందని, అమెరికాకు మూడు రెట్లు అవుతుందన్నారు. కానీ జరిగిందేమిటి? 2011లో 9.6 శాతంగా ఉన్న వృద్ధి రేటు 2019 నాటికి ఆరుకు, తరువాత 4.5 శాతానికి తగ్గింది. యువ నిరుద్యోగుల పెరుగుదల గురించి వార్తలు రావటంతో ఇంకేముంది చైనా ఆర్థిక వ్యవస్థ కుప్ప కూలిపోతున్నదంటూ వాటికి ప్రతికూల భాష్యాలు వెలువడటంతో ప్రభుత్వం నెలవారీ సమాచార విడుదల నిలిపివేసింది. నిజానికి కూలిపోవాల్సి వస్తే ఐఎంఎఫ్ చెప్పినట్లుగా 2024లో అమెరికాలో ఈ ఏడాది 1.6, వచ్చే ఏడాది 1.1, అలాగే బ్రిటన్‌లో మైనస్ 0.3 -1, జర్మనీలో మైనస్ 0.1 -1.1 శాతాలుగా ఉంటాయని చెప్పగా చైనాలో అవి 5.2-4.5 శాతాలుగా ఉన్నాయి. అందువలన ఓయిసిడి దేశాలలో ఏళ్ల తరబడి 20 శాతంగా ఉన్న యువ నిరుద్యోగంతో పోలిస్తే చైనా గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కొందరు నిపుణులు చెబుతున్నారు. అన్ని దేశాల్లో పరిస్థితులు మారుతున్నాయి. మన దేశంలో ఒకనాడు బిఎ, బికాం, బిఎస్‌సి వంటి డిగ్రీలకు ఎంతో విలువ, తరువాత ఇంజనీరింగ్, ఇప్పుడు అదే ఇంజనీర్ల పరిస్థితి ఏమిటో, ఉపాధి దొరికిన వారికి ఇస్తున్న వేతనాలెంతో చూస్తున్నాము. నిరుద్యోగ సమస్యను పాలకుల దృష్టికి తెచ్చేందుకే తాము లోక్‌సభలో పొగబాంబులు వేసినట్లు దాడికి పాల్పడిన యువకులు చెప్పినట్లు వార్తలు. అదే నిజమైతే మనదేశంలో పరిస్థితి గురించి ఆలోచించాలి. ఐదు సంవత్సరాల నాటి కంటే నేడు యువ నిరుద్యోగుల సంఖ్య ఎక్కువ అన్నది వాస్తవం. సరైన లెక్కలు లేవు. ఉన్నవాటిని ప్రకటించకుండా మూసిపెడుతున్నారు గనుక వాస్తవాలు తెలియటం లేదు. ప్రస్తుతం చైనా ఉపాధి ఎక్కువగా ఉండే పరిశ్రమల నుంచి ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం ఉండే సంస్థలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సర్దుబాటుకు కొంత సమయం పడుతుంది. ప్రస్తుతం చైనా మీద అనేక దేశాలు వాణిజ్య యుద్ధం ప్రకటించి అమలు జరుపుతున్నాయి. అలాంటి పరిస్థితి మనకు గానీ, అమెరికా, ఐరోపా దేశాలకు లేదు. చైనా ఎదుర్కొంటున్న సవాళ్లు లేవు.

★



బాగుందయ్యా! బాగుంది!!

మీ మీడియాలు పాడుగాను
ఈ ప్రచారాలేంటిరా బాబోయ్

వైద్యమందక ఇంటాయన చనిపోతే
ధర్మాసుపత్రి సకాలంలో ఆదుకోని
ద్రోహంపై ఎలాంటి కోపమూ రాదా?
ఇంటాయన ఇన్సూరెన్స్ కట్టలేదని
టీవీల్లో రోజుకో రకమైన శోకండమా?
బంధం విలువ చూపే తీరు బాగుందయ్యా

ఏకె 47 రైఫిళ్ళతో దోమలు
ఒళ్ళంతా గాయాలు చేస్తుంటే
దోమతెరల సరఫరా కనుమరుగుపై
జరిగిన విద్రోహంపై అడగనే అడగరా?
ఏ కంపెనీ 'మస్కిటో నెట్' ఎంత గొప్పో
చెప్పడంపైనే టీవీల్లో గోలెత్తిస్తారా?

బియ్యంలో రాళ్ళూ పంపులో నీళ్ళూ
పళ్ళూడగొడుతుంటే కారణం చెప్పరా?
ద్రోహం మూలంపై మాటైనా మాట్లాడరా?
ఏ టూత్ పేస్టు వాడితే ఎంత గొప్పో
చెప్పిన మాట చెప్పకుండా చెవులకు చిల్లులా
అసలు టూత్ పేస్ట్ మందన్న గా...దేవుడ్రా?

అయ్య బాబోయ్! ఒళ్ళంతా పుళ్ళు చేసే
కార్పొరేట్ టీవీల్లో వాళ్ళ లాభాల చిట్కాలా?
ఇక మనిషి మనుగడ ఆ జైళ్ళ బందిఖానాలో
నిత్యం అదే యాడ్స్ గాయాల బతుకేనా?

- ఉన్నం వెంకటేశ్వర్లు

మీ వ్యాసాలు 5000 క్యారెక్టర్లు లేదా 700 పదాలు వుండాలి.
పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

26 నుంచి సమ్మెలోకి మున్సిపల్ కార్మికులు

- ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు నాలుగున్నరేళ్లు దాటినా పరిష్కారం చూపనందున తక్షణం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు ఈ నెల 26 నుంచి నిరవధిక సమ్మెలోకి పోతున్నట్లు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ తెలిపింది. మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనే డిమాండ్‌తో తమ సమస్యలను పరిష్కరించే వరకూ సమ్మెను కొనసాగిస్తామని తెలిపింది. బుధవారం విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, కార్యదర్శి బి ముత్యాలరావు, కోశాధికారి ఎస్ జ్యోతిబసు, రాష్ట్ర నాయకులు జి కృష్ణవేణి, టి తిరుపతమ్మ సమ్మె డిమాండ్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె ఉమామహేశ్వరరావు, నాయకులు జ్యోతిబసు, ముత్యాలరావుతో కలిసి మాట్లాడారు. అధికారంలోకి వస్తే మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ఆరు నెలల్లో రెగ్యులర్ చేస్తామని, వారం రోజుల్లో సిపిఎస్‌ను రద్దు చేస్తామని సిఎం జగన్ హామీ ఇచ్చారని అన్నారు. నాలుగున్నరేళ్లుగా మున్సిపల్ కార్మికులు హామీలను అమలు చేయాలని కోరుతున్నా ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 123 మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీలలో పారిశుధ్యం, ఇంజినీరింగ్ విభాగం, క్లాప్ డ్రైవర్లు దాదాపు 46 వేలమంది కనీస వేతనాలకు నోచుకోకుండా వెట్టిచాకిరీ చేస్తున్నారని తెలిపారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు వున్నా అమలు చేయడం లేదన్నారు. 11వ పిఆర్‌సి కమిషన్ సిఫార్సులను కూడా అమలు చేయకుండా ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను మోసం చేసిందని విమర్శించారు. అలాగే మున్సిపల్ కార్మికులకు ఇవ్వాల్సిన అలవెన్స్‌లను ఇవ్వడం లేదని తెలిపారు.

ఆప్కాస్‌లో వున్న ఉద్యోగులకు రిటైర్డు అయ్యాక ఎలాంటి బెనిఫెట్స్ చెల్లించకుండా ఇంటికి పంపుతున్నారని అన్నారు. మున్సిపల్ కార్మికులందరికీ గ్రాట్యూటీ ఇవ్వాలని కోరారు. అలాగే 2024లో జరిగే ఎన్నికలకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రాయబారాలు, ధర్నాలు, ప్రదర్శనలు, కలెక్టరేట్‌ల ముట్టడి లాంటి నిరసన కార్యక్రమాలతో ప్రభుత్వం దృష్టికి అనేక సందర్భాల్లో తీసుకెళ్లినా స్పందించనందునే తప్పని పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్తున్నామని తెలిపారు. న్యాయమైన డిమాండ్‌ల పరిష్కారానికి తాము చేసే పోరాటాలకు ప్రజలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలన్నారు. మున్సిపల్ కార్మికులు, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు అంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



సమ్మె డిమాండ్ల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

రైలు ఢీకొని 80 గొర్రెలు మృతి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం శివారు ఉండి రోడ్డు సమీపంలో పట్టాలు దాటుతున్న గొర్రెల మందను ఓ రైలు ఢీకొంది. దీంతో, 80 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. ఈ ఘటన బుధవారం చోటుచేసుకుంది. పట్టాలపై చెల్లాచెదురుగా మృతి చెంది తునాతునకలైన పడి ఉన్న గొర్రెలను చూసి గొర్రెల కాపరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా కొందరు మాంసం వ్యాపారులు మృతి చెందిన గొర్రెలను కారు చౌకగా కొనుగోలు చేసి తీసుకెళ్లారు. సుమారు రూ.15 వేలు విలువ చేసే ఒక్కో గొర్రెకు రూ.రెండు నుంచి రూ.మూడు వేలు మాత్రమే చెల్లించారు. ఈ సంఘటనపై ఎటువంటి ఫిర్యాదూ అందలేదని రైల్వే పోలీసులు తెలిపారు.

ఆలయాల పునరుద్ధరణకు సహకారం

- గవర్నరుకు ప్రభుత్వ సలహాదారు శ్రీకాంత్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రం నుంచి అందాల్సిన నిధుల సాయంతోపాటు పురావస్తుశాఖ అనుమతుల ద్వారా పురాతన ఆలయాలకు మరమ్మతులు చేసేందుకు సహకరించాలని దేవాదాయశాఖ ప్రభుత్వ సలహాదారులు జ్వాలాపురం శ్రీకాంత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్‌భవన్‌లో బుధవారం గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలో ద్రాక్షారామం, గుడిమల్లంతో పాటు పలు ఆలయాల పునరుద్ధరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనపై పురావస్తుశాఖ అనుమతులు లభించాల్సి ఉంటుందని, ఈ విషయంలో గవర్నర్ ప్రమేయం ఉంటే త్వరగా ఫలితం ఉంటుందని శ్రీకాంత్ పేర్కొన్నారు.

రెండో రోజూ పులివెందులలోనే సిబిఐ అధికారులు

ప్రజాశక్తి- పులివెందుల టౌన్ (వైఎస్ఆర్ జిల్లా)

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి సిబిఐ అధికారులు రెండో రోజూ బుధవారం పులివెందులలో పర్యటించారు. వివేకానందరెడ్డి పిఎ కృష్ణారెడ్డి అప్పటి విచారణ అధికారి రామ్‌సింగ్, వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డిలపై కేసు పెట్టారు. ఈ కేసుకు సంబంధించి వివరాలు కావాలని సిబిఐ అధికారులు పులివెందుల కోర్టులో దరఖాస్తు చేశారు. కోర్టు నుంచి గురువారం ఇందుకు సంబంధించిన పత్రాలను సిబిఐ అధికారులు తీసుకోవడానికి వచ్చినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి వివేకా పిఎ కృష్ణారెడ్డి తరుపున వాదిస్తున్న లాయర్ ఓబుల్ రెడ్డితో చర్చించినట్లు తెలుస్తోంది.

ఎస్‌సి, ఎస్‌టిలపై కేసులు ఉపసంహరణ

- సిఎంకు మంత్రుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

టిడిపి హయాంలో వివిధ ఆందోళనల సమయాల్లో ఎస్‌సి, ఎస్‌టిలపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ నేపథ్యంలో మంత్రులు మేరుగ నాగార్జున, ఆదిమూలపు సురేష్, ప్రభుత్వ సలహాదారు (సామాజిక న్యాయం) జూపూడి ప్రభాకర రావు బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ఎస్‌సిల పై చంద్రబాబు హయాంలో కేసులు పెట్టి వేధించారని, ఎస్‌సిలను తీవ్రంగా దెబ్బతీశారని అన్నారు. అంబేద్కర్ స్మృతి వనాన్ని సిఎం జగన్ ఏర్పాటుచేసి దళితుల ఆత్మగౌరవాన్ని మరింతగా పెంచారన్నారు.

జిడిపిలో తగ్గిన వ్యవసాయం వాటా

- 30 ఏళ్లలో 35% నుంచి 15 శాతానికి పతనం
- పెరిగిన సేవలు, పారిశ్రామిక రంగాలు
- మంత్రి అర్జున్ ముండ్రా వెల్లడి

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాగా ఉన్న వ్యవసాయ రంగం పరపతి క్రమంగా తగ్గిపోతోంది. కోవిడ్ సమయంలోనూ అన్ని రంగాలు విఫలం కాగా.. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు జిడిపికి మద్దతుగా నిలిచాయి. అయినా ప్రభుత్వాలు వ్యవసాయంపై చేస్తున్న నిర్లక్ష్యంతో ఆ రంగం జిడిపిలో క్రమంగా కీలక వాటాను కోల్పోతోంది. ఇందుకు కేంద్ర మంత్రి లోకసభకు ఇచ్చిన వివరణనే నిదర్శనం. "జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 1990-91లో 35 శాతంగా ఉంది. 2022-23లో 15 శాతానికి తగ్గింది. పారిశ్రామిక, సర్వీస్ సెక్టార్ వేగంగా వృద్ధి చెందడంతోనే వ్యవసాయ రంగం వాటా తగ్గింది. " అని లోక్‌సభలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండ్రా అన్నారు. ఉత్పత్తి పడిపోవడం వల్ల వ్యవసాయ రంగం వాటా తగ్గిపోలేదని.. పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్‌లో ఉత్పత్తులు వేగంగా పెరగడమే కారణమన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు గత ఐదేళ్లలో ఏడాదికి 4 శాతం చొప్పున వృద్ధి సాధించాయన్నారు.

వ్యవసాయానికి సంబంధించి కేవలం మన దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయన్నారు. గ్లోబల్ జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 4 శాతంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెంచడానికి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, వనరులను సమర్థంగా వినియోగించేందుకు ప్రభుత్వం వివిధ పథకాలు, సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. 2019 నుంచి పిఎం కిసాన్ కింద ఏడాదికి మూడు విడతల్లో ఎకరాకు మొత్తంగా రూ.6వేలు ఇస్తుందన్నారు. 11 కోట్ల మంది రైతులకు ఇప్పటి వరకు రూ.2.81 లక్షల కోట్లు అందించామన్నారు.

మార్కెట్లపై బేర్ పంజా

- సెన్సెక్స్ 931 పాయింట్ల పతనం

ముంబయి : అమ్మకాల ఒత్తిడితో మార్కెట్లు కుప్పకూలాయి. బుధవారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం వరకు సానుకూలంగా రాణించినప్పటికీ.. ఆ తర్వాత ఒక్క సారిగా పతనం వైపు మళ్లాయి. అన్ని రంగాల షేర్లు ఒత్తిడికి గురి కావడంతో చివరి రెండు గంటల్లో భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. తుదకు బిఎస్ఇ సెన్సెక్స్ 931 పాయింట్లు లేదా 1.3 శాతం క్షీణించి 70,506కు పడిపోయింది. ఇంట్రాడేలో 71,913-70,303 పాయింట్ల మధ్య కదలాడింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 303 పాయింట్లు కోల్పోయి 21,150 వద్ద ముగిసింది. దీంతో మార్కెట్లు 2023 అక్టోబర్ తర్వాత అతిపెద్ద ఒకరోజు నష్టాన్ని నమోదు చేశాయి. గత కొన్ని రోజులుగా భారీగా పెరిగిన సూచీలకు.. అంతర్జాతీయ ప్రతికూల అంశాలు అమ్మకాలకు పురిగొల్పాయని నిపుణులు పేర్కొంటున్నారు. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.18 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30 సూచీలో ఒక్క హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మినహా, నిఫ్టీ 50లో 46 స్టాక్స్ నష్టాలను చవి చూశాయి. టాటా స్టీల్, ఎన్‌టిపిసి, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్, ఎంఅండ్ఎం, ఎస్‌బిఐ, పవర్‌గ్రిడ్, టెక్ మహీంద్రా, ఎల్అండ్‌టి స్టాక్స్ అధికంగా నష్టపోయిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. నిఫ్టీలో మీడియా సూచీ 5.11 శాతం, పిఎస్‌యు బ్యాంకింగ్ సూచీ 4 శాతం, లోహ సూచీ 3.8 శాతం, రియాల్టీ 2.43 శాతం చొప్పున పతనమయ్యాయి.

గ్రాన్యూల్స్ ఇండియాకు అవార్డ్

హైదరాబాద్ : ప్రముఖ ఔషద ఉత్పత్తుల కంపెనీ గ్రాన్యూల్స్ ఇండియాకు మరో అవార్డు దక్కింది. బుధవారం హైదరాబాద్‌లో తెలంగాణ స్టేట్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ 2023 అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఎనర్జీ కన్సర్వేషన్ అవార్డ్ 2023లో గ్రాన్యూల్స్ ఇండియా ప్రథమ స్థానం గోల్డ్ అవార్డు గెలుచుకుంది. ఈ అవార్డ్‌ను చందన్ మిత్రా చేతుల నుంచి గ్రాన్యూల్స్ కంపెనీ ప్రతినిధులు ఇంజనీరింగ్ విభాగం జిఎం బంగారు బాబు భాగవతుల, ఎలక్ట్రికల్స్ ఎజిఎం చెల్లూరి వెంకటేశ్వర రావు అందుకున్నారు. సంస్థ గత వార్షిక సంవత్సరం 2022-23 లో 27.48 లక్షల యూనిట్ల విద్యుత్, కర్బన ఉద్గారాలను నివారించడంలో ఈ అవార్డ్‌ను దక్కించుకుంది.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, A.P.

FORM- 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No.186 of 2020 in OA No.950 of 2017
Canara Bank, Main Branch, Hindu College Compound, Guntur District
Versus
M/s. Balaji Cotton Traders & others

To
(CD-1) **M/s Balaji Cotton Traders,** Rep by its Prop Sri Vanikuri Srinivasa Reddy, S/o Sambi Reddy, D.No.4-22-51/3/A, 2nd lane, Gowtham Nagar, Koritepadu, Guntur District.
(CD-2) **Sri Vanikuri Srinivasa Reddy, S/o Sambi Reddy,** D.No.149, Flat No.301, 2nd Floor, Raghava Towers, 3rd lane, Panduranga Nagar, Koritepadu, Guntur Corporation, Guntur District.
(CD-3) **Smt. Vanikuri Srilakshmi, W/o Srinivasa Reddy,** D.No.149, Flat No.301, 2nd Floor, Raghava Towers, 3rd lane, Panduranga Nagar, Koritepadu, Guntur Corporation, Guntur District.

Whereas in execution of Recovery Certificate dated 18.07.2022 in O.A. No.950/2017 for Rs.2,67,15,700/- with future interest @ 12.00% p.a. compounded with monthly rests from 12.10.2017 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

1	శ్రీ. మద్దెల సత్యనారాయణ (రుణగ్రహీత)	Rs.32,39,532/- as on 31-AUG-23*	07-DEC-23	కృష్ణాజిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, గుడివాడ మున్సిపాలిటీ పరిధి క్రింద నాగవరప్పాడు, గుడివాడ సిటీ యొక్క 11వ వార్డు, నాగవరప్పాడు యొక్క ఆర్.ఎస్.నం.180/2 లోని పాత ఎల్.పి.నం.226/83 లో డో.నం.11/481-2 కు ఉత్తరం వైపు ఆ బేరింగ్ ప్లాట్ నం.85, 86 మొత్తం స్థలం పరిధి 533.33 చ.గ.లు.లో శ్రీ సాయిరామ్ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా నిర్మించబడిన “ఆనంద నిలయం” పేరుతో ఉన్న అపార్ట్‌మెంట్ భవనంలోని 2వ అంతస్తులో అపార్ట్‌మెంట్ ప్రకారం (సాధారణంగా 3వ అంతస్తులో) మొత్తం ఆ ఫ్లాట్ నం.302 తో ప్లింత్ ఏరియా విస్తీర్ణం 1250 + కామన్ ఏరియా 150 చ.అ.లు. మరియు కార్ పార్కింగ్ విస్తీర్ణం 150 చ.అ.లు. కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి అవిభక్త స్థలం వాటా విస్తీర్ణం 60 చ.గ.లు. మొత్తం నుండి స్థలం బయట క్రింది విధంగా ఉన్న సరిహద్దులు : మొత్తం స్థలం సరిహద్దులు : తూర్పు : ముదిలి రాజేశ్వరమ్మ, ముదిలి అంజమ్మకు చెందిన స్థలం-80 అ.లు., దక్షిణం : మున్సిపల్ బజార్-60 అ.లు., పడమర : మున్సిపల్ బజార్-80 అ.లు., ఉత్తరం : బేరింగ్ ప్లాట్ నం.84 ఆస్తి-60 అ.లు. ఫ్లాట్ నం.302 సరిహద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : కారిడార్ మరియు లిఫ్ట్, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
2	శ్రీ.కడితం కిరణ్ కుమార్ (రుణగ్రహీత)	Rs.34,08,631/- as on 31-AUG-2023*	07-DEC-23	కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, పెనమలూరు మండలం, కానూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ యొక్క ఆర్.ఎస్.నం.200, ఎల్.పి.నం.11/1995, మహాదేవపురం కాలనీ వద్ద ఉన్న “ధన్వి రెసిడెన్సీ” గా పిలువబడే రెసిడెన్షియల్ కాంప్లెక్స్ యొక్క రెండవ అంతస్తులో మొత్తం ఆ ఫ్లాట్ నం.302 తో ప్లింత్ ఏరియా విస్తీర్ణం 920 చ.అ.లు., 100 చ.అ.లు. కామన్ ఏరియాతో కలిపి అవిభక్త స్థలం వాటా విస్తీర్ణం 32 చ.గ.లు. లేదా 26.755 చ.మీ.లు. స్థలం మొత్తం నుండి బయట విస్తీర్ణం 250 చ.గ.లు. లేదా 209.025 చ.మీ.లు. బేరింగ్ ప్లాట్ నం.40 క్రింది విధమైన సరిహద్దులు : స్థలం సరిహద్దులు : తూర్పు : ఇతరుల ఆస్తి 38-6 అ.లు., దక్షిణం : బొమ్మారెడ్డి శోభ కు చెందిన బేరింగ్ ప్లాట్ నం.41 ఆస్తి 58-0 అ.లు., పడమర : 33 అ.లు. వెడల్పు రోడ్డు 38-6 అ.లు., ఉత్తరం : బేరింగ్ ప్లాట్ నం.39 ఆస్తి 58-9 అ.లు., ఫ్లాట్ సరిహద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కారిడార్, మెట్లు, లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.
3	శ్రీ.తల్లూరి రవి కుమార్ (రుణగ్రహీత) మరియు శ్రీమతి. తల్లూరి శైలజ (సహ రుణగ్రహీత)	Rs.29,39,890/- as on 31-AUG-2023*	07-DEC-23	కృష్ణాజిల్లా, తిరువూరు మండలం, తిరువూరు గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద ఉన్న ఆర్.ఎస్.నం.237/24 లోని బేరింగ్ డో.నం.18-156/2 మొత్తం ఆ ఆర్‌సిసి రూఫ్డ్ భవనంతో కలిపి అనుబంధ స్థలం కొలిచే 484 చ.గ.లు. క్రింది విధంగా ఉన్న సరిహద్దులు : తూర్పు : గ్రామ పంచాయతీ రోడ్డు-78 లిం.లు., దక్షిణం : గద్దె నాగేశ్వరరావు కు చెందిన స్థలం-128 లిం.లు., పడమర : కేతముక్కల రజని మరియు ఇతరులకు చెందిన స్థలం-78 లిం.లు., ఉత్తరం : కంచి రామారావుకు చెందిన స్థలం-128 లిం.లు.

సంవత్సరానికి 18% తదుపరి వడ్డీతో, అదనపు ఖర్చులు, చార్జీలు, వగైరాలాంటివి చెల్లింపబడే/లేదా గుర్తించిన తేది వరకు వర్తింపబడును. హెచ్‌డిఎఫ్‌సి కు రుణగ్రహీతలు తిరిగిచెల్లించలేక విఫలం చెందినట్లయితే, హెచ్‌డిఎఫ్‌సి వారు పై సెక్యూర్డ్ ఆస్తు(లు)/స్థిరాస్తు(లు) తదుపరి చర్యలు చేపట్టుతారు. సదరు చట్టం సెక్షన్ 13(4) క్రింద సంబంధిత రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(ల) ఖర్చులు మరియు పర్యవసనాలకు మొత్తం బాధ్యత వహించగలరు. రుణగ్రహీత(లు)/చట్టబద్ధ వారసు(లు)/చట్టబద్ధ ప్రతినిధు(ల) హెచ్‌డిఎఫ్‌సి వారిని సంప్రదించకుండా పైన వివరించిన సెక్యూర్డ్ ఆస్తు(ల)/స్థిరాస్తు(లు)ను అమ్మకంగాని, లీజు లేదా ఇతరత్రములకు బదిలీచేయుట నిషేదించడమైనది. ఎవరైన వ్యక్తి చట్టం లేదా నియమాలను ఉల్లంఘించేనట్లయితే అదే అలాచేయుటకు ప్రేరేపించన్లయితే వారికి చట్టం క్రింద చట్టబద్ధంగా జైలు శిక్ష/లేదా జరిమానా విధింపబడుతుంది.

తేది: 20-డిసెంబర్-2023
ప్రదేశం: విజయవాడ
నమోదిత కార్యాలయం : హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపత్ మార్గ్, లోవర్ పారెల్ (పశ్చిమం), ముంబై-400020.
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్. తరఫున
అధీకృత అధికారి

పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- అర్బన్ పాలసీ కమిషన్ ఏర్పాటుకు కేరళ కేబినెట్ నిర్ణయం

తిరువనంతపురం : కేరళలోని వామపక్ష ప్రజాతంత్ర కూటమి (ఎల్‌డిఎఫ్) ప్రభుత్వం పట్టణాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని నిర్ణయించింది. ఈ మేరకు అర్బన్ పాలసీ కమిషన్‌ను ఏర్పాటుకు బుధవారం ముఖ్యమంత్రి పినరయి విజయన్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం నిర్ణయం తీసుకున్నారు. రాబోయే 25 ఏళ్లలో కేరళ అభివృద్ధి కార్యకలాపాలకు మార్గనిర్దేశం చేసేందుకు సమగ్ర పట్టణ పాలసీని రూపొందించడానికి ఈ అర్బన్ పాలసీ కమిషన్ కృషి చేయనుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం కేరళలో పట్టణ జనాభా 48.50 శాతంగా ఉంది. 2035 నాటికి కేరళ 92.8 శాతం పట్టణీకరణ రాష్ట్రంగా మారుతుందని జాతీయ జనాభా కమిషన్ అంచనా వేసింది.

కాగా, అర్బన్ పాలసీ కమిషన్‌కు ఇంగ్లండ్‌లోని బెల్‌ఫాస్ట్‌లోని క్వీన్స్ యూనివర్శిటీలో సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎం. సతీష్ కుమార్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. కోచి మేయర్ ఎం అనిల్ కుమార్, పట్టణ ప్రణాళిక నిపుణులు, అహ్మదాబాద్‌లోని సెంటర్ ఫర్ ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్ అండ్ టెక్నాలజీలో మాజీ ఫ్యాకల్టీ ఇ నారాయణన్ కో-ఛైర్‌పర్సన్లుగా ఎంపికయ్యారు. స్థానిక స్వపరిపాలన శాఖ కార్యదర్శి సభ్య కార్యదర్శిగా ఉంటారు. ఈ కమిటీలో పట్టణ ప్రణాళిక రంగానికి చెందిన నిపుణులు కూడా ఉంటారు. ఈ కమిషన్ పదవీ కాలం ఒక ఏడాది. ఈ అర్బన్ కమిషన్ ఏర్పాటుతో దేశంలో సొంత పట్టణ విధానాన్ని రూపొందించిన మొదటి రాష్ట్రంగా కేరళ అవతరించనుంది.

సాహిత్య అకాడమీ పురస్కారాల జాబితా

న్యూఢిల్లీ : సాహిత్య అకాడమీ ఈ ఏడాదికి గాను పురస్కారాలను ప్రకటించింది. పురస్కారాల జాబితా ఇలా వుంది.

కవిత్వం : విజయ్ వర్మ (డోగ్రీ), వినోద్ జోషి (గుజరాతి), మన్సూర్ బనిహలి (కాశ్మీరి), ఎస్ గంభిని (మణిపురి), అశుతోష్ పరిదా (ఒడియా), స్వర్ణజిత్ సావి (పంజాబీ), జిఎస్ రాజ్‌పురోహిత్ (రాజస్థానీ), అరుణ్ రంజన్ మిశ్రా (సంస్కృతం), వినోద్ అసుదాని (సింధి)

నవల : స్వప్నమయి చక్రవర్తి (బెంగాలి), నీలం సరన్ గౌర్ (ఆంగ్లం), సంజీవ్ (హిందీ), కృశాంత్ ఖోట్ (మరాఠి), రాజశేఖరన్ (దేవీ భారతి) (తమిళ్), సదిఖ్వా నవాబ్ సహీర్ (ఉర్దూ)

కథానికలు : ప్రణవ్ జ్యోతి డేకా (అస్సామీ), నందేశ్వర్ దైమారి (బోడో), ప్రకాశ్ ఎస్ పరియంకర్ (కొంకణి), తారాసీన్ బాస్కేయి (సంతాలి), టి పతంజలి శాస్త్రి (తెలుగు)

వ్యాసాలు : లక్ష్మీషా తోల్పాడి (కన్నడ), వాసుకినాథ్ ఝా (మైథిలి), జుధాబిర్ రాణా (నేపాలి)

సాహిత్య అధ్యయనం : ఈవి రామకృష్ణన్ (మలయాళం)

ఎరుపెక్కిన పాండిచ్చేరి సముద్రం !

పాండిచ్చేరి : వాతావరణమార్పుల ప్రభావం వల్లనో, మరో కారణం వల్లనో తెలియదు కానీ పాండిచ్చేరి తీరాన సముద్ర జలాలు ఎర్రగా మారాయి. ప్రొమెనేడ్ బీచ్‌కు ఉత్తరం వైపు నీరు ఎర్రగా మారిందని మీడియాలో ఇటీవల కథనాలు వచ్చాయి. ఈ వార్తా కథనాన్ని జస్టిస్ ప్రకాష్ శ్రీవాస్తవ, పర్యావరణ నిపుణులు ఎ సెంథిల్ వేల్‌తో కూడిన ఎన్‌జిటి ట్రిబ్యునల్ సుమోటోగా స్వీకరించి పరిశీలన కోసం ప్రత్యేక ప్యానెల్‌ను నియమించింది. ముగ్గురు సభ్యులతో కూడిన ఈ బృందం బుధవారం పాండిచ్చేరిలోని కురుచికుప్పం సమీపాన సముద్ర తీరాన్ని పరిశీలించి, పరీక్షల నిమిత్తం కొన్ని నీటి నమూనాలను సేకరించింది. 15 రోజుల్లో నివేదికను సమర్పిస్తామని తెలిపింది.

సైన్యమే ఆశ్చర్యపోయింది

- అగ్నిపథ్‌పై మాజీ ఆర్మీ చీఫ్ నరవనే

న్యూఢిల్లీ : అగ్నిపథ్ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు సైన్యం ఆశ్చర్యపోయిందని, నౌకాదళానికి, వైమానిక దళానికి ఇది హఠాత్పరిణామంగా, అనూహ్యమైనదిగా అనిపించిందని సైనిక దళాల మాజీ ప్రధానాధికారి జనరల్ ఎంఎం నరవనే వ్యాఖ్యానించారు. 'ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ' పేరిట ఆయన రచించిన ఓ పుస్తకం త్వరలో విడుదల కాబోతోంది. అందులో ఆయన వివాదాస్పద అగ్నిపథ్ పథకాన్ని ప్రస్తావించారు. జనరల్ నరవనే 2019 డిసెంబర్ 31 నుండి గత సంవత్సరం ఏప్రిల్ 30 వరకూ ఆర్మీ చీఫ్‌గా వ్యవహరించారు. కేంద్రం ఈ పథకాన్ని తానే 2020 ప్రారంభంలో ప్రతిపాదించానని ఆయన తెలిపారు. అయితే కొన్ని నెలల తర్వాత కేంద్రం ప్రకటించిన ఈ పథకం పరిధి పెరిగిందని, త్రివిధ దళాలనూ ఇందులో చేర్చారని వివరించారు. 'సైన్యంలో ఉన్న మేము ఈ పథకాన్ని గురించి విని ఆశ్చర్యపోయాం. అయితే నౌకాదళం, వైమానిక దళం మాత్రం ఈ హఠాత్పరిణామాన్ని ఎంతమాత్రం ఊహించలేదు. ఇది కేవలం సైన్యానికే పరిమితం చేయాలని తొలుత ప్రతిపాదించానని ఆ రెండు దళాలకు చెప్పాను. ఈ పథకం కింద నియమితులైన వారిలో 75% మందిని సర్వీసులో కొనసాగించి మిగిలిన వారిని విడుదల చేస్తారని అనుకున్నాను' అని జనరల్ నరవనే ఆ పుస్తకంలో రాశారు. కానీ కేంద్రం మాత్రం 25% మందిని కొనసాగించి, మిగిలిన వారిని సాగనంపుతానని ప్రకటించిందని తెలిపారు.

ప్రజాస్వామ్యం గొంతు నొక్కారు

- సోనియా గాంధీ ఆగ్రహం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలను నిరసిస్తూ పార్లమెంట్ ఆవరణలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద 'ఇండియా' ఫోరం నేతలు బుధవారం కూడా ఆందోళన చేపట్టారు. 'ప్రజాస్వామ్యాన్ని రక్షించండి' అంటూ పెద్ద పెట్టున నినదించారు

పార్లమెంటు సమావేశాల్లో 141 మంది ఎంపిలను సభ నుంచి సస్పెండ్ చేయడంపై ఎఐసిసి మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ ఆగ్రహించారు. బుధవారం నాడిక్కడ జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో సోనియా గాంధీ మాట్లాడారు. బిజెపి ఆదేశాలతో ప్రజాస్వామ్యం గొంతు నొక్కారని విమర్శించారు. సభలో ప్రతిపక్ష సభ్యుల న్యాయపర డిమాండ్‌లకు సమాధానం చెప్పకుండా బహిష్కరించడం ప్రజాస్వామ్యం గొంతు నొక్కడమే అవుతుందని పేర్కొన్నారు. 'గతంలో ఎన్నడూ ఇంత మంది సభ్యులను సస్పెండ్ చేయలేదు. డిసెంబర్ 13న జరిగిన ఘటన క్షమించరానిది. ఒక సహేతుక, చట్టబద్ధమైన డిమాండ్ లేవనెత్తినందుకు ప్రభుత్వం సభ్యులకు ఈ శిక్ష విధించింది. ప్రధాని మోడీ ఈ ఘటనపై 4 రోజుల తరువాత సభలో కాకుండా పార్లమెంటు బయట స్పందించారు. జమ్ముకాశ్మీర్ బిల్లులపై చర్చ సందర్భంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ వంటి దేశ భక్తుల పరువు తీసేందుకు చరిత్రను వక్రీకరించారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా స్వయంగా ఈ ప్రచారానికి నేతృత్వం వహించారు. అయినా మేం భయపడలేదు. నిజాలను ప్రజల ముందు ఉంచడానికి నిర్ణయించుకున్నాం. జమ్ముకాశ్మీర్ రాష్ట్ర హోదా తక్షణం పునరుద్ధరించాలి. వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలి. లడఖ్ ప్రజల ఆకాంక్షల్ని నెరవేర్చాలి. వారి సమస్యలకు పరిష్కార మార్గాల్ని కనుక్కోవాలి. మహిళా రిజర్వేషన్లను తక్షణం అమలు చేయాలి. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాకు నిరాశ కలిగించాయి. ఓటమికి గల కారణాలను విశ్లేషించుకుంటున్నాం. ఇప్పటికే కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం పార్టీ అనేక సవాళ్లు ఎదుర్కుంటోంది. అయినప్పటికీ మా ధైర్యం మమ్మల్ని నడిపిస్తుంది' అని అన్నారు. దేశంలో 'ఏకపార్టీ పాలన' నెలకొల్పాలని ప్రధాని మోడీ, బిజెపి భావిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అన్నారు. అందుకే పార్లమెంటు నుంచి ఎంపిలను సస్పెండ్ చేశారని ఆరోపించారు. పార్లమెంటులో భద్రతా ఉల్లంఘనపై హోంమంత్రి నుంచి ప్రకటన కోరినందుకు 141 మంది సభ్యులను సస్పెండ్ చేశారన్నారు. మరోవైపు నిందితులు సభలోకి చొరబడటానికి కారణమైన బిజెపి ఎంపిని ఇప్పటి వరకు ప్రశ్నించలేదన్నారు. పటిష్ట భద్రత ఉన్నా.. దుండగులు లోపలికి ఎలా ప్రవేశించగలిగారని నిలదీశారు.

పాస్‌లిచ్చిన ఎంపిని ప్రశ్నించలేదు ఎందుకు?..

కాంగ్రెస్ నేత జైరాం రమేష్ మాట్లాడుతూ.. 'ఈ ఘటన జరిగి సరిగ్గా వారం రోజులు గడుస్తోంది. దానిపై విచారణ ప్రారంభమైందని ప్రధాని, హోంమంత్రి, లోక్‌సభ స్పీకర్ వెల్లడించారు. ఆ దుండగులకు పాస్‌లిచ్చిన బిజెపి ఎంపి ప్రతాప్ సింహాను ఏడు రోజులు గడుస్తున్నా ఎందుకు ప్రశ్నించలేదు. మరోపక్క డిసెంబర్ 13 ఘటనపై హోంమంత్రి ప్రకటన కోసం చట్టబద్ధ డిమాండ్ చేసిన 140 మందికిపైగా ఎంపిలను సస్పెండ్ చేశారు' అని అన్నారు.

14 కోట్ల ఓటర్లకు గొంతుకే లేదు !

- లోక్‌సభలో సస్పెన్షన్ల ఫలితం
- రాజ్యసభలోనూ 18 కోట్ల మందికి ప్రాతినిధ్యం లేదు

న్యూఢిల్లీ : ప్రస్తుత పార్లమెంటు శీతాకాల సమావేశాలలో గత వారం రోజుల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన 143 మంది ఎంపీలు సస్పెన్షన్‌కు గురయ్యారు. దీంతో కోట్లాది మంది ఓటర్లకు సభలో గొంతుకే లేకుండా పోయింది. సస్పెన్షన్ల పర్వం తర్వాత 94 పార్లమెంటరీ నియోజకవర్గాలకు చెందిన 14,76,98,507 మంది ఓటర్లకు సభలో ప్రతినిధే లేకుండా పోయాడు. పుదుచ్చేరి, పంజాబ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, అసోం, బీహార్, జార్ఖండ్, గోవా, జమ్మూకాశ్మీర్, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు చెందిన ప్రతిపక్ష సభ్యులపై వేటు పడింది. సస్పెన్షన్‌కు గురైన వారిలో కాంగ్రెస్, ఎన్సీపీ, డీఎంకే, ఐయూఎంఎల్, జేడీయూ, సీపీఐ(ఎం) నేషనల్ కాన్ఫరెన్స్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఉన్నారు.

రాజ్యసభలోనూ దాదాపు ఇదే పరిస్థితి. న్యూస్ పోర్టల్ 'వైర్' కథనం ప్రకారం ఎగువ సభలో 18,44,83,909 మంది ఓటర్లకు ప్రాతినిధ్యమే లేకుండా పోయింది. పశ్చిమ బెంగాల్, రాజస్థాన్, కర్నాటక, గుజరాత్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాలకు చెందిన ఎంపీలు రాజ్యసభ నుండి సస్పెండ్ అయ్యారు. వీరిలో తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ఎంపీలు ఉన్నారు. సస్పెన్షన్ల అనంతరం ఇప్పుడు లోక్‌సభలో కాంగ్రెస్‌కు 11 మంది, డీఎంకేకు 7, తృణమూల్ కాంగ్రెస్‌కు 9, జేడీయూకు 6, ఎన్సీపీ, నేషనల్ కాన్ఫరెన్స్, సమాజ్‌వాదీ, సీపీఐకి చెందిన ఒక్కొక్క సభ్యుడు మాత్రమే ఉన్నారు. సీపీఐ (ఎం)కు చెందిన ముగ్గురు సభ్యులూ సస్పెండ్ అయ్యారు. రాజ్యసభలో కాంగ్రెస్‌కు 12, డీఎంకేకు 5, తృణమూల్ కాంగ్రెస్‌కు 5, జేడీయూకు 2, ఎన్సీపీకి 3, ఆర్జేడీకి 4, సీపీఐ (ఎం)కు 2, జేఎంఎం, సమాజ్‌వాదీ పార్టీకి ఒక్కొక్క సభ్యుడు మాత్రమే మిగిలారు. రాజ్యసభలో సీపీఐ (ఎం)కు ఐదుగురు సభ్యులు ఉండగా ముగ్గురిని సస్పెండ్ చేశారు.

జాతీయ ఐక్యతను బలహీనపర్చే చర్య

- కుల గణనపై ఆరెస్సెస్ వ్యతిరేకత
- బిజెపి దారిలోనే సంఘ్

న్యూఢిల్లీ: దేశంలోని కుల గణనకు మోడీ సర్కారు ఇప్పటికే తన వ్యతిరేకతను తెలిపింది. ఇప్పుడు అదే దారిలో బిజెపి మాతృ సంస్థ ఆరెస్సెస్ కూడా నడుస్తున్నది. కుల గణనను వ్యతిరేకిస్తూ ప్రధాని మోడీ మాట్లాడిన కొద్ది రోజులకే.. ఆరెస్సెస్ దీనిపై తన అభిప్రాయాన్ని తెలిపింది. కుల గణన అనేది జాతీయ ఐక్యతను బలహీన పరిచే చర్య అనీ, దేశానికి దాని అవసరం లేదని వెల్లడించింది.

నాగ్‌పూర్ ప్రధాన కార్యాలయంలో బిజెపి, దాని మిత్ర పక్షం శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం) మహారాష్ట్ర అసెంబ్లీ ఎమ్మెల్యేల బృందంతో జనాభా గణన అవసరానికి వ్యతిరేకంగా ఆరెస్సెస్ విదర్భ చీఫ్ శ్రీధర్ గాడ్గే మాట్లాడారు. కుల గణన రాజకీయంగా కొంతమందికి ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. కానీ అది జాతీయ ఐక్యతకు మంచిది కాదని చెప్పారు. దీంతో ఆరెస్సెస్ చేతిలో ఉండే బీజేపీ కుల గణను ఏ మాత్రమూ చేపట్టబోదనీ, ఇందుకు సంఘ్ నుంచి వ్యతిరేకతే నిదర్శనమని నిపుణులు అంటున్నారు. సోమవారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో జరిగిన బహిరంగ సమావేశంలో ప్రధాని మోడీ కుల గణనకు వ్యతిరేకంగా మాట్లాడిన తర్వాత గాడ్గే చేసిన ప్రకటన రావటం గమనార్హం. దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు, బలహీన వర్గాలకు చెందిన సంఘాలు కుల గణనకు డిమాండ్ వినిపిస్తున్న విషయం తెలిసిందే.

తృణమూల్ ఎంపీ మిమిక్రీపై రభస

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తూ ప్రతిపక్షాల సభ్యులు పార్లమెంటు ఆవరణలో నిర్వహించిన మాక్ పార్లమెంటు తీరుపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విచారం వ్యక్తం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కల్యాణ్ బెనర్జీ రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్కడ్‌ను అవమానించేలా మిమిక్రీ చేశారని ఆయన ఆరోపించారు. ఇదే అంశంపై ఉపరాష్ట్రపతి కార్యాలయం కూడా బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. జగదీప్ ధన్కడ్‌కు ప్రధాని మోడీ ఫోన్ చేసి..తన విచారాన్ని వ్యక్తీకరించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే 'ఇలాంటి అవమానాలు నా లక్ష్యాన్ని మార్చలేవు' అని ధన్కడ్ సామాజిక మాధ్యమాల్లో తన స్పందన తెలియజేశారు. తనను అవమానించినా భరిస్తాను కానీ, పార్లమెంటును అవమానిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా మిమిక్రీ అంశంపై తీవ్రంగా స్పందించారు. ధన్కడ్‌పై సదరు ఎంపీ పార్లమెంటు కాంప్లెక్స్ మిమిక్రీ చేయడాన్ని చూసి తాను విస్తుపోయానని, ప్రజా ప్రతినిధులకు భావాలు వ్యక్తీకరించే స్వేచ్ఛ ఉందని, కానీ ఆ వ్యక్తీకరణ నిబంధనలకు లోబడి ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. పార్లమెంట్ కాంప్లెక్స్‌లో ఉపరాష్ట్రపతిని అనుసరిస్తూ మిమిక్రీ చేయడం తీవ్రమైన దుష్ప్రవర్తన అని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు. ధన్కడ్‌ను ప్రత్యక్షంగా కలిసి ఓం బిర్లా విచారం వ్యక్తం చేసినట్లు ఉపరాష్ట్రపతి కార్యాలయం పేర్కొంది. మరోవైపు పార్లమెంటులో ఎన్‌డిఎ సభ్యులు కూడా తృణమూల్ ఎంపీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో తమతమ స్థానాల్లో నిలబడి నిరసన తెలియజేశారు.

ఎవరినీ ఉద్దేశించినది కాదు : కల్యాణ్ బెనర్జీ

అయితే తాను చేసిన మిమిక్రీ ఎవరినీ ఉద్దేశించినది కాదని మాక్ పార్లమెంటులో మిమిక్రీ చేసిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ చెప్పారు. మాక్ పార్లమెంటు లోక్‌సభ గురించా, రాజ్యసభ గురించా అనేది తానెక్కడా చెప్పలేదన్నారు. తనకంటే సీనియర్‌గా, మాజీ గవర్నర్‌గా, ఉపరాష్ట్రపతిగా ధన్కడ్ అంటే తనకు ఎంతో గౌరవమని పేర్కొన్నారు.

ఎవరు ఎవరినీ అవమానించారు? : రాహుల్

ఈ ఘటనపై బిజెపి నేతల వాదనను కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ధీటుగా తిప్పికొట్టారు. ఎవరు ఎవరినీ అవమానిస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని ఆయన వ్యాఖ్యానించారు. అప్రజాస్వామికంగా రికార్డు స్థాయిలో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయగా తామంతా పార్లమెంటు ఆవరణలో కూర్చొని నిరసన తెలిపామని, ఆ దృశ్యాలను తాను కూడా ఫోన్‌లో రికార్డు చేశానని రాహుల్ పేర్కొన్నారు. కానీ ఎవరు? ఎవరిని అవమానించారో అందరికీ తెలుసన్నారు. సుమారు 150 మంది ప్రతిపక్షాల ఎంపీలను బయటకు నెట్టేశారని, వారి గురించి ఏ మీడియాలోనూ చర్చ జరగడం లేదని ఆయన వాపోయారు. అదానీ, రఫేల్, నిరుద్యోగం వంటి వాటిపైనా చర్చ జరపడం లేదన్నారు. ప్రతిపక్షాల ఎంపీలు సభ వెలుపల కూర్చుంటే ..మిమిక్రీ పెద్ద ద్రోహమైనట్లు మాట్లాడుతుండటం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. మీడియా సంస్థలు కొన్ని వార్తలను చూపించాలని, అది వారి బాధ్యత అని రాహుల్ హితవు పలికారు.

రాహుల్ వీడియో తీయకుంటే..: మమత

ప్రతిపక్ష సభ్యుల నిరసన దృశ్యాలను కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వీడియో తీశారని, ఆయన వీడియో తీయకపోతే 'మిమిక్రీ' విషయాన్ని ఎవ్వరూ పట్టించుకునేవారు కాదని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ వ్యాఖ్యానించారు. ఆమె బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీతో భేటీ అయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, కల్యాణ్ బెనర్జీ మిమిక్రీని రాహుల్ చిత్రీకరించినందునే వివాదం మొదలైందన్నారు.

కుల ప్రస్తావన ఎందుకు? : ఖర్గే

'తన కులంపై దాడి జరిగిందని జగదీప్ చెప్పడం ఏమాత్రం సబబు?' అని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రశ్నించారు. 'ఎవరైనా సరే రెచ్చగొట్టే మాటలకు దూరంగా ఉండాలి' అని ఆయన అన్నారు. 'సభలో మాట్లాడేందుకు నన్ను కూడా చాలాసార్లు అనుమతించలేదు. నా సామాజిక తరగతిపైనా ఆ ప్రభావం ఎక్కువే. అంతమాత్రాన నా కులంపై దాడి జరిగిందని నేను ఎప్పుడైనా ప్రస్తావించానా?' అని ఖర్గే నిలదీశారు.

ట్రంప్‌కు షాక్

- అధ్యక్ష పదవి పోటీకి అనర్హుడుగా కొలరాడో కోర్టు తీర్పు

డెన్వర్ : అమెరికా మాజీ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్‌కు కొలరాడో రాష్ట్ర అత్యున్నత కోర్టు షాకిచ్చింది. అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి ట్రంప్ అనర్హుడని తీర్పు ఇచ్చింది. అలాగే, రాష్ట్ర ప్రైమరీ బ్యాలెట్ నుంచి ట్రంప్ పేరును తొలగించాలని కూడా అధికారుల్ని కోర్టు ఆదేశించింది. 2021లో కాపిటల్‌పై జరిగిన దాడి కేసులో ఈ మేరకు కోర్టు తీర్పు ఇచ్చింది. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణలోని సెక్షన్ 3 ప్రకారం ఈ తీర్పు వెలువరించింది. ఈ సెక్షన్ ప్రకారం ఒక కోర్టు తీర్పు ఇవ్వడం అమెరికా చరిత్రలోనే ఇదే మొదటిసారి. తిరుగుబాటులో భాగమైన వ్యక్తులను ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా నిరోధించడం, అధ్యక్ష అభ్యర్థిని అనర్హులుగా చేయడానికి ఈ సెక్షన్ ఉపయోగించవచ్చు. 'యునైటెడ్ స్టేట్స్ రాజ్యాంగంలోని పద్నాలుగో సవరణలోని సెక్షన్ 3 ప్రకారం మాజీ అధ్యక్షుడు ట్రంప్ అధ్యక్ష పదవిని నిర్వహించడానికి అనర్హుడని కోర్టులో ఎక్కువ మంది అభిప్రాయపడ్డారు' అని కొలరాడో కోర్టు నాలుగు-మూడు మెజారిటీతో తీర్పు ఇచ్చింది. అయితే ఇది కొలరాడో రాష్ట్రంలో మాత్రమే వర్తిస్తుంది. 2021 జనవరి 6న కాపిటల్‌పై తన మద్దతుదారులతో దాడి చేయించినట్లు ట్రంప్ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనితోపాటు ట్రంప్‌పై మరికొన్ని కేసులు కూడా ఉన్నాయి.

131కు చేరిన చైనా భూకంప మృతుల సంఖ్య

బీజింగ్ : చైనాలోని గన్సు ప్రావిన్స్‌లోని సోమవారం అర్ధరాత్రి సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య బుధవారానికి 131కు చేరుకుంది. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, గాలింపు కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. గన్సు ప్రావిన్స్‌లో మొత్తం 113 మంది, కింగ్‌హై ప్రావిన్స్‌లో 18 మంది మరణించారు. అలాగే మరో 16 మంది గల్లంతయ్యారు. రెండు ప్రావిన్సుల్లో 700 వందల మందికి పైగా గాయపడ్డారు. ఇప్పటివరకు మొత్తం 74 మందిని రక్షించగా, 4,298 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు చైనా అత్యవసర నిర్వహణ మంత్రిత్వ శాఖ బుధవారం తెలిపింది. భూకంపం వల్ల 155,393 ఇళ్లు దెబ్బతిన్నాయి. సహాయక, పునరావస కార్యక్రమాలను చైనా అధికారులు వేగవంతం చేశారు. వీటికోసం 736 మంది సహాయక సిబ్బంది, 2,042 మంది అగ్నిమాపక సిబ్బందిని భూకంప ప్రభావిత ప్రాంతానికి పంపారు. దెబ్బతిన్న అన్ని గ్రామీణ రహదారులను పునరుద్ధరించారు. అన్ని ఎక్స్‌ప్రెస్‌వేలు, జాతీయ, ప్రాంతీయ ట్రంక్ రోడ్‌లు పూర్వస్థితికి చేరుకున్నాయి. విద్యుత్ సరఫరాను కుడా పునరుద్ధరించారు.

గాజాలో తాగునీటికి కటకట : యునిసెఫ్

వాషింగ్టన్ : గాజాపై ఇజ్రాయిల్ భీకర దాడులతో ఆ ప్రాంతమంతటా మంచి నీటి ఎద్దడి, పారిశుద్ధ సమస్యలు తీవ్రస్థాయిలో ఉన్నాయని ఐక్యరాజ్యసమితికి చెందిన యునైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ చిల్డ్రన్స్ ఎమర్జెన్సీ ఫండ్ (యునిసెఫ్) ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సమస్యలతో చిన్నారులకు పెను ప్రమాదం పొంచివుందని హెచ్చరించింది. ఇజ్రాయిల్ దాడులతో గాజా ప్రాంతంలోకి ప్రజలకు రోజుకు కేవలం 1.5 నుంచి 2 లీటర్ల వరకూ మాత్రమే అనుమతి ఇస్తున్నారని, ఇది ప్రజల మనుగడ కోసం సిఫార్సు చేసిన అవసరాల కంటే చాలా తక్కువని పేర్కొంది. సరైన తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ వ్యవస్థ లేకపోవడంతో చిన్నారులు వివిధ వ్యాధుల భారీన పడే ప్రమాదం ఎక్కువగా ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయిల్ దాడుల ప్రభావానికి గురువుతున్న ప్రజల్లో సగం మంది చిన్నారులై ఉన్నారని వివిధ గణాంకాలు చెబుతున్న సంగతి తెలిసిందే. వీరికి ఆహారం, నీరు, ఆశ్రయం, మందులు అత్యవసరమని యునిసెఫ్ పేర్కొంది. ఇజ్రాయిల్ వరస దాడుల కారణంగా గాజాలో నీరు, పారిశుద్ధ్య వ్యవస్థలు అధ్వాన స్థితిలో ఉన్నాయని తెలిపింది. ప్రజలకు కేవలం మనుగడ కోసమే రోజుకు 3 లీటర్లు అవసరమని, సాన్నం, వంట, ఇతర అవసరాలను కూడా లెక్కిస్తే రోజుకు కనీసం 15 లీటర్లు అవసరమని తెలిపింది. సరైన మంచినీరు లేక గాజాలో ప్రస్తుతం ప్రజలు లవణీయుత ఎక్కువగా ఉన్న కలుషిత జలాలనే తాగుతున్నారని పేర్కొంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) సమాచారం ప్రకారమే నవంబర్ 29 నుంచి డిసెంబరు 10 వరకూ అతిసార కేసులు ఐదేళ్లలోపు చిన్నారుల్లో 66 శాతం, మిగిలిన వారిలో 55 శాతం పెరిగాయి. మెనింజైటిస్, చికెన్‌పాక్స్, కామెర్లు, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు వంటి కేసులు కూడా భారీగా పెరిగాయి.

ఆందోళన వద్దు..అప్రమత్తం తప్పనిసరి

- 'జెఎన్-1'పై రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్యశాఖ మార్గదర్శకాలు



న్యూఢిల్లీ : దేశంలో మళ్లీ కోవిడ్ కలకలం రేపుతోంది. జెఎన్-1 సబ్ వేరియంట్ కారణంగా కోవిడ్ పాజిటివ్ కేసులు మళ్లీ పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ రాష్ట్రాల అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన కీలక సూచనలు చేశారు. కొత్త వేరియంట్‌పై ఆందోళన అవసరం లేదని అయితే అప్రమత్తత తప్పనిసరి అని ఆయన తెలిపారు. ప్రతి మూడు నెలలకోసారి ఆస్పత్రుల్లో మాక్ డ్రిల్ నిర్వహించాలని సూచించారు. 'ఆస్పత్రుల సన్నద్ధత, వైరస్ వ్యాప్తిని నిరోధించడం, ప్రజలకు అవగాహన కల్పించడంపై సిద్ధంగా ఉండాలి. ఆస్పత్రుల్లో ప్రతి మూడు నెలలకోసారి మాక్ డ్రిల్ నిర్వహించాలి' అని ఆయన కోరారు.

కాగా కోవిడ్ సబ్‌వేరియంట్ జెఎన్-1 ఇప్పటికే పలు దేశాల్లో వెలుగు చూసినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్‌ఒ) వెల్లడించింది. అమెరికా, చైనా, సింగపూర్‌తోపాటు భారత్‌లోనూ ఈ కేసులు నమోదైనట్లు తెలిపింది. మరోవైపు గతవారం రోజుల్లోనే సింగపూర్‌లో 56 వేల కోవిడ్ కేసులు నమోదయ్యాయి.

3 రాష్ట్రాల్లో 21 కేసులు నమోదు

కోవిడ్-19 ఉపరకం జెఎన్-1కు సంబంధించి మూడు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు 21 కేసులు గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్యశాఖ పరిధిలోని ఇండియన్ సార్స్-కోవ్2 జీనోమిక్స్ కన్సార్టియం వెల్లడించింది. గోవాలో అత్యధికంగా 19, కేరళ, మహారాష్ట్రలో ఒక్కొక్కటి చొప్పున కోవిడ్-19 ఉపరకం కేసులు నమోదైనట్లు తెలిపింది. కేంద్ర ఆరోగ్యశాఖ బుధవారం వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఒక్కరోజే 614 కేసులు, మూడు మరణాలు నమోదయ్యాయి. మే 21 తర్వాత ఈ స్థాయిలో కేసులు నమోదు కావడం ఇదే తొలిసారి. దీంతో దేశంలో కోవిడ్ క్రియాశీల కేసుల సంఖ్య 2,311కు చేరింది.

కేరళ అప్రమత్తం

కోవిడ్ కేసులు మళ్లీ పెరుగుతున్న దరిమిలా కేరళ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఇప్పటికే 1,192 ప్రభుత్వ, ప్రయివేటు ఆస్పత్రుల్లో ఈ నెల 13 నుంచి 16 వరకు ఆన్‌లైన్ మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఉన్నతాధికారులతో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వీణాజార్జి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవిడ్ రోగుల చికిత్స కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ఆస్పత్రుల్లో ఐసోలేషన్ వార్డులు, రూములు, ఆక్సిజన్, ఐసియు బెడ్లు, వెంటిలేటర్స్ ఉండేలా చూసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. విషమంగా లేని రోగులను మెడికల్ కాలేజీలకు పంపించకుండా, స్థానిక ఆస్పత్రుల్లోనే చికిత్స అందిచాలని సూచించినట్లు తెలిపారు. కోవిడ్ పాజిటివ్‌గా తేలితే, పరీక్ష చేసిన ఆస్పత్రులోనే వెంటనే చికిత్స అందించాలని అధికారులను నిర్దేశించారు. గర్భిణీలు, వద్ధుల పట్ల ప్రత్యేక దష్టి సారించాలని, ఆస్పత్రి సిబ్బంది, రోగులు, విజిటర్లు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని సూచించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 1,957 ఆక్సిజన్ బెడ్లు, 2,454 ఐసియు బెడ్లు, 937 వెంటిలేటర్ ఐసియు బెడ్లు అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. పస్తుతం రాష్ట్రంలో ఉన్న యాక్టివ్? కేసుల్లో ఒక వ్యక్తి తప్ప మిగిలిన వారంతా సాధారణ లక్షణాలతోనే ఉన్నారని ఆమె చెప్పారు. ఇటీవల కరోనాతో మరణించిన వారందరూ 65 ఏళ్లకు పైబడి, క్యాన్సర్, డయాబెటిస్ లాంటి ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నవారేనని వీణా జార్జి వివరించారు. ఒక వ్యక్తికి మాత్రమే కొవిడ్ ఉపరకం జెఎన్ 1 ఒమిక్రాన్ సోకిందని, అతను సైతం కోలుకున్నారని ఆమె తెలిపారు.

సమాచారం ఇస్తే స్పందిస్తాం

- 'ఖలిస్తానీ నేత పన్నూ హత్యకు కుట్ర'పై మోడీ

న్యూఢిల్లీ : ఖలిస్థానీ ఉగ్రవాది, నిషేధిత 'సిక్ ఫర్ జస్టిస్' నేత గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు అమెరికాలో జరిగిన కుట్రలో భారత్‌కు చెందిన వ్యక్తి ఉన్నారనే ఆరోపణలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తొలిసారి స్పందించారు. ఈ కేసుకు సంబంధించి అలాంటి సమాచారం ఏదైనా తమకు అందిస్తే కచ్చితంగా పరిశీలిస్తామని గురువారం ఓ ప్రముఖ ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మోడీ చెప్పారు. ఇలాంటి కొన్ని ఘటనలు ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు, ప్రజాస్వామ్య దేశాలైన భారత్-అమెరికా మధ్య సంబంధాలను దెబ్బతీయలేవని ఆయన వ్యాఖ్యానించారు. 'భారత పౌరులు ఇతర దేశాల్లో ఏదైనా చేసినట్లు సమాచారం వస్తే దానిపై విచారణ జరిపేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. చట్టానికి లోబడి పాలన చేసేందుకు కట్టుబడి ఉన్నాం. అదేవిధంగా భారత్‌కు వ్యతిరేకంగా కొన్ని ఉగ్రవాద గ్రూపులు విదేశాల్లో కార్యకలాపాలు నిర్వహించడం ఆందోళనకరం. భావప్రకటనా స్వేచ్ఛ పేరుతో హింసను ప్రేరేపిస్తున్నారు. ఇటీవలి కాలంలో జరిగిన కొన్ని ఘటనలను భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాలతో ముడిపెట్టడం భావ్యం కాదు. ఎంతోకాలంగా రెండు దేశాల మధ్య ద్వైపాక్షికంగా బలమైన సంబంధాలు ఉన్నాయి' అని మోడీ అన్నారు.

డిటెన్షన్ సెంటర్లలో హక్కుల ఉల్లంఘన

- నేరస్తులతోనే సెల్‌లలో ఖైదీలు
- అసోంలోని పరిస్థితులపై వెల్లువెత్తుతున్న ఆందోళన

న్యూఢిల్లీ : ఈశాన్య రాష్ట్రం అసోంలోని డిటెన్షన్ సెంటర్లలో పరిస్థితులపై సామాజిక కార్యకర్తలు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్బంధంలో ఉన్నవారు నేరస్థులతో సెల్‌లలో ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయని చెప్తున్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో గోల్‌పరా జిల్లాలోని మాటియా ట్రాన్సిట్ క్యాంప్‌లో భారతదేశ అతిపెద్ద నిర్బంధ కేంద్రం నిర్మాణాన్ని పూర్తి చేయటం, కార్యకలాపాలు ప్రారంభించటం అసోం ప్రజలలో ఆగ్రహాన్ని రేకెత్తించింది.

బంగ్లాదేశ్ నుంచి అక్రమ వలసదారులుగా అనుమానించబడిన వ్యక్తులు, విదేశీయులుగా వర్గీకరించబడిన వ్యక్తులు, అనుమానాస్పద ఓటర్లు, నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ జాబితా నుంచి మినహాయించబడిన వ్యక్తులు నిర్బంధ ప్రమాదంలో ఉన్నారు. అసోంలో పౌరసత్వ సంక్షోభం వివాదాస్పద సమస్య కారణంగా 2010 నుంచి రాష్ట్రంలో నిర్బంధ కేంద్రాలు పనిచేస్తున్నాయి. నిర్బంధ కేంద్రాలు మానవతావాద ఆందోళనలను నిరంతరం లేవనెత్తాయి. అయితే, ఇలాంటి నిర్బంధ కేంద్రాల్లో స్వేచ్ఛ, మానవ హక్కులు వంటివి హరించబడుతున్నాయనీ, నిర్బంధాలు, ఏకపక్ష అరెస్టులు ఉంటున్నాయని సామాజిక కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది వారి (నిర్బంధంలో ఉన్నవారి) ప్రాథమిక మానవ హక్కులను హరిస్తుందని అంటున్నారు.

సెంటర్ ఫర్ న్యూ ఎకనామిక్స్ స్టడీస్ ఆజాద్ ఆవాజ్ బృందం అసోంలోని ఈ నిర్బంధ కేంద్రాలు ఎలా పని చేస్తున్నాయో తెలుసుకోవటానికి క్షేత్రస్థాయిలో వెళ్లి అభిప్రాయాలు సేకరించింది. ఇందులో నిర్బంధంలో ఉన్న వారి కుటుంబీకులు, ప్రజలు తమ అభిప్రాయలు తెలిపారు.

నిర్బంధ కేంద్రాలతో అస్థిర, అమానవీయ పరిస్థితులు నెలకొన్నాయని పలువురు చెప్పారు. " ఒక సెల్‌లో ఒక అటాచ్డ్ బాత్‌రూమ్‌తో దాదాపు 14 నుంచి 15 మంది ఉంటారు. బాత్‌రూమ్‌ల తలుపులు పాక్షికంగా నిర్మించబడి ఉన్నాయి. బాత్రూమ్ నుంచి దుర్వాసన వస్తుంది. అక్కడ ఉండటం భరించలేం. నేను వరుసగా రెండు రాత్రులు నిద్రపోలేను. నేను మొత్తం సమయం కూర్చుని ఉన్నాను. వారు నాకు అందించిన మంచం, పరుపులు దారుణంగా ఉన్నాయి" అని ఒక వ్యక్తి తన అనుభవాన్ని వివరించారు.

సమ్మెలోకి ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగులు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయం వద్ద, అల్లూరి జిల్లా పాడేరులో ఐటిడిఎ ఎదుట నిరసన తెలిపారు. తిరుపతి జిల్లాలోని 34 మండలాల నుంచి 310 మంది తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరం నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శివార్లలో కలెక్టరేట్‌కు వెళ్లే దారిలో విస్సాకోడేరు వంతెన వద్ద, ఏలూరు, కృష్ణా జిల్లా మచిలీపట్నం, అన్నమయ్య జిల్లా రాయచోటి, కర్నూలు, అనంతరపురం, శ్రీకాకుళం కలెక్టరేట్ల వద్ద, శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. వీటికి ముందు ర్యాలీలు నిర్వహించారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిరసన తెలిపారు.

ఫ్యాప్టో మద్దతు

ఎస్‌ఎస్‌ఎ ఉద్యోగుల సమ్మెకు ఫ్యాప్టో మద్దతు ప్రకటించింది. ఈ మేరకు ఆ సంఘం చైర్మన్ ఎన్.వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ సిహెచ్ మంజుల, కో-చైర్మన్లు కె.నరహరి, బి.మనోజ్‌కుమార్, సిహెచ్.వెంకటేశ్వర్లు, కె.ప్రకాష్‌రావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ సాయిశ్రీనివాస్, చిరంజీవి, శ్రీనివాసరావు, కోశాధికారి చింతల సుబ్బారావు, కార్యదర్శులు ఇమామ్ బాషా, మధుసూదనరావు ఉమ్మడిగా ప్రకటన విడుదల చేశారు. రూ.14 వేల వేతనంతో పనిచేస్తున్న సిబ్బందికి మూడు నెలల వేతనాలు బకాయిలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం వారితో చర్చించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. లేకపోతే వారి పోరాటాల్లో ఫ్యాప్టో శ్రేణులు పాల్గొంటాయని తెలిపారు.

ఎలుక ఉపాయం

పిల్లి ఒకటి తిరుగుచుండె
ఎలుక కొరకు వెదకుచుండె
వాటిని అది పట్టుటకై
ఆటలెన్నో ఆడుచుండె.

దానిని ఎలుక చూసినది
తల్లితో అది పలికినది
అమ్మా! అక్కడికి వెళ్లి
చూస్తాను అని చెప్పినది

బిడ్డా! అది వినోదమే
అది చూస్తే ప్రమాదమే
మన కొరకే ఈ ఆటలు
అని తల్లి పలికె నిజమే!

అమ్మ పైన కోపమాయె
చెప్పక అది వెళ్లిపోయె
తల్లి మాట విననందుకు
అది పిల్లికి దొరకిపోయె

ఎలుక చాల చింతించెను
ఉపాయమాలోచించెను
ఓహో! నీ ఆటలనుచు
అది పిల్లినెంతొ పొగడెను

పిల్లి మామ! పైకెగురుము
ఆ కొమ్మల పట్టుకొనుము
తేటతెల్లమగును చూడ
అప్పుడు నీ గొప్పతనము

ఎలుక మాట విని పొంగెను
కొమ్మలందుకొన యెగిరెను
కొమ్మనున్న యెండు కర్ర
జారి పిల్లి మీద పడెను

'మ్యావు' అంటు అది అరచెను
నోరెంతో వదులాయెను
ఎలుక బయట పడిపోయెను
అమ్మ వద్ద కరుదెంచెను!

- సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
99085 54535



జత చేయండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన బొమ్మల్లో కొంత భాగం కత్తిరించి ఉంది. వాటి ఆకారాలను బట్టి కింద ఇచ్చిన ఏ భాగం, ఏ బొమ్మకు జత అవుతుందో చూసి, వాటి అంకెలు అందులో రాయండి.

నేను గీసిన బొమ్మ

చందు,
9వ తరగతి
జడ్‌పిహెచ్‌ఎస్,
హవేళి ఘణపూర్,
మెదక్ జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

సభకు హాజరైన టిడిపి కార్యకర్తలు, అభిమానులు

'యువగళం' ఎన్నో పాఠాలు నేర్పింది : లోకేష్

సభలో అచ్చెన్నాయుడు, చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

తాను చేపట్టిన యువగళం పాదయాత్ర తనకు ఎన్నో పాఠాలు నేర్పిందని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ నాయకుడు ఎంత బాధ్యతగా ఉండాలో తెలుసుకున్నానని పేర్కొన్నారు. ఒక నాయకుడు చేసిన తప్పుల వల్ల రాష్ట్రం ఎంత నష్టపోయిందో కళ్లారా చూశానన్నారు. జగన్ విధ్వంసం ప్రతి అడుగులోనూ కనిపించిందని తెలిపారు. ఉద్యోగాలు లేక యువత ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోతోందని, నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని, తాగునీటి కోసం మహిళలు బిందెలు మోస్తూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రకాశం జిల్లాను ఎడారిగా మార్చారని, ఆ జిల్లాలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాలేదని విమర్శించారు. రాజధాని అమరావతిని తొక్కేసిన జగన్ రాక్షస ఆనందం చూశానన్నారు. రాయలసీమ ప్రజలు పడుతున్న కష్టాలు చూసిన తర్వాత మిషన్ రాయలసీమ ప్రకటించానని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే ఆ ప్రాంతంలోని పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, హార్టీకల్చర్ హబ్‌గా తయారు చేస్తామని, రాష్ట్రాన్ని దేశానికి క్రీడల రాజధానిగా మారుస్తామని హామీ ఇచ్చారు. రాజధానితో జగన్ మూడు ముక్కలాట ఆడారని, ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక్క ఇటుక కూడా వెయ్యలేదని విమర్శించారు. 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' అయినటువంటి స్టీల్ ప్లాంట్ ఆస్తులు కొట్టేయడానికి ప్రణాళిక వేశారని ఆరోపించారు. 31 మంది ఎంపిలు ఉన్నా ప్రయివేట్‌కరణ ఆపడానికి అందుకే ప్రయత్నించలేదని విమర్శించారు. విశాఖ రైల్వే జోన్ ఒక్క అడుగూ ముందుకు పడలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం భూమి ఇవ్వకపోవడం వల్లే ఈ పనులు ప్రారంభం కాలేదని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పిందని గుర్తు చేశారు. విశాఖ మెట్రో ప్రాజెక్టును మూలన పడేశారని విమర్శించారు. జగన్ బ్లూ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు వేస్తారని, రెడ్ బటన్ నొక్కి తిరిగి ఆ డబ్బులు తీసుకుంటారని వివరించారు. తొమ్మిదిసార్లు విద్యుత్, మూడుసార్లు ఆర్‌టిసి ఛార్జీలు పెంచారని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు జగన్ రద్దు చేసిన సంక్షేమ పథకాలను తాము అధికారంలోకొస్తే తిరిగి పునరుద్ధరిస్తామని, ఏటా జాబ్ నోటిఫికేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. తాను చేపట్టిన యువగళం, పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి, చంద్రబాబునాయుడు చేపట్టిన భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాలతో జగన్‌కు భయం పట్టుకుందని విమర్శించారు. చంద్రబాబు విజనరీ నాయకుడైతే, జగన్ ప్రిజనరీ నాయకుడిని పేర్కొన్నారు.

సభలో టిడిపి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ లోకేష్ యువగళంలో ప్రజాగళం కదంతొక్కిందని అన్నారు. పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టించినా విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. వైసిపి అక్రమాలు ఇలాగే కొనసాగితే ప్రపంచపటంలో ఎపి ఉండదని, రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. 'సమయం లేదు మిత్రమా.. విజయమా.. వీం స్వర్గమా? తేల్చుకోవాల్సిన పరిస్థితి మనది. రాష్ట్ర భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉంది' అని అన్నారు.

వైసిపికి డిపాజిట్లు రావు : అచ్చెన్నాయుడు

తమ పార్టీతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కలవడంతో వైసిపికి చాలా జిల్లాల్లో డిపాజిట్లు కూడా రావని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె.అచ్చెన్నాయుడు అన్నారు. టిడిపి, జనసేన పార్టీ మధ్య విభేదాలు తీసుకురావడానికి జగన్ కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. తన స్వార్థం కోసం కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిన ఘనుడు జగన్ అని వ్యాఖ్యానించారు. టిడిపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు జాగ్రత్తగా పని చేయాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలూ కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా తమ పార్టీలను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

యువగళం-నవశకం సభ సైడ్‌లైట్స్

- యువగళం సభా వేదిక వద్దకు బుధవారం ఉదయం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తల రాక మొదలైంది. టెంట్లు వేయకపోవడంతో ఎండకు ఒకింత ఇబ్బంది పడ్డారు.
- 11 గంటల నుంచి వేదిక టిడిపి స్థానికేతర నాయకుల కంట్రోల్‌లోకి వెళ్లడంతో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన నాయకులు ఇబ్బంది పడ్డారు. ఇతర జిల్లాల నాయకులు పెత్తనం చెలాయిస్తున్నారంటూ స్థానిక నాయకుల నోట వినిపించింది.
- అన్ని జిల్లాల నుంచి టిడిపి నాయకులు, ముఖ్య కార్యకర్తలు తరలి వచ్చారు.
- జనసేన నాయకులు, కార్యకర్తల హడావుడి ఎక్కువగా కనిపించింది.
- వేదికపై సుమారు 600 మంది నాయకులు కూర్చున్నారు. మొదటి వరసలో చంద్రబాబు, లోకేశ్, పవన్ కల్యాణ్, అచ్చెన్నాయుడు, బాలకృష్ణ, నాదెండ్ల మనోహర్ కూర్చున్నారు.
- టిడిపి చరిత్రలో మునుపెన్నడూ లేనంతగా వేదిక, సభా ప్రాంగణం రూపొందించారని నాయకులు, కార్యకర్తలు చర్చించుకున్నారు.
- సభ మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమైంది. ప్రారంభం నుంచే జనం బారికేడ్లను తోసుకుంటూ వేదిక ముందు ఉన్న ప్రెస్, విఐపి గేలరీ వరకూ దూసుకొచ్చారు.
- 4.30 గంటలకు లోకేష్, 5 గంటలకు చంద్రబాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ వేదిక వద్దకు వచ్చారు.
- టిడిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంఎస్ రాజు ప్రారంభ ఉపన్యాసం చేశారు. అనంతరం కింజరాపు రామ్మోహన్‌నాయుడు, పితాని సత్యనారాయణ, మైనార్టీ సెల్ నాయకులు ఎంఎస్, మాజీ స్పీకర్ ప్రతిభా భారతి తదితరులు మాట్లాడారు.
- ప్రధాన సభ 5.20 గంటలకు ప్రారంభమైంది. టిడిపి నాయకులు పల్లా శ్రీనివాస్, జనసేన నాయకులు పంచకర్ల రమేష్ బాబు స్వాగత ఉపన్యాసం చేశారు.
- సభ మధ్య మధ్యలో యువగళం పాదయాత్ర విశేషాలతో కూడిన వీడియోలు ప్రదర్శించారు.
- సభకు భారీగా జనం తరలిరావడంతో జాతీయ రహదారిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ స్తంభించిపోయింది.

ముస్లిం సోదరులు బహూకరించిన టోపీలు, శాలువాలతో పవన్‌కల్యాణ్, లోకేష్

జాతీయ క్రీడా అవార్డుల విజేతలు వీరే..

మహ్మద్ షమికి అర్జున

న్యూఢిల్లీ: 2023 ఏడాదికి జాతీయ క్రీడా అవార్డులను కేంద్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారమైన మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డును భారత బ్యాడ్మింటన్ ద్వయం చిరాగ్ చంద్రశేఖర్ శెట్టి-రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్‌లకు ప్రకటించారు. సాత్విక్ సాయిరాజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అమలాపురంకు చెందిన వాడు. ఇక తెలంగాణలోని నిజామాబాద్‌కు చెందిన బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్, క్రికెటర్ మహ్మద్ షమీతో కలిపి మొత్తం 26మంది అర్జున అవార్డుకు ఎంపికయ్యారు. జనవరి 9, 2024న రాష్ట్రపతి భవన్‌లో వీరంతా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అవార్డులను అందుకోనున్నారు.

జాతీయ క్రీడా అవార్డులు-2023

అర్జున్ అవార్డులు..

- ఆర్చరీ : ఓజాస్ ప్రవీణ్ దేతలే, అదితి గోపీచంద్
- అథ్లెటిక్స్ : శ్రీశంకరన్, పారుల్ చౌదరి
- బాక్సింగ్ : మహ్మద్ హుసాముద్దీన్
- చెస్ : ఆర్.వైశాలి
- క్రికెట్ : మహ్మద్ షమి
- ఈక్వెస్ట్రిన్ : అనూష్ అగర్వాల్లా
- ఈక్వెస్ట్రిన్ డ్రెస్సేజ్ : దివ్యకృతి సింగ్
- గోల్ఫ్ : దీక్షా దగర్
- హాకీ : కృష్ణ బహదూర్ పాఠక్, సుశీలా ఛాను
- కబడ్డీ : పవన్ కుమార్, రీతు నేగి
- ఖోఖో : నస్రీన్
- లాన్‌బాల్ : పింకి
- షూటింగ్ : ఐశ్వరీ ప్రతాప్ సింగ్, ఈషాసింగ్
- స్క్వాష్ : హరీందర్ పాల్‌సింగ్ సంధు
- టేబుల్ టెన్నిస్ : అహికా ముఖర్జీ
- రెజ్లింగ్ : సునీల్ కుమార్, అంతిమ్
- వుషూ : నౌరెమ్ రోషిబిన దేవి
- పారా ఆర్చరీ : షీతల్‌దేవి,
- అంధుల క్రికెట్ : ఇల్లూరి అజయ్‌కుమార్ రెడ్డి,
- పారా కనోయింగ్ : ప్రచీ యాదవ్

ద్రోణాచార్య అవార్డులు (రెగ్యులర్ కేటగిరి)..

- రెజ్లింగ్ : లలిత్ కుమార్
- చెస్ : ఆర్‌బి రమేశ్
- పారా అథ్లెటిక్స్ : మహవీర్ ప్రసాద్ సైనీ
- హాకీ : శివేంద్ర సింగ్
- మల్లక్కంబ్ : గణేశ్ ప్రభాకర్

లైఫ్‌టైమ్ కేటగిరీ...

- జస్కృత్ సింగ్ గ్రెవాల్(గోల్ఫ్)
- భాస్కరన్(కబడ్డీ)
- జయంత కుమార్ పుషిలాల్(టేబుల్ టెన్నిస్)

ధ్యాన్‌చంద్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్స్ అవార్డు..

- మంజూష కన్వర్(బ్యాడ్మింటన్)
- వినీత్ కుమార్ శర్మ(హాకీ)
- కవితా సెల్వరాజ్(కబడ్డీ)

మౌలానా అబుల్ కలామ్ అజాద్ ట్రోఫీ-2023

- గురునానక్‌దేవ్ యూనివర్శిటీ(అమృత్‌సర్) ఓవరాల్ అత్యుత్తమ యూనివర్శిటీ అవార్డు
- లౌవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ, పంజాబ్ తొలి రన్నరప్ యూనివర్శిటీ
- కురుక్షేత్ర యూనివర్శిటీ, కురుక్షేత్ర రెండో రన్నరప్ యూనివర్శిటీ

సిరీస్ కొట్టాలంటే.. గెలవాల్సిందే..!

నేడు దక్షిణాఫ్రికాతో మూడో, చివరి వన్డే

సాయంత్రం 4.30గం॥లకు

పార్ల్(బోలండ్‌పార్క్): తొలి వన్డేలో నెగ్గిన టీమిండియా.. రెండో వన్డేలో అనూహ్యంగా ఓటమిపాలైంది. దీంతో నిర్ణయాత్మక మూడో, చివరి వన్డేకు బోలండ్ పార్క్ ఆతిథ్యమివ్వనుంది. మూడు వన్డేల సిరీస్‌లో ఇరుజట్లు ఒక్కో మ్యాచ్ గెలిచి సిరీస్‌ను చేజిక్కించుకోవాలనే దృఢ నిర్ణయంతో ఉన్నాయి. తొలి రెండు వన్డేల్లో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన జట్టు పరాజయాన్ని చవిచూడడంతో సఫారీ పిచ్‌లపై ఛేదన సులువుగా ఉందనే విషయం స్పష్టమౌతోంది. టీమిండియా జట్టులో యువ ఓపెనర్ సాయి సుదర్శన్ వరుసగా రెండో వన్డేల్లోనూ అర్ధసెంచరీలతో రాణించగా.. కెఎల్ రాహుల్ రెండో వన్డేలో అర్ధసెంచరీతో మెరిసాడు. టి20 సిరీస్‌ను చేజిక్కించుకున్న టీమిండియా.. ఈ సిరీస్‌ను చేజిక్కించుకుంటేనే వన్డేల్లోనూ టాప్‌ర్యాంక్‌ను కాపాడుకోగలుగుతుంది. భారతజట్టు 122రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉన్నా.. వన్డే ప్రపంచకప్ విజేత ఆస్ట్రేలియా జట్టు (117రేటింగ్ పాయింట్లు) ప్రమాదం పొంచి ఉంది. పాకిస్తాన్‌పై ఆసీస్ వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేస్తే ర్యాంక్‌లు తారుమారయ్యే సూచనలున్నాయి. గైక్వాడ్, రింకు సింగ్, సంజు శాంసన్ వన్డేల్లో చోటును ఖాయం చేసుకోవాలంటే ఈ మ్యాచ్‌లో సత్తా చాటాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరోవైపు దక్షిణాఫ్రికా బౌలర్లు రెండో వన్డేలో అద్భుతంగా పుంజుకున్నారు. అలాగే దక్షిణాఫ్రికా యువ బ్యాటర్ జోర్జి రెండో వన్డేలో అజేయంగా 119పరుగులు చేసి సఫారీల గెలుపులో కీలకపాత్ర పోషించాడు.

టాప్‌లోనే 'సూర్య'

ఐసిసి టి20 ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్‌మండలి(ఐసిసి) తాజా టి20 ర్యాంకింగ్స్‌లో మిస్టర్ 360 డిగ్రీస్ సూర్యకుమార్ యాదవ్ టాప్‌లోనే నిలిచాడు. ఐసిసి బుధవారం విడుదల చేసిన బ్యాటర్స్ జాబితాలో సూర్యకుమార్ యాదవ్ 887రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. ఆ తర్వాత పాకిస్తాన్ వికెట్ కీపర్ రిజ్వాన్(787రేటింగ్ పాయింట్లు) రెండోస్థానంలో నిలిచాడు. రుతురాజ్ గైక్వాడ్(674) 7వ స్థానంలో నిలిచి టాప్-10లో చోటు దక్కించుకున్నాడు. ఇక భారత యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ బౌలింగ్ విభాగంలో 3వ స్థానానికి పడిపోయాడు. టాప్‌లో ఇంగ్లండ్ స్పిన్నర్ అదిల్ రషీద్ ఎగబాకాడు. ఇంగ్లండ్ నుంచి టి20 క్రికెట్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకున్న బౌలర్లలో రషీద్ రెండో స్పిన్నర్ కావడం గమనార్హం. గతంలో గ్రేమ్ స్వాన్ ఇంగ్లండ్ తరఫున టి20లలో తొలి స్థానం దక్కించుకున్న దశాబ్దకాలం తర్వాత మరో స్పిన్నర్ ఈ ర్యాంకుకు చేరుకోవడం విశేషం. ప్రస్తుతం వెస్టిండీస్ పర్యటనలో ఉన్న రషీద్.. విండీస్‌తో జరిగిన మూడు మ్యాచ్‌లలో ఐదు వికెట్లు పడగొట్టాడు. దీంతో అతడు ఆఫ్ఘన్ స్పిన్నర్ రషీద్ ఖాన్, భారత యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్‌లను వెనక్కినెట్టి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. ఆ తర్వాత జాబితాలో వనిందు హసరంగ, మహీశ్ తీక్షణ ఉన్నారు. టాప్-5లో ఉన్న బౌలర్లందరూ స్పిన్నర్లే కావడం గమనార్హం. టి20 ఆల్‌రౌండర్ల విభాగంలో హార్దిక్ పాండ్యా 196రేటింగ్ పాయింట్లతో 4వ స్థానంలో ఉండగా.. ఈ విభాగంలో షకీబ్(బంగ్లా) 272పాయింట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత మహ్మద్ నబి(ఆఫ్ఘన్) 210పాయింట్లు, ఆడెన్ మార్‌క్రమ్(దక్షిణాఫ్రికా) 205పాయింట్లతో టాప్-3లో ఉన్నారు.

రెండో వన్డేలో న్యూజిలాండ్ గెలుపు

ఓవల్(న్యూజిలాండ్): బంగ్లాదేశ్‌తో జరిగిన రెండో వన్డేలోనూ నెగ్గిన ఆతిథ్య న్యూజిలాండ్ జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే సిరీస్‌ను చేజిక్కించుకుంది. నెల్సన్ వేదికగా బుధవారం జరిగిన రెండో వన్డేలో బంగ్లాదేశ్ జట్టు 291పరుగులకు ఆలౌట్ కాగా.. న్యూజిలాండ్ జట్టు ఆ లక్ష్యాన్ని 46.2 ఓవర్లలో 3వికెట్లు కోల్పోయి ఛేదించింది. బంగ్లా ఓపెనర్ సౌమ్య సర్కార్(169) భారీ శతకానికి తోడు ముస్తాఫిజుర్ రహీమ్(45) మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సౌమ్య సర్కార్‌కు లభించింది. మూడో, చివరి వన్డే శనివారం జరగనుంది.

సలార్ చిత్రం నాకు చాలా ముఖ్యం : శృతిహాసన్

హీరో ప్రభాస్‌తో కలిసి తాను నటించిన తాజా చిత్రం సలార్ తనకెంతో ముఖ్యమైన చిత్రమని హీరోయిన్ శృతిహాసన్ చెప్పారు. ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఇలా అన్నారు. సలార్‌లో తాను వైవిధ్యమైన రోల్‌లో నటించానన్నారు. తన తండ్రి నుంచి చాలా విషయాలు నేర్చుకున్నానన్నారు. కష్ట సమయంలో కూడా నవ్వుతూ ఉండటం ఆయన ప్రత్యేకతగా వివరించారు. గతంలో ప్రతిరోజూ తన స్నేహితులతో కలిసి పబ్బులకు వెళ్లి మద్యం సేవించే అలవాటు ఉండేదన్నారు. దానికి బానిసయ్యానని భావించి మానేశానన్నారు. మద్యం మానేసి ఇప్పటికి ఎనిమిదేళ్లు అవుతోందన్నారు.

నాకు స్టోరీ, డైరెక్టరే ముఖ్యం

ప్రభాస్ హీరోగా, ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో రాబోతున్న 'సలార్' చిత్రం డిసెంబరు 22న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా ఆ చిత్ర నిర్మాత విజయ్‌కిరంగ్‌దూర్ చిత్రవిశేషాలను పంచుకున్నారు. 'సలార్ సినిమాను 2021లో స్టార్ట్ చేశాం. కోవిడ్ కారణంగా షూటింగ్ ఆలస్యమైంది. సినిమాలో 90 శాతం షూటింగ్‌ని తెలంగాణ, ఏపీలో చిత్రీకరించాం. 'కెజియఫ్' వంటి భారీ హిట్ మూవీ తర్వాత మా బ్యానర్‌లో ప్రభాస్ నటిస్తుండటం, ప్రశాంత్ నీల్ ఆ సినిమాను డైరెక్ట్ చేస్తుండటంతో సినిమాపై అంచనాలు బాగా పెరిగిపోయాయి. ఈ సినిమా కోసం ఓ కొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశాం. దాని కోసం మేకింగ్ పరంగా ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. తొలి రోజు నిర్మాతగా నాకున్న నాలెడ్జ్‌కి ఇప్పుడు నాకున్న నాలెడ్జ్‌కి చాలా తేడా ఉంది. ఏ భాషలోనైనా నిర్మాతగా నా ఆలోచనా విధానంలో మార్పులేదు. అలాగే బడ్జెట్ గురించి ఎక్కువగా డిస్కస్ చేయను. కాన్సెప్ట్ ఏంటి? కంటెంట్ ఎలా ఉంది. డైరెక్టర్ ఎవరు? కథ సెట్ అవుతుందా? ఈ సినిమాను తీయటానికి ఇది కరెక్ట్ సమయమేనా? అనే విషయాలపై ఒకటికి పది సార్లు ఆలోచిస్తాను. తర్వాత నిర్ణయం సుకుంటాను. నాకు స్టోరి, డైరెక్టర్ ముఖ్యం' అంటున్నారు విజయ్ కిరగందూర్.

'డెకాయిట్' టీజర్

అడివి శేష్, శృతిహాసన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న 'డెకాయిట్' చిత్రం నుండి తాజాగా టీజర్ విడుదలైంది. 'ఓ ప్రేమ కథ' దీని ఉప శీర్షిక. గూఢచారి చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాతో శనేయిల్ డియో దర్శకుడుగా పరిచయం అవుతున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై సుప్రియ యార్లగడ్డ ఈ చిత్రానికి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తెలుగు, హిందీ భాషల్లో త్వరలో షూట్ ప్రారంభం కానున్నట్లు ఈ టీజర్‌లో ప్రకటించారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68